## జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఉపసంఘం చర్చ

న్యూఢిల్లీ, అక్టోబర్ 19 నిజం చెపుతాం  జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం కొన్ని వస్తువులపై జీఎస్టీ తగ్గించాలని నిర్ణయించింది. 20 లీటర్ల ప్యాకేజ్డ్ వాటర్ బాటిల్, సైకిళ్లు, ఎక్సర్‌సైజ్ నోట్‌బుక్స్ వంటి వస్తువులు ఈ జాబితాలో ఉన్నాయి.


# నిజం చెపుతాం

Nijam Cheputham  తెలుగు దినపత్రిక


## గ్రూప్ -1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు

హైదరాబాద్,అక్టోబర్ 19( నిజం చెపుతాం : గ్రూప్ -1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడించారు. పరీక్షకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.


సూర్యాపేట  ఆదివారం  20-10-2024  ఎడిటర్: కామళ్ల కాంతయ్య  సంపుటి: 3  సంచిక: 259  పేజీలు: 4  వెల: రూ.1/-




## రేవంత్ రెడ్డి కావాలనే డ్రామాలు ఆడుతున్నారు

- గ్రూప్-1 అభ్యర్థులను చర్చలకు పిలవరా?
- బండి సంజయ్‌కు గై పరీక్షల గురించేం తెలుసు
- రైతుభరోసా ఇవ్వనందుకు నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్ 19( నిజం చెపుతాం

గ్రూప్ -1 అభ్యర్థులను రేవంత్ ప్రభుత్వం కనీసం చర్చలకు కూడా పిలవకపోవడం దుర్మార్గమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. గ్రూప్-1 అభ్యర్థులను రేవంత్ ప్రభుత్వం హీనంగా చూస్తోందని అన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.... గ్రూప్-1 అభ్యర్థులు ఈ రాష్ట్ర భవిష్యత్తు నిర్మాతలు అని చెప్పారు.కనీసం సుప్రీంకోర్టు ఏదో ఒక నిర్ణయం తీసుకునే వరకైనా ప్రభుత్వం వేచి చూడాలని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్,సీఎం రేవంత్ రెడ్డి కావాలనే డ్రామా ఆడుతున్నారని విమర్శించారు.. బండి సంజయ్‌ని పోలీస్ సెక్యూరిటీ ఇచ్చి మరి రేవంత్ ర్యాలీ చేయిస్తాడని అన్నారు. బీఆర్ఎస్ నాయకులను మాత్రమే రేవంత్ ప్రభుత్వం అరెస్ట్ చేస్తుందని మండిపడ్డారు. బండి సంజయ్‌ను చర్చలకు పిలిస్తే ఏం జరుగుతుందని కేటీఆర్ అడిగారు. బండి సంజయ్ ఏం చదువుకున్నాడు? ఆయనకు పరీక్షల గురించి ఏం తెలుస్తుందని ఎద్దేవా చేశారు. పరీక్ష పత్రాలు లీక్ చేయమంటే చేస్తాడు... అభ్యర్థుల తరఫున ఆయనేం చర్చిస్తారని నిలదీశారు. రెండు పంటలకు కాదు మూడు పంటలకు రైతు భరోసా ఇస్తానని రేవంత్ రెడ్డి అనలేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు ఒక్క పంట కూడా రైతు భరోసా ఇవ్వకుండా చేతులె త్తేశారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కేసీఆర్ ఈ విషయం గురించి ముందే చెప్పారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నంతవరకే రైతు బంధు అని చెప్పారని అలాగే జరుగుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి రైతు భరోసా ఎందుకు వేయడం లేదని నిలదీశారు. ఆదివారం తెలంగాణ వ్యాప్తంగా రైతు భరోసా ఇవ్వనందుకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ ధర్నాలో పాల్గొనాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# త్యాగాల చరిత్ర గాంధీ కుటుంబాలది

- దోపిడీ చేసిన చరిత్ర కెసిఆర్ కుటుటంబానిది
- హైడ్రా ఆక్రమణదారుల్లో అంకుశంలా పనిచేస్తోంది
- రాజీవ్ సద్భావనా యాత్రలో సిఎం రేవంత్ నిప్పులు



హైదరాబాద్,అక్టోబర్ 19( నిజం చెపుతాం

తెలంగాణను దోపిడీ చేసిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిది కాగా, దేశం కోసం తమ ప్రాణాలు సైతం అర్పించిన ఘనత గాంధీ కుటుంబానిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తమ ప్రాణాలు సైతం అర్పించారని.. అదే విధంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి పదవిని సైతం త్యాగం చేశారని రేవంత్ పేర్కొన్నారు. చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ మంత్రి గీతారెడ్డికి రాజీవ్ గాంధీ సద్భావనా అవార్డును సీఎం రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ సమగ్రత కోసం రాజీవ్ గాంధీ 34 ఏళ్ల క్రితం సద్భావన యాత్ర చేపట్టారు. ప్రతి ఏడాది అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ వస్తున్నాం. సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలు అందించిన మాజీ మంత్రి గీతా రెడ్డిని సద్భావన అవార్డుకు ఎంపిక చేసినందుకు సంతోషంగా ఉంది. రాజకీయాల్లో ఉంటే పదవుల కోసం పాకులాడే వారిని చూశా కానీ గత ఎన్నికల్లో ఏమీ ఆశించకపోగా, పోటీ చేయని గొప్ప వ్యక్తి గీతారెడ్డి' అని పేర్కొన్నారు. గాంధీ కుటుంబం తీసుకున్న నిర్ణయాలతోనే దేశంలో పేదలకు మేలు జరిగింది. పేదలకు మేలు జరిగేది గాంధీకుటుంబ ంతో మాత్రమే. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని అందరికీ తెలుసు. సోనియా, రాహుల్ గాంధీ ప్రధాని పదవులను త్యాగం చేశారు. గాంధీ కుటుంబానికి, దోపిడీ చరిత్ర ఉన్న వారికి ఏమైనా పోలిక ఉందా? అని ప్రశ్నించారు. ఆక్రమణలకు పాల్పడ్డ బడా బాబుల పట్ల భూతం హైడ్రా అని రేవంత్ రెడ్డి అన్నారు. నాళాలు, చెరువులను, ప్రభుత్వ భూములను, ఆక్రమించుకుని పెద్ద పెద్ద బిల్డింగులు, ఫాం హౌస్‌లు కట్టిన వారిపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. అక్రమాలకు పాల్పడిన మదపుటేనుగులను అణచడానికి హైడ్రా అంకుశంలా పనిచేస్తుంద న్నారు. అయితే కొందరు ఉద్దేశపూర్వకంగా హైడ్రాను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ బిజినెస్ ను సైతం దెబ్బ తీయాలని కుట్ర జరుగుతోందన్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకుని హైడ్రా వారిపై చర్యలు తీసుకుంటుంటే బిల్లా రంగాలు వచ్చి బుల్డోజర్లకు అడ్డు పడతామంటున్నారు. మూసీ వద్దకు కాదు, జన్వాడ ఫామ్ హౌస్ కు పోదాం. గుల్బాపూర్ నాలాను ఆక్రమించుకుని కేటీఆర్ ఫామ్ హౌస్ కట్టలేదా? అని రేవంత్ ప్రశ్నించారు. ఫామ్ హౌస్ కు బుల్డోజర్ వస్తుందనే బీఆర్ఎస్ నేతలు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. హరీశ్.. నీలాంటి వాళ్లు కాదు.. ఫామ్ హౌస్ లో పడుకున్న వాళ్లను రమ్మను, నేను కూడా వస్తా.. నీది ఒక స్థాయేనా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవనం వేరు, హైడ్రా వేరు. మూసీలో ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదు. ట్రాఫిక్ సమస్య, నాళాల పునరుద్ధరణకు అడ్డుకట్ట వేయడానికే హైడ్రా పనిచేస్తోంది. మీరు చెప్పినట్టు అక్కడికి ఇక్కడికి కాదు, ఫామ్ హౌస్ కు రమ్మని సవాల్ చేశారా? అని ప్రశ్నించారు. వాళ్ల ఫామ్ హౌస్ ల వద్దకు ఎప్పుడు రావాలో అది కూడా హరీష్ రావు చెప్పాలన్నారు. హరీశ్ రావు, కేటీఆర్ ఫామ్ హౌస్ లకు సంబంధించి అఖిలపక్షం పిలిచి, నిజ నిర్ధారణ కమిటీతో నిజాలు ఏంటో తేల్చేద్దామని పిలుపునిచ్చారు.

## కలకలం రేపుతున్న విమానాలకు బాంబు బెదిరింపులు

**ఒక్కరోజే 20 విమానాలకు బెదిరింపులు**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 19** నిజం చెపుతాం

దేశంలో విమానాలకు వరుసగా బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. తాజాగా శనివారం తెల్లవారుజాము నుంచి 20కి పైగా విమానాలకు బెదిరింపులు రావడం గమనార్హం. దీంతో అప్రమత్తమైన అధికారులు విమానాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎలాంటి అనుమానాస్పద వస్తువులు, పేలుడు పదార్థాలు లభించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇండిగోకు చెందిన ఐదు, ఆకాశ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఐదు, విస్తారాకు చెందిన మూడు విమానాలతో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, స్పైస్‌జెట్, స్టార్ ఎయిర్, అలయన్స్ ఎయిర్ విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దిల్లీ నుంచి జెడ్డా-ముంబయి ఇండిగో విమానాలకు ఈ ఉదయం బెదిరింపులు వచ్చాయి. వీటిల్లో కొన్నింటిని అత్యవసరంగా ల్యాండ్ చేశారు. మరికొన్నింటి టేకాఫ్‌ను ఆపేసి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. ఈ పరిణామాలపై ఇండిగో స్పందించింది. ప్రయాణికుల భద్రతే తమకు అత్యధిక ప్రాధాన్యం అని, దీనిపై సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. దుబాయ్ నుంచి జైపుర్‌కు వచ్చిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ (ఎచీ 196) విమానానికి బెదిరింపులు రావడంతో దాన్ని జైపుర్‌లో అత్యవసరంగా దించేశారు. బెంగళూరు నుంచి ముంబయికి వెళ్లేందుకు టేకాఫ్‌కు సిద్ధమైన ఆకాశ ఎయిర్‌లైన్స్ విమానానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన అధికారులు ప్రయాణికులను విమానం నుంచి దింపి క్షుణ్ణంగా పరిశీలించారు.

## అమరావతి చరిత్రను తిరగ రాస్తున్నాం

- రాజధాని కలను సాకారం చేస్తున్నాం
- అమరావతిలో రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభం
- సిఆర్‌డిఎ పనులను ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**అమరావతి, అక్టోబర్19** నిజం చెపుతాం

అమరావతిలో రాజధాని నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు పునఃప్రారంభించారు. సీఆర్‌డీఏ ఆఫీసు పనులను ప్రారంభించి ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయుని పాలెం వద్ద పనులు ప్రారంభించారు. భవన ప్రాంగణంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ పూజా కార్యక్రమం నిర్వహించారు. రూ.160 కోట్లతో గతంలో తెదేపా హయాంలో ఏడంతస్తుల్లో సీఆర్‌డీఏ కార్యాలయ పనులు చేపట్టారు. ప్రాజెక్టు కార్యాలయ నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులను నిలిపేశారు. మొత్తం 3.62 ఎకరాల్లో జీ ప్లస్ 7 భవనాన్ని ఇక్కడ ప్రభుత్వం నిర్మిస్తోంది. అదనంగా పార్కింగ్, ల్యాండ్ స్కేపింగ్‌కు 2.51 ఎకరాల విస్తీర్ణం కేటాయించారు. ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్స్, ఇంటీరియర్స్, ఎలక్ట్రిక్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు.

## తీరు మార్చుకోని కెనడా ప్రభుత్వం

**నిస్సిగ్గుగా దౌత్యవేత్తలపై నిఘా**

న్యూఢిల్లీ,అక్టోబర్19 నిజం చెపుతాం

భారత్‌తో దౌత్యసంబంధాలు తీవ్రస్థాయిలో దెబ్బతింటున్నా కెనడా వైఖరిలో మాత్రం ఎలాంటి మార్పులేదు. ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో మాటల్నే విదేశాంగమంత్రి మెలానీ జోలీ వల్లెవేశారు. అక్కడున్న మిగిలిన దౌత్యవేత్తలపై నిఘా ఉంచామంటూ భారత్‌పై బురదజల్లే పక్రియను కొనసాగించారు. అంతటితో ఆగకుండా భారత్‌ను రష్యాతో పోలుస్తూ అక్కసు వెళ్లగక్కారు.

## మరోమారు రోడ్డెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

- ఆందోళనకు బండి సంజయ్ తదితరుల మద్దతు
- చలో సెక్రేటరియట్‌ను అడ్డుకున్న పోలీసులు
- బండి సంజయ్ అరెస్ట.. బిజెపి అఫీస్‌కు తరలింపు

**హైదరాబాద్,అక్టోబర్ 19 :** నిజం చెపుతాం

గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళనతో అశోక్‌నగర్‌లో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. జీవో నెంబర్ 29ని రద్దు చేసి జీవో నెం 55ను అమలు చేయాలంటూ నిరుద్యోగులు శనివారం ఆందోళనలకు పిలుపునిచ్చారు. వీరి నిరసనకు కేంద్రమంత్రి బండి సంజయ్ మద్దతు తెలిపారు. బండి సంజయ్‌తో పాటు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున అశోక్‌నగర్ చేరుకుని ఆందోళన చేస్తున్న అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ నిరసనకు దిగారు. ఈ క్రమంలో ఛలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆందోళన కాస్త తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.ఎట్టిపరిస్థితుల్లోనూ సెక్రటేరియట్‌కు వెళ్లి తీరతామని బండి సంజయ్ స్పష్టం చేశారు. దీంతో పెద్ద ఎత్తున పోలీసులు అక్కడకు చేరుకుని కేంద్రమంత్రిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. చివరకు బండి ఆందోళనలకు పిలుపునిచ్చారు. వీరి నిరసనకు కేంద్రమంత్రి బండి సంజయ్ మద్దతు తెలిపారు. బండి సంజయ్‌తో పాటు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున అశోక్‌నగర్ చేరుకుని ఆందోళన చేస్తున్న అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ నిరసనకు దిగారు. ఈ క్రమంలో ఛలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆందోళన కాస్త తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.ఎట్టిపరిస్థితుల్లోనూ సెక్రటేరియట్‌కు వెళ్లి తీరతామని బండి సంజయ్ స్పష్టం చేశారు. దీంతో పెద్ద ఎత్తున పోలీసులు అక్కడకు చేరుకుని కేంద్రమంత్రిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. చివరకు బండి సంజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో విద్యార్థులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట చోటు చేసుకుంది. అశోక్‌నగర్ నుంచి ఛలో సెక్రటేరియట్‌కు బయలుదేరిన బండి సంజయ్‌ను తెలుగు తల్లి ఫ్లై ఓవర్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి బీజేపీ కార్యాలయానికి తరలించారు. ఈ ఘటనపై బండి సంజయ్ మండిపడ్డారు. మరోవైపు ఆందోళన చేస్తున్న గ్రూప్ వన్ అభ్యర్థులను డీజీపీ జితేందర్ హెచ్చరించారు. గ్రూప్ 1 పరీక్షల కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్ల మీదికి వచ్చి సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకోమని స్పష్టం చేశారు.

## కెటిఆర్.. ఎక్కువగా అరవకు



- కాంగ్రెస్, మీరు ఇద్దరూ ఒక్కటే
- గట్టిగా హెచ్చరించిన బండి

హైదరాబాద్, అక్టోబర్19 నిజం చెపుతాం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి పదవి, సీఎం రేవంత్ రెడ్డిపై తాను చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ ట్వీట్ చేయడంపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీని కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయ పడుతున్నారని, రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక బీజేపీ ' కేటీఆర్ అరవకు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నువ్వు, మీ నాన్న కేసీఆర్ దోషులు. ఎందుకు మిమల్ని సీఎం రేవంత్ రెడ్డి అరెస్టు చేయడం లేదు. తండ్రికొడుకులు ఇద్దరూ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంది నిజం కాదా?. రేవంత్ రెడ్డి.. నీకు దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగించాలి.

## బాల్యవివాహాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి



స్కోప్ స్వచ్ఛంద సంస్థ, డిసిపియు మరియు చైల్డ్ లైన్

ఆలేరు అక్టోబర్ 19 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బాలికల మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి పోక్సో చట్టంబాల్య వివాహాలు,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యొక్క ప్రాముఖ్యత ఈవ్ టీజింగ్,ర్యాగింగ్ ల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు ఎస్సై రజినీకర్ పాల్గొన్నారు.ఈ సంధర్భంగా ఆలేరు మండల సోషల్ మొబిలైజర్ సురేష్ మాట్లాడుతూ బాల బాలికల రక్షణ గురించి ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.బాల్య వివాహాలు చేసుకోము మరియు చేయనీయము, బాల్య వివాహాలు నిరోధించడం అంశంపై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.అనంతర్ విద్యార్థినిల భద్రత,రక్షణ కొరకు చైల్డ్ లైన్ 1089 పోలీస్ శాఖ 100 స్కోప్ సంస్థ పనిచేస్తున్నాయని ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురిచేసిన,మానసికంగా, శారీరకంగా హింసించిన,వేధింపులకు గురిచేసిన వారి వివరాలను పోలీసులకు సమాచారం అందించాలని కోరారుఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లు ,డిసిపియు నుంచి హరిబాబు,నందిని చైల్డ్ లైన్ కౌన్సిలర్ స్వప్న,స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెస్ ఎడ్యుకేషన్ (స్కోప్) సంస్థ వారు కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సిబ్బంది,జిల్లా కోఆర్డినేటర్ వి.సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ ఎక్సెలెన్స్ అవార్డు 2024 అవార్డు కు ఎంపికైన దూడల వెంకటేష్



ఆలేరు అక్టోబర్ 19 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్ గా మరియు ఎన్ సి సి అధికారిగా విధులు నిర్వహిస్తున్న దూడల వెంకటేశ్ 'టీచర్ ఏక్సిలెన్సు అవార్డు 2024' కు ఎంపికయ్యారు.ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని శారద ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు స్కై లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 20వ తేదీ ఆదివారం నాడు నాంపల్లి లోని బిర్లా ఆడిటోరియం లో నిర్వహించే కార్యక్రమంలో అవార్డులు అందజేయనున్నట్లు శారదా ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు.2019 నుండి ఈ అవార్డులు అందజేస్తున్నట్టు వారు తెలుపుతూ రాష్ట్ర స్థాయిలో జరిగే ఈ కార్యక్రమనికి కేంద్ర మరియు రాష్ట్ర మంత్రులు కిషన్ రెడ్డి,పొన్నం ప్రభాకర్,కోదండరామ్ లు హాజరయ్యి అవార్డులు అందజేయనున్నారని వారు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు మంజుల ఉపాధ్యాయ బృందం తదితరులు అభినందనలు తెలియజేశారు.

## జర్నలిస్టు సుదర్శన్ పై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

ఆలేరు అక్టోబర్ 19 (నిజం చెపుతాం)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎం ఆర్ వో అంజి రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ఇల్లందు లో జర్నలిస్టు నిట్ట సుదర్శన్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ ఖుర్షీద్ పాషా అన్నారు.శనివారం నాడు ఆలేరు లోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి,ఎం ఆర్ వో అంజి రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి సమయంలో కాపు కాసి,విచక్షణ రహితంగా కొట్టారని,అతని పరిస్థితి విషమంగా ఉందన్నారు.ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించాలని,దోషులు ఎంతటి వారైనా వెంటనే అరెస్టు చేసి,చట్ట పరంగా శిక్షి%శీ%చాలన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పి.మాధవ రెడ్డి,గుండు మధు,మహేందర్,ముల్లెక్కల రవి,కోరుటూరు ఉపేందర్,సిరిగిరి స్వామి,కూళ్ళ సిద్దులు,చింతకింది వెంకటేష్ తదితరులున్నారు.

## ప్రభుత్వం 6 గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలి

మొరిగాడి రమేష్ సిపిఎం నాయకులు




ఆలేరు అక్టోబర్ 19 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో శివాలయం వీధిలోని సిపిఎం సబ్ శాఖ మహాసభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మొరిగాడి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను పూర్తిగా అమలు చేయాలని అన్నారు.రైతులకు రైతు భరోసా ఇవ్వకపోవడం వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,రుణమాఫీ జరిగినప్పటికీ బ్యాంకర్లు రైతులకు కొత్త రుణాలు ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారని,రైతులు ప్రతినిత్యం ఆలేరు పట్టణంలో ఉన్నటువంటి బ్యాంకు ల చుట్టూ తిరుగుతున్నారని,బ్యాంకుల వద్ద ఏ రైతులు కదిలించినా వేల రూపాయలు ఖర్చు పెట్టుకొని వారాల కొద్ది బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నామని మాకు బ్యాంకులు లోన్లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రైతులకు కొత్త రుణాలు ఇచ్చే విధంగా బ్యాంకు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు.అక్టోబర్ 21న ఆలేరు పట్టణం లోని వై ఎస్ ఎన్ గార్డెన్లో జరిగే పట్టణ మహా సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.జరిగిన సభలో సీనియర్ నాయకులు వడ్డేమాన్ బాలరాజు ను కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఘనగాని మల్లేశం,కాసుల నరేష్,ఎండి.మతిన్,ఎండి.ఖలీల్ ,ఎండి.అఖిల్,గొడుగు దాసు,మొరిగాడి పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## అర్థిక సహాయం అందజేత



వలిగొండ అక్టోబర్ 19 (నిజం చెపుతాం)

వలిగొండ పట్టణానికి చెందిన గుంజ చిన్న నరసింహ అకస్మాత్తుగా మరణించారని సమాచారం తెలిసిన వెంటనే మృతుని కుటుంబ సభ్యులకి ఫోన్ చేసి పరామర్శించిన ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి. ఆయన టీమ్ సభ్యులను పంపించి మృతుని కుమారుడు గుంజ రాంబాబు కు 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ గ్రామ ప్రజలు ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల హక్కుల పరిరక్షణ కై అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ




మిర్యాలగూడ అక్టోబర్ 19 (నిజం న్యూస్)

భద్రాదికొత్తగూడెం జిల్లా అక్టోబర్ 21, 22, 23 తేదీలలో జరుగనున్న అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 4వ రాష్ట్ర మహాసభలకు జయప్రదం కై, మిర్యాలగూడలో ఈ రోజు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి ప్రసంగిస్తూ, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను, హత్యలను, హత్యాచారాలను అరికట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు ఆపేందుకు సమాజం గట్టి ప్రతిస్పందన ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు.యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి. నాగమణి మాట్లాడుతూ, "కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లును తక్షణమే ప్రవేశపెట్టాలని, మహిళల హక్కులను నిర్లక్ష్యం చేయడం దారుణమని" పేర్కొన్నారు. ఆమె నిర్భయ చట్టం పకడబందిగా అమలు కావాలన్నదే మహిళల ప్రధాన ఆవశ్యకత అని స్పష్టంచేశారు.

మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవర్ధన, జిల్లా నాయకులు అరుణ, ఊర్మిళ, కౌసల్య, భాగ్యమ్మ, సంధ్య, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పలుగుల మైసమ్మ తల్లి దేవాలయంలో చోరీ



తుర్కపల్లి, అక్టోబర్ 19(నిజం చెపుతాం) :

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలో గల శ్రీ పలుగుల మైసమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు దేవాలయంలోనూ హుండీని పగలగొట్టి అందులోని డబ్బులను ఎత్తుకెళ్లినట్లు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఎస్సై తక్యుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## మునుగోడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ సహాయ చెక్కును అందజేసిన కాంగ్రెస్ కార్యకర్తలు



సీఎంఆర్ఎఫ్ సహాయనిది పేదవారికి వరం

మునుగోడు అక్టోబర్ 19 (నిజం న్యూస్): మునుగోడు మండలం, చలిమెడ గ్రామానికి చెందిన గాదేపాక సురేష్ కి ఆస్పత్రి వైద్య ఖర్చుల కోసం మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ.54,000/- చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భీమనపల్లి సైదులు ప్రభుత్వం పేద ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు జాల వెంకటేశ్వర్లు, బూడిద లింగయ్య,మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, యువజన కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు, చల్మెడ గ్రామశాఖ అధ్యక్షులు కొంక చంద్రయ్య, కొంక శంకర్, కర్నాటి రామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు

## విద్యా కమిషన్ సలహా దారులుగా ఆర్.వెంకట్ రెడ్డి నియామకం



### హర్షం వ్యక్తం చేసిన ప్రజా సంఘాలు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 19(నిజం చెపుతాం)

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన,బాలల విద్యాహక్కు పరిరక్షణ, బాల్య వివాహాల సాంప్రదాయానికి వ్యతిరేకంగా ఉద్యమ నిర్మాణంలో గత రెండు దశాబ్దాలకు పైగా పనిచేస్తున్న ఎం.వి.ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ ఆర్.వెంకట్ రెడ్డిని తెలంగాణా రాష్ట్ర విద్యా కమిషన్ సలహాదారులుగా నియమిస్తూ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్.వెంకట్ రెడ్డి పిల్లల విద్య కోసం తెలంగాణతో పాటు జాతీయ స్థాయిలో స్వచ్ఛంద సంస్థలతో అంతర్జాతీయంగా "స్టాప్ చైల్డ్ లేబర్ కాంపెయిన్" భాగస్వామ్య దేశాలైన ఉగాండా,కెన్యా, ఇథియోపియా,ఘన, మాలి,మొరాకో తదితర దేశాల్లో ఆయన పని చేసారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో రాష్ట్రంలోని సామాజిక కార్యకర్తలను ఒక వేదికగా ఏర్పాటు చేసి చురుకైన పాత్ర పోషించారు.బాలల పక్షపాతిగా ఉంటూ నాణ్యమైన విద్య పిల్లల హక్కు అని,పిల్లలు మన జాతీయ సంపద అంటూ,నిరంతరం పిల్లల కోసం పనిచేస్తున్న ఆర్.వెంకట్ రెడ్డి సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా కమిషన్ సలహాదారులుగా నియమించిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా బాలల హక్కుల పరిరక్షణ వేదిక,ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్,తల్లుల సంఘం,అమ్మ ఆదర్శ కమిటీల సభ్యులు ఎర్ర శివరాజ్,కొడారి వెంకటేష్,ఆవుల వినోద్ కుమార్,బొక్క రాంబాయి,వగ్గు క్రిస్టోఫర్, పురుషోత్తం తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రతీ రైతుకు పట్టాలు అందజేస్తాము



అడవిదేవులపల్లి మండల రైతులను రాజులు చేసేందుకు నిర్వహిస్తున్న దున్నపోతుల గండి ప్రాజెక్టును కూడా అతి త్వరలో నిర్మిస్తామని హామీ : మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

అడవిదేవులపల్లి :అక్టోబర్ 19(నిజం న్యూస్)

అడవిదేవులపల్లి మండలంలోని రైతు వేదిక నందు అధికారులతో కలసి ఇప్పటివరకు ప్రజా పాలనలో సేకరించిన దరఖాస్తుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులకు వచ్చిన ఫిర్యాదులు ఇప్పటివరకు పరిష్కరించిన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నేటి నుంచి ప్రతీ రోజు మండలంలోని ఏదో ఒక గ్రామ పంచాయితీ కార్యాలయాలలో అకస్మిక తనిఖీలు నిర్వహిస్తాము అధికారులు లేకపోతే తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాల్లో రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలి అని అన్నారు . రైతుల సమస్యలు ఏది ఉన్నా తక్షణమే పరిష్కారం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు తమ సమస్యలకు, పంచాయతీ కార్యాలయంలోనో లేక మండల కార్యాలయంలో పరిష్కారం జరగాలి గానీ వారు క్యాంప్ కార్యాలయం వరకు, జిల్లా కేంద్రం వరకు వెళ్ళే విధంగా వారిని ఇబ్బంది పెట్టకూడదు అని హెచ్చరించారు.

అనంతరం డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మరియు మండల పార్టీ ప్రసిడెంట్ బాలు నాయక్ తో కలసి ప్రజలతో, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వారి నుంచి ఫిర్యాదులు సేకరించారు. అడవీదేవులపల్లి మండలంలో రైతులను రాజుని చేసేందుకు నిర్వహిస్తున్న దున్నపోతుల గండి ప్రాజెక్టును కూడా అతి త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అనే విధంగా తమకి అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్, ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## స్థానికులకే రేషన్ డీలర్ షాప్ మంజూరు చేయాలి



మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజి డైరెక్టర్ వంగూరి మల్లయ్య.

గుండాల,అక్టోబర్ 19(నిజం చెపుతాం) :

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని తుర్కల షాపురం గ్రామంలో రేషన్ డీలర్ ను స్థానికులను నియమించాలని మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వంగూరి మల్లయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారుగా 15 సంవత్సరాల నుండి ఇన్చార్జి డీలర్లే రేషన్ బియ్యం ఇవ్వడంతో గ్రామస్తులు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తున్నది,కావున స్థానికులను నియమించినట్లయితే గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారు.కాబట్టి ప్రభుత్వం నుండి వచ్చే రేషన్ సక్రమంగా అందుతది కావున సంబంధిత అధికారులు చోరువ తీసుకొని స్థానిక వ్యక్తులను నియమించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయనతోపాటు వీరబోయిన రాములు,కొమురయ్య, లింగస్వామి,స్వామి, మల్లయ్య,మచ్చగిరి, వీరస్వామి,ముత్తిలింగం, ముత్తయ్య,నాగమ్మ, రేణుక,పద్మ,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## సల్కునూరులో 300 మెట్రిక్ టన్నుల గోదాం ప్రారంభించనున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి



వేములపల్లి అక్టోబర్ 19 (నిజం న్యూస్)

వేములపల్లి మండలం సల్కునూరులో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో, రైతుల ప్రయోజనాల కోసం నిర్మించిన 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం ఈ నెల 21వ తేదీ, సోమవారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభం కానుంది. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి (బిఎల్ఆర్) ఈ గోదాం ప్రారంభం చేయనున్నారని, సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గడ్డం స్ఫురదర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో నాబార్డు, సహకార మరియు మార్కెటింగ్ శాఖల అధికారులు పాల్గొననున్నారని పేర్కొన్నారు. సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం సభ్యులు, సిబ్బంది, రైతులు, సల్కునూరు గ్రామం, వేములపల్లి మండల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత ఎస్ ఐ పెరిక రవీందర్

పెన్ పహాడ్ అక్టోబర్ 19 నిజం చెబుతాం:



మండల పరిధిలోని దూపహాడ్ గ్రామ శివారులో యస్. ఐ పెరిక రవీందర్ వాహనాలు తనిఖీ చేస్తుండగా తన సిబ్బంది తో పాటు వాహన%శీ% తనికి చేస్తుండగా ధరావత్ మల్సూర్ తండ్రి దీప్లా, వయస్సు: 34 సం లు, మండలం గ్రామం రామకోటి తండా కు చెందిన, మండలం: చివ్వెంల చెందిన ధారావత్ మల్సూర్ తండ్రి దీప్లా అతను తన టీఎస్ -04- యు ఏ -3766 నెంబర్ గల ఆటోలో 3 క్వింటాల పిడిఎస్ రైస్ ను అక్రమంగా రేషన్ బియ్యం కొనుగోలు చేసి వాటిని నూకలు చేసి సూర్యాపేట లో అమ్మడానికి వెళ్తుండగా ఎస్సై పెరిక రవీందర్ పట్టుబడి చేసి కేసు నమోదు సేసి దర్యాప్తు చేస్తున్నారు వారి వెంట కానిస్టేబుల్ శ్రీకాంత్, రమేష్, ఉన్నారు ..

# మృతుని కుటుంబానికి 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన యెల్లెంల సంజీవ రెడ్డి



మోటకొండూరు: అక్టోబరు 19(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల కేంద్రంలోని శుక్రవారం రోజు మోటకొండూరు పట్టణ ఎన్.ఎస్.యు అధ్యక్షులు ఇప్ప మహేష్ గారి తండ్రి మరణించారు.ఇట్టి విషయాన్ని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,యెల్లెంల సంజీవ రెడ్డికి తెలియజేసిన వెంటనే యెల్లెంల సంజీవ రెడ్డి తక్షణమే స్పందించి మృతుని కుటుంబానికి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించారు.ఇట్టి రూపాయలను మోటకొండూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ జిల్లా జాయింట్ సెక్రటరీ భాస్కరుని రఘునాథ రాజు చేతులు మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేష్ గౌడ్,మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం,మాజీ ఉప సర్పంచ్ రేగు శ్రీనివాస్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రేగు చంద్రశేఖర్,బీరకాయల యాదగిరి,బీరకాయల రాములు,గాజుల వెంకటేష్,బొలగాని జహంగీర్,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు భూమాండ్ల బంగారి,రేగు రమేష్,కాంబోజు పరుషరములు, బీరకాయలు ఈశ్వర్య,ఎలయ్య,దామెర నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజల పాలిట వరం



కాంగ్రెస్ పార్టీ నాయకులు చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జయపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం ,అక్టోబర్ 19,(నిజంచెబుతాం): సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సుర్వి భాస్కర్,కి 10,500,రూపాయలు,దండుగుల శ్రీనివాస్,కు 21,000,రూపాయలను లను చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరి జైపాల్ రెడ్డి చేతుల మీదుగా,పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో,గ్రామ శాఖ అధ్యక్షులు,కేసాని రాజు,సుర్వి.రాజు,కేసాని.దిలీప్, వర్కాల.శ్రీకాంత్, సుర్వి.ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన చేసిన తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్



తుర్కపల్లి: అక్టోబరు 19(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన ధ్యానబోయిన ఉప్పలయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు గత ఐదు రోజుల క్రితం మృతి చెందాగా మృతిని కుటుంబానికి కీర్తి శేషులు కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకార్థంగా అతని కుమారుడు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ శనివారం నాడు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు,గ్రామస్థులు,కుటుంబ సభ్యులు, దేవరుప్పల బాలయ్య, ఐలయ్య,ధ్యాన బోయిన నర్సయ్య,మల్లేశం, బొందయ్య,వెంకటేశం, యాకుబ్,ఉపేందర్,రమేష్, నర్సింలు,నవీన్,ప్రవీణ్,మహేష్,సుధాకర్,శేఖర్,గాజె సత్తయ్య,యాదగిరి, మల్లేశం,ప్రవీణ్,గువ్వ సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# శాంతినగర్ లో పిడుగుపాటుతో నష్టపోయిన బాధితులను పరామర్శించిన బత్తుల లక్ష్మారెడ్డి

**సానుభూతితో నష్టపరిహారం చెల్లింపులపై అధికారులకు ఆదేశాలు**



మిర్యాలగూడ అక్టోబర్ 19 (నిజం న్యూస్)

మిర్యాలగూడ, శుక్రవారం సాయంత్రం:మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్ నందు పిడుగుపాటుతో నష్టపోయిన బాధితులను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పర్యటించి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధితుల ఇళ్ళు సందర్శించి వారి బాధలను నిశితంగా పరిశీలించారు. బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని ధైర్యం చెప్పిన లక్ష్మారెడ్డి, వెంటనే తగిన నష్టపరిహారం అందించాలని అధికారులను ఆదేశించారు.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, “ప్రభుత్వం బాధితుల కోసం అన్ని చర్యలు తీసుకుంటుందని, వారికి నష్టపరిహారం మరియు తగిన సహాయం అందించడానికి నేను వ్యక్తిగతంగా కృషి చేస్తానని” తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొని బాధితులకు తమ సంఘీభావం తెలియజేశారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ భవనాలను కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ కు లేఖ సమర్పించిన సంఘ నాయకులు



మిర్యాలగూడ, అక్టోబర్ 19:(నిజం న్యూస్)

ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు మున్సిపల్ కమిషనర్ మిర్యాలగూడను కలిసి, తమ సంఘాల కోసం నిర్మించిన భవనాలను వారికి కేటాయించాలని కోరుతూ లేఖ సమర్పించారు. గత రెండేళ్ల క్రితం మున్సిపల్ ఆఫీస్ సమీపంలో ఈ భవనాలు నిర్మించబడినా, వాటిని ఇప్పటివరకు కేటాయించకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.సంఘాల నాయకులు వస్కుల మట్టయ్య, తిరుమలగిరి అంజి తదితరులు పోతుగంటి కాశి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భవనాల కాంట్రాక్టర్ తన బిల్లులు రాలేదని, తాళాలు వేసుకుని భవనాలను బంద్ చేసి ఉంచిన విషయాన్ని ఎత్తిచూపారు. కులాల మధ్య వివక్షతను వ్యతిరేకిస్తూ, తాము తమ హక్కుల కోసం న్యాయం కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ధర్నా మాదిరిగా ఉండి, లేఖను మున్సిపల్ కమిషనర్ కు అందజేశారు.వీరి ప్రధాన డిమాండ్ ఏమనగా, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాలకు చెందిన భవనాలను వెంటనే వారికి కేటాయించి, గౌరవప్రదంగా వారి సేవలకు ఉపయోగపడేలా చూడాలని కోరుతున్నారు.

# లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలి

- **ఈనెల 21న సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి**
- **గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ కోటియా నాయక్**



మిర్యాలగూడ అక్టోబర్ 19 (నిజం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా జనాభా కలిగినటువంటి లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ కోటియా నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఆయన శనివారం మిర్యాలగూడలో అమరవీరుల స్థూపం వద్ద మాట్లాడుతూ ఈనెల 21వ తారీఖున రేవంత్ రెడ్డి ఇంటి ముందల నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా గిరిజన హక్కులకై పోరాటం చేస్తామని అదేవిధంగా గోర్ బోలి భాషను గుర్తించాలని గ్రామపంచాయతీలను రెవిన్యూ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు మస్తాన్ నాయక్ రవీందర్ నాయక్ రామారావు నాయక్ రాజు నాయక్ బాలాజీ నాయక్ పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి దినపత్రిక ఎడిటర్ వర్దేల్లి మురళి పై కేసు పెట్టడం దుర్మార్గమైన చర్య



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం..బీసీ నేత లింగంగౌడ్ జాజుల

మిర్యాలగూడ అక్టోబర్ 19 (నిజం న్యూస్)

సాక్షి దినపత్రిక ఎడిటర్ వర్దేల్లి మురళిపై ఏపీ ప్రభుత్వం అక్రమంగా కేసు బనాయి%శీ%చడం పట్ల బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తు%శీ%దని రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో వరద సహాయక చర్యల్లో జరిగిన అవినీతిని ఎండగట్టినందుకు సాక్షి దినపత్రిక ఎడిటర్ వర్దల్లి మురళి పై కేసు నమోదు చేయడం విచిత్రంగా ఉందన్నారు ఆ యొక్క వార్తా కథనంపై ఏపీ ప్రభుత్వానికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే వివరణ ఇవ్వాలని లేదా వివరణ కోరవచ్చని లేదా ప్రెస్ కౌన్సిల్ కు పిర్యాదు చేయాలి గాని అలా గాక పోలీస్ కేసు పెట్టడం మరియు వేధించడం బాగాలేదన్నారు.అలా గాక పోలీస్ కేసు పెట్టడం వెనుక ప్రభుత్వ ఉద్దేశం ప్రశ్నించే గొంతులను,జర్నలిస్టు మరియు మీడియాను వేధించడమే అవుతుందన్నారు. ఎడిటర్ పై నమోదు చేసిన కేసును వేంటనే విరమించుకోవాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి.రైతు బరోసా ఇవ్వాలి



సిపియం మండల మహాసభలో జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 19(నిజం చెపుతాం)

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని,తెలంగాణలో ఉన్న కోటి యాబైముడు వేల ఎకరాల సాగుకు నేటికి రైతు బరోసా (రైతుబంధు) అందలేదని తక్షణమే రైతు బరోసా ఇవ్వాలని సిపియం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం రోజున ఆత్మకూర్ మండల సిపియం ఎనిమిదవ మహాసభ స్థానిక ఎం.ఎస్.ఆర్ ఫంక్షన్ లోని అమరవీరుల నగర్ లో జరిగింది.మహాసభకు ముందు మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ మహాసభకు హాజరైన యండి జహంగిర్ మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రాష్ట్రంలో 11,475 వేల కోట్ల రూపాయలు రైతు బరోసా ఇవ్వాల్సి ఉన్నదని డిమాండ్ చేశారు.వర్ష కాలంలో రైతులు పండించిన పంటను తక్షణమే కొనుగోలు చేయాలని వెంటనే ధాన్యం కొనుగోలు సెంటర్ లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ.. మండలంలోని బునదిగాని కాలువ, భీమలింగం కాలువల పనులు వేగవంతం చేయాలనీ డిమాండ్ చేశారు.బునదిగాని కాలువ పనులకోసం 266 కోట్ల బడ్జెట్ కేటాయించడం అభినదనీయం అని కానీ కాలాయపన చేయకుండా వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ మహాసభలో సిపియం జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయరాములు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పైళ్ళ యాదిరెడ్డి,మండల కార్యదర్శి వేముల భిక్షం, నాయకులు రచ్చ గోవర్ధన్,గోపాల్రెడ్డి,గుణమోని స్వామి,రాచమల్ల సత్తయ్య,తుమ్మల సత్యనారాయణ రెడ్డి, తుమ్మలగూడెం యాదయ్య,మల్లెల శ్రీశైలం,భాషబోయిన బుగ్గయ్య,నాయిని రామిరెడ్డి,చెరకు మల్లేశం,మరిపెల్లి మల్లయ్య,భిక్షపతి, భారతమ్మ,నర్సమ్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా విడుదల చెయ్యని ప్రభుత్వం



బీ సీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ అక్టోబర్ 19 (నిజం న్యూస్)

తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఎకరాకు 7500 రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం నాయకులతో కలిసి బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు అందించే ఆర్థిక సాయం ఎకరాకు 5000 నుండి 7500 ఇస్తామని ప్రకటించి ప్రభుత్వం ఏర్పాటు అయి 9 నెలలు పూర్తిస్థాయిలో గడిచినప్పటికీ నేటికి రైతుకి ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా నిధులు ఇప్పటికీ రైతుల ఖాతాలలో వేయకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో చెందుతున్నారని ప్రతి ఏటా పంట వేసే సమయానికి రైతులకు ప్రభుత్వ సహాయం అందేది ఇప్పుడు పంట వేసే సమయం నుండి కోసే సమయం వచ్చినప్పటికీ ఏ ఒక్క రైతు ఖాతాలలో రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడం బాధాకరమని ఆయన అన్నారు ఎంతోమంది రైతులు రైతు భరోసా నిధులు అందకపోవడంతో అధిక వడ్డీలకు డబ్బులు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడ్డది కొంతమంది రైతులు అప్పుల బాధతో ప్రాణాలు సైతం తీసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రైతు ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ రైతుల సమస్యలు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన హెచ్చరించారు రైతు భరోసా. తక్షణమే విడుదల చేయకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎర్రవెల్లి గంగాధర్, రాయించు నరసింహ, చిలకల మురళి యాదవ్, మహేశ్వర నరేష్, శైలేందర్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ధన్యవాదములు తెలిపిన సివిల్ జడ్జి సుమలత



ఆలేరు అక్టోబర్ 19 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి గా డా.సూర సుమలత సేవలు అందించి సీనియర్ సివిల్ జడ్జి గా ప్రమోషన్ పొంది బదిలీ పై వెళ్ళారు.ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో వారు మాట్లాడుతూ ఆలేరు మరియు యాదాద్రి కోర్టు సిబ్బందికి అలాగే పోలీస్ సిబ్బందికి, బార్ అసోసియేషన్ ఆలేరు న్యాయవాదులు,బార్ అసోసియేషన్ యాదగిరిగుట్ట న్యాయవాదులు అందరికీ తాను జూనియర్ సివిల్ జడ్జి గా భాద్యతలు స్వీకరించినప్పటి నుండి నేడు సీనియర్ సివిల్ జడ్జి గా ప్రమోషన్ పొంది వెళ్లే వరకు తాము అందరూ తన పై చూపిన ప్రేమాభిమానాలు మరువలేనివనీ నేను సర్వదా కృతజ్ఞురాలిని అంటూ నేను నా భాద్యతలు నిజాయతీగా,నిర్భయంగా,నిబద్ధతతో చేయడానికి సహకరించిన ప్రతీ ఒక్క బార్ మెంబెర్స్ కి ధన్యవాదలు తెలియజేశారు.

# కేజీ నుండి పీజీ వరకు అందరికీ సమాన విద్య అందించడమే ప్రజ ప్రభుత్వా లక్ష్యం



టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 19,(నిజం చెపుతాం):విద్యా కమిషన్ మెంబర్లు గా నియమితులైన ప్రొఫెసర్ పి ఎల్ విశ్వేశ్వరరావు,చారకొండ వెంకటేష్,జ్యోత్స్నశివ రెడ్డి ను వారి కార్యాలయంలో కలిసి సన్మానించారు.ఈ సంధర్భంగా టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు విద్యా రంగంపై సమగ్రమైన విద్యా పాలసీని తయారు చేయాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఈ కమిషన్ ను ఏర్పాటు చేసిందని కమిషన్ చైర్మన్ మరియు మెంబర్ల ఆలోచనలతో విద్యారంగంలో ప్రమాణాలు నాణ్యత పెంచి తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తును మార్చేందుకు ఉపయోగపడాలని కేజీ నుండి పీజీ వరకు అందరికి సమానంగా విద్యా అందెలగా విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలని వారు కోరారు.సన్మానించిన వారిలో టిపిసిసి ప్రదన కార్యదర్శి పున్న కైలాష్ నేత, ఉస్మానియా విద్యార్థి నేతలు బాలకృష్ణ నేత,రాంబాబు నాయుడు,వత్య రమేశ్ నాయక్,శ్రీను యాదవ్,రాము,మల్లేష్, తదితరులు ఉన్నారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడునీ ఉరితీయాలి



లి టి ఎస్ సి వి రాష్ట్ర అధ్యక్షులు నర్రి స్వామి కురుమలి

చౌటుప్పల్,అక్టోబర్ 19((నిజం చెపుతాం)

తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్రస్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని శనివారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు,లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి మరియు హైకోర్టు ప్రముఖ న్యాయాలు నరి స్వామి కుర్మ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండలం గురువన్న పేటలో మైనర్ బాలిక పై లైంగిక దాడికి పాల్పడిన నిందితులను చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని,ఈ యొక్క శిక్షలతో భవిష్యత్తులో మరొక వ్యక్తి ఇలాంటి బడుగు బలహీన వర్గాలకు చెందిన మైనర్ బాలికల పైన లైంగిక దాడి చేయాలంటే భయపడే విధంగా శిక్షలు పడాలని తెలియజేశారు అందుకు మన తెలంగాణ సామాజిక చైతన్య వేదిక కార్యకర్తలంతా జిల్లా వ్యాప్తంగా ప్రజలలో సామాజిక స్పృహ నింపడం కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా ఇలాంటి దాడి జరిగినప్పుడు స్థానికులు అప్రమత్తమై తీవ్రంగా స్పందించాలని తెలియజేశారు. అక్కడ స్థానికులపై పోలీసులు పెట్టినటువంటి కేసులను బేషరతుగా ఎత్తివేయాలని, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక డిమాండ్ చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రవి, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు అనుముల శ్రీరామ్,ముసం చంద్రశేఖర్,రామ్ ప్రతిజ్ఞ చారి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహానికి భూమి పూజ కార్యక్రమం



తుంగతుర్తి అక్టోబర్ 19 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల కేంద్రంలో శనివారం రోజున చాకలి ఐలమ్మ నూతన విగ్రహానికి భూమి పూజ కార్యక్రమాన్ని చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు నూతన కమిటీ అధ్యక్షులు పూసపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల ఉన్నతి కోసం భూమి కోసం భుక్తి కోసం పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మని కొనియాడారు. యువత ఆమె స్ఫూర్తిలో నడుస్తూ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. చాకలి ఐలమ్మ విగ్ర నిర్మాణ ప్రక్రియలో ఐకమత్యంతో అందరు పని చేయాలని కోరారు. కమిటీ సభ్యులు పూసపెల్లి యాదగిరి, వడ్లకొండ శ్రీను, శ్రీనివాస్ పూస పెల్లి దశరథ నారాయణదాసు నాగరాజు సోమయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

డిసిసిబి డైరెక్టర్ పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి అక్టోబర్ 19 నిజం చెపుతాం

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, రైతుల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మండలంలో డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆదేశానుసారం మండల కేంద్రంలోని వెలుపల్లి, దేవుని గుట్ట తండా, వెంపటి, గొట్టిపర్తి, తుంగతుర్తి, కొత్తగూడెం, గానుగుబండ, గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులకు మద్దతు ధరతో పాటు సన్నాలకు 500 బోనస్ అందిస్తూ రైతులను రాజు చేయడమే లక్ష్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కొనుగోలు కేంద్రాలలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తహసిల్దార్ పి. దయానంద్,ఎంపీడీవో శేషు కుమార్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ గోవింద్,రెవిన్యూ ఇన్స్పెక్టర్లు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, ఏఈఓలు జోష్న, మహితా రెడ్డి, సీసీ గడ్డం గిరి, ఇన్చార్జి సిసి నర్సింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, మాజీ ఎంపీటీసీ కేతిరెడ్డి లత విజయ్ కుమార్ రెడ్డి, చింతకుంట్ల వెంకన్న, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నరసయ్య, భాష బోయిన వెంకన్న, సంఘ బంధం సభ్యులు, వివో ఏ లు, రైతులు తదితరులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## అకాల వర్షాలతో పంట నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలి



సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పారేపల్లి శేఖర్రావు డిమాండ్.

నేరేడుచర్ల అక్టోబర్ 19 (నిజం చెపుతాం న్యూస్):

అకాల వర్షాలతో పంట నష్టపోతున్న రైతాంగాన్ని యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారపల్లి శేఖరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక నేరేడుచర్ల అరిబండి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత తరుణంలో వరి పంట పొట్ట పోసుకుంటుందని ఇలాంటి పరిస్థితుల్లో అకాల వర్షాల వల్ల పంట నేలకు ఒరిగిందని మండలంలోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, మండలంలోని గ్రామాల్లో పంటకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు వెంటనే యుద్ధ ప్రాతిపదికన నష్టం అంచనా వేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొదమ గుండ్ల నగేష్ , కందగట్ల అనంత ప్రకాష్ మండల సిపిఎం పార్టీకార్యదర్శి సిరికొండ శీను, నాయకులు మచ్చ సోమయ్య కట్ట మధుబాబు, అల్వాల శ్రీధర్, మామిడి సైదులు బుడిగ ధనుంజయ, బొప్పన రాణమ్మ, పాలకురి రాములమ్మ, పర్సనబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ' ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన" అమలులో లేక నష్టపోతున్న అన్నదాతలు.



మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి తెలిపారు.

నేరేడుచర్ల అక్టోబర్ 19 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండల పరిధిలో శుక్రవారం నాడు కురిసిన వర్షాలకు తీవ్రంగా పంట నష్టం జరగడంతో, నేరేడుచర్ల భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి గారు, దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయే రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం "ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని ప్రవేశపెట్టగా మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాన్ని అమలు చేయకపోవడంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుంది. పెట్టుబడి సాయం కింద ఇవ్వాల్సిన రైతు భరోసా అందకపోవడంతో, అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టిన రైతన్నలకు , తీరా పంట చేతికి వచ్చే సమయానికి ఈ అకాల వర్షాలతో పంట పొలాలు పడిపోయి తీవ్రంగా నష్టపోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన వారికి పరిహారాన్ని అందిస్తూ, తెలంగాణలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని కోరడం జరిగింది.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి నిధులతో బీటీ రోడ్డు శాంక్షన్.



మూడు కోట్ల ఇరవై లక్షలు రూపాయలనిధులు మంజూరు .

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేసిన గ్రామస్తులు.

మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల అక్టోబర్ 19 (నిజం చెపుతాం న్యూస్):

దిర్శించర్ల గ్రామపంచాయతీ నుండి ఆమ్లెట్ గ్రామాలైన చిట్టెపువారి గూడెం ,ముత్యాలమ్మ కుంట గ్రామం ,వరకు బిటి రోడ్డు నిర్మాణానికి మూడు కోట్ల 20ఇరవై లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర భారీ నీటిపారుదల %a% సివిల్ సప్లైశాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి దిర్శించర్ల చిట్టెపువారి గూడెం ముత్యాలముకుంట గ్రామస్తులు తో కలిసి దిర్శించర్ల గ్రామంలో లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫ్లెక్సీ కిపాలాభిషేకం నిర్వహించడం జరిగింది. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గుంతల మయమైన రహదారితో చాలా రకాల ఇబ్బందులు పడుతు గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం లో ఎమ్మెల్యే మంత్రులు చుట్టూ తిరుగుతూ మొరపెట్టుకున్నప్పటికిని కాని పని గత శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు7 నెలల లోనే రోడ్డుకు నిధులు మంజూరు చేయించినటువంటి రాష్ట్ర మంత్రి వర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మా గ్రామాల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్నవెంకటరెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రాపోలు నరసయ్య మండల ఎస్టీసెల్ అధ్యక్షులు పాండు మండల కిసాన్ సెల్ ఆధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి వెంకట సైదులు మార్కెట్ డైరెక్టర్ సైదిరెడ్డి కుర్రి శ్రీనివాస్ కర్ణ సైదిరెడ్డి శంబిరెడ్డి జలీల్ ఖాన్ .జొన్నలగడ్డ సైదులు బుర్రి శ్రీను గోపాల్ రెడ్డి బాల్రెడ్డి తురక సైదులు జలీల్ పిచ్చిరెడ్డి చిట్టపు వెంకటరెడ్డి నాగిరెడ్డి కాంగ్రెస్ పార్టీనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా గ్రంథాలయం చైర్మన్గా వంగవీటి రామారావు ఎన్నిక పట్ల ఆర్యవైశ్యుల హర్షం

తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 19 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థకు చైర్మన్గా ఆర్యవైశ్య ముద్దుబిడ్డ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ వంగవీటి రామారావు ఎన్నిక పట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం రాజకీయ చైర్మన్ తాటికొండ సీతయ్య తుంగతుర్తి మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ఓరిగంటి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా నాగన్న కోశాధికారి మా శెట్టి వెంకన్న సీనియర్ ఆర్యవైశ్య సంఘ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ బండారు దయాకర్ ఈగ లక్ష్మయ్య తల్లాడ బిక్షం తల్లాడ నారాయణ తల్లాడ శ్రీను ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు తల్లాడ సూర్య కళ సామా వెంకన్న బండారు నాగన్న తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి, ఆర్యవైశ్య కార్పొరేషన్ నిధులు మంజూరు చేయుటకు కృషి చేయాలని కోరారు.

## ఉపకార వేతనాలు, బోధన రుసుము బకాయిలను విడుదల చేయాలి



హుజూర్ నగర్ అక్టోబర్ 19 నిజం చెపుతాం

తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల యొక్క ఉపకార వేతనాలు మరియు బోధన రుసుముల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు సోమగాని నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో హుజూర్నగర్ ఆర్డీఓ

వి శ్రీనివాసులు కి శనివారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని 12.50 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ మరియు వికలాంగుల విద్యార్థులకు సంబంధించి గత మూడేళ్లుగా దాదాపు రూ.4,500/- కోట్లు బకాయిలు ఉన్నాయనీ, ఈ బకాయిలను విడుదల చేయక పోవడం వల్ల కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు ధ్రువపత్రాలు ఇవ్వట్లేదనీ ,అటు పై చదువులకు వెళ్లలేక ఇటు ఉద్యోగాలను చూసుకోలేక విద్యార్థులు నా నా యాతన పడుతున్నారనీ, ఫీజులు కట్టలేక విద్యార్థుల తల్లిదండ్రులు నరకం అనుభవిస్తున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని లేకుంటే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమ నిర్మిస్తామని ప్రజా కళాకారుడు బాదే నరసయ్య, ప్రజా వినియోగదారుల సంక్షేమ సంఘం గరిడేపల్లి మండల అధ్యక్షులు పిల్లుట్ల లింగయ్య, వినియోగదారుల సంక్షేమ సంఘం హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి పందిరి యల్లారెడ్డి పాల్గొన్నారు.

## జీవనాధారం కల్పించిన జమాతే ఇస్లామీ హింద్ సంస్థ



హుజూర్ నగర్ అక్టోబర్ 19నిజం చెపుతాం

హుజూర్ నగర్ పట్టణ జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు మ్యారేజ్ బ్యూరో మజీద్ భాయ్ మున్సిపల్ పరిధిలోని శ్రీనగర్ కాలనీకి చెందిన షేక్ వరాబేగం ఆర్థిక పరిస్థితి బాలేక ఆమె కుటుంబ బాధలను తెలుసుకొని జిల్లా జమాతే ఇస్లామి హింద్ సంస్థ ప్రతినిధులకు తెలియజేయగా సంస్థ ప్రతినిధులు వెంటనే స్పందించి ఆమె రోజువారీ జీవనానికి ఆధారమయ్యేలా కిరాణా దుకాణం నడుపుకొనుటకు అవసరమగు సుమారు రూ.9500 కిరాణా సామాగ్రిని వారికి అందజేసారు. ఈ సందర్భంగా సంస్థ పట్టణ అధ్యక్షుడు మ్యారేజ్ బ్యూరో మజీద్ భాయ్ మాట్లాడుతూ బ్రతుకు దెరువు లేని వారికి బతుకు మీద భరోసా కల్పించి వారికి అన్ని విధాలుగా సాయం అందించడానికి జమాతే ఇస్లామి హింద్ సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.

అనేక ఇబ్బందులు పడుతున్న షేక్ వరా బేగం కుటుంబ జీవనానికి జమాతే ఇస్లామి హింద్ సంస్థ ద్వారా ఆమె జీవన భృతి కొరకు సాయం అందించడం పట్ల స్థానిక ముస్లీం పెద్దలు,ముస్లిం సోదరులు యువకులు సంస్థ పట్టణ అధ్యక్షుడు మ్యారేజ్ బ్యూరో మజీద్ భాయ్ ని అభినందించారు.

## పి ఆర్ టి యు శాఖఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ ఎన్రోల్మెంట్ కార్యక్రమం



పాలక వీడు అక్టోబర్ 19 ( నిజం చెపుతాం న్యూస్):

పి ఆర్ టి ఎస్ మండల శాఖ అధ్యక్షులు కొండ బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి గంధం ధర్మరాజు ఆధ్వర్యంలో శనివారం రోజున 19 అక్టోబర్ 2024 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ ఎన్రోల్మెంట్ కార్యక్రమం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలపాలక వీడు, కేజీబీవీ పాలక వీడు పాఠశాలలో నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో పి ఆర్ టి ఎస్ పాలక వీడు మండల శాఖ అధ్యక్షులు బాలకృష్ణ మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కఉపాధ్యాయులుఎమ్మెల్సీఓటును నమోదు చేసుకుని త్వరలో జరగబోయే ఎమ్మెల్సీఉపాధ్యాయ ఎన్నికలలో ఓటుహక్కునువినియోగించుకోవాలని, ఉపాధ్యాయ సమస్యలపై పూర్తి అవగాహన ఉండి సమస్యలను సాధించే దిశగా నిరంతరం శ్రమించే పి ఆర్ టి యు ఎస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిపింగిళి శ్రీపాల్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేసినారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ యూసుఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బాబు మండల అసోసియేట్ అధ్యక్షులు రాతికింది అంజయ్య మండల మహిళా ఉపాధ్యక్షులు స్వప్న ప్రగడ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర: ఆ ర్డి ఓ వేణు మాధవ్



పెన్ పహాడ్ అక్టోబర్ 19 నిజం చెపుతాం:ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవ్ సూచించారు. మండలంలోని మహమ్మదాపురం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు శుక్రవారం ఆర్డిఓ ప్రారంభించి మాట్లాడారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం 17 ఉండే విధంగా ఆరబెట్టి శుభ్రపరిచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధారావతు లాలు నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏపిఎం అజయ్ నాయక్ , ఏవో అనిల్ కుమార్, ఇంచార్జి సిసి ఆశ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అజీజ్ యూనిసా, మాజీ ఎంపీటీసీ కొండేటి పవన్ ,వి వి కె విజయ, సంగం అధ్యక్షురాలు నీరజ, ఇందిరమ్మ, సునీత, పంచాయితీ కార్యదర్శి లావణ్య, రాథోడ్ సందీప్, శ్రీనివాస్, లాలు, రైతులు పాల్గొన్నారు...

## రైస్ మిల్లు డ్రైవర్ల వేతన అల్వేస్ పెంచాలని కోరినారు



హుజూర్ నగర్ అక్టోబర్ 19 నిజం చెబుతాం

నిరంతరం రైస్ మిల్లులో శ్రమించే శ్రమ జీవులైన రైస్ మిల్ డ్రైవర్స్ వేతన అలవెన్సులు పెంచాలని కరోనా టైం లో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అన్ని పరిశ్రమలుమూసివేసినా రైస్ ఇండస్ట్రీని నడిపిన చరిత్ర కార్మికులదని టీ యన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి ఈసందర్భంగా గుర్తు చేసినారు. రాత్రి పొద్దుపోయిన తర్వాత రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొలిశెట్టి లక్ష్మి నరసింహారావు గారికి డ్రైవర్ యూనియన్ 16 డిమాండ్స్ తో కూడిన కోరికల పత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పోలిశెట్టి లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ త్వరలో మిల్లర్ అండ్ కార్మికులను జాయింట్ చర్చలు జరిపి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు అనంతరం రోషపతి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా ఉంది పంటలకు డోకా లేదు పరిశ్రమకు తిరుగు ఉండదని కార్మికుల న్యాయమైన కోరికల్ని తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ (టి ఎన్ టి యు సి అనుబంధం సంఘం) యూనియన్ అధ్యక్షులు గుండేబోయిన ఎంకన్న కార్యదర్శి కంకణాల రామయ్య కోశాధికారి గుంటి రాంబాబు శాసనాల శ్రీను జోగి వెంకన్న పి వెంకటేశ్వర్లు బ్రహ్మ బాలకృష్ణ శీలం రమేష్ అంజయ్య వీరబాబు సతీష్ సైదులు నాగయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికైన వంగవీటి రామారావును అభినందించిన ఎర్నేని.



గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలి–

పదవులతో పార్టీ సేవలకు న్యాయం–

మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు–

కోదాడ, అక్టోబర్ 19 (నిజం చెపుతాం) కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తొలినుంచి సేవలందించే వారికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు న్యాయం చేస్తున్నారని మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. శనివారం వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు కు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రామారావు మొదటి నుంచి పార్టీ కోసం నిరంతరం కృషి చేశాడని వారి సేవలను గుర్తించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి న్యాయం చేశారని ఈ సందర్భంగా కొనియాడారు. గ్రంథాలయ చైర్మన్ గా జిల్లాలో ఉన్న అన్ని గ్రంథాలయాలతో పాటు కోదాడ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలి అన్నారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వంటి పులి వెంకటేష్, చందు నాగేశ్వరరావు, నెమ్మాది దేవమణి, లైటింగ్ ప్రసాద్,కాజా మోహినిద్దీన్, వేలాద్రి, సైదిబాబు, మైలారి శెట్టి భాస్కర్,ముస్తఫా, వంటి పులి శ్రీను, మేకపోతుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యంకొనుగోలుకేంద్రాలుప్రారంభించిన తాసిల్దార్ లాలూ నాయక్

పెన్ పహాడ్ అక్టోబర్ 19 నిజం చెప్తాం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గాజులమల్కాపురం గ్రామంలో పిఏసిఎస్ చీదెల్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ ధారావత్ లాలునాయక్ శుక్రవారం ప్రారంభించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించి మద్దతు ధర పొందాలని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి 500 బోనస్ పొందాలని ఆయన అన్నారు. ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏపిఎం అజయ్ నాయక్, ఆర్ఐ అజీజ్ ఉన్నీసా, కార్యదర్శి వెంకటేశ్వర్లు, రైతులు సైదులు, వెంకన్న, హామలీలు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## రాష్ట్ర ఎమ్మెస్ ఎం ఇ డైరెక్టర్ తమ్మిశెట్టి ని కలిసిన కిలారి..



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)19- అక్టోబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు మాజీ శాసన సభ్యులు, జనసేన నేత కిలారి వెంకట రోశయ్య శనివారం ఆత్మకూరు పార్టీ క్యాంప్ ఆఫీస్ నందు ఆంధ్రప్రదేశ్ ఎం ఎస్ ఎం ఈ డీసీ చైర్మన్ జనసేన పార్టీ స్టేట్ జనరల్ సెక్రటరీ తమ్మిరెడ్డి శివ శంకర్ రావు ను మర్యాద పూర్వకంగా కలసి సత్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు మధ్య పలు రాజకీయ చర్చలు జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## బుజ్జి రెడ్డి మరణానికి కారకులను కఠినంగా శిక్షించాలి





నిజం న్యూస్( బాపట్ల జిల్లా)19- అక్టోబర్

బాపట్ల జిల్లా, కావూరివారి పాలెం బుజ్జి రెడ్డి హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి ఆయన కుటుంబానికి తగినినయం చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. పార్టీ కి మంచి నాయుకుడు కోల్పోయమని ఇప్పటికి వైసీపీగుండాలు ఇంకా రాజ్యమేలడానికి మన నాయకత్వం కక్రుత్తి పడి వారిని దగ్గరికి తీసుకొని పార్టీ కీ పనిచేసిన వారిని గాలికి వదిలేశారని వారు పేర్కొన్నారు. ఇప్పటికే తెలుగుదేశం నాయుకులు, కార్యకర్తలు వాపోతున్నారు .ఇప్పటికి నియోజకవర్గం నాయకత్వం కళ్ళు తెరువాకపోతే రాబోయేరోజులు కార్యకర్తలు, నాయుకులు తిరుగబడే పరిణామాలు ఉన్నాయని చీరాల నియోజకవర్గం నాయుకులుకు తెదేపా కార్యకర్తలు విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికల మేనిఫెస్టో అమలుపై ధైర్యంగా చెప్పండి



పేద వాళ్ళ కోసం అన్న క్యాంటీన్ లు ప్రాంభించం

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)19- అక్టోబర్

ఆంధ్రప్రదేశ్, ఇచ్చిన మాట ప్రకారం చెత్తపన్ను రద్దు చేశాం. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జీవో రద్దు చేశాం. స్వర్ణకారులు కార్పొరేషన్ పెట్టాం గీత కులాలకు మద్యం షాపుల్లో రిజర్వేషన్లు ఇచ్చాం అర్చకుల జీతాలు రూ.10 వేలకు పెంపు నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేలకు వేతనం పెంపు ధూపదీప నైవేద్యాలకు రూ.5 వేల నుండి 10 వేలకు పెంచాం వేద పాఠశాలల్లో చదువుకున్న వారికి నిరుద్యోగ భృతి రూ.3 వేలు కూడా అందిస్తాం చేనేత వస్త్రాలకు జీఎస్టీ ఎత్తేయాలని కేంద్రాన్ని కోరతాం. కేంద్రం ఇవ్వకపోతే రీయింబర్స్ చేస్తాం. చేనేత కార్మికుల ఇళ్ల నిర్మాణాలకు అదనంగా రూ.50 వేలు అందిస్తాం. పారదర్శక పాలనలో భాగంగా జీవోలు కూడా ఆన్ లైన్ లో పెట్టాం. రాజధాని ఒక్కటే ఉంటుంది. అది అమరావతే. విశాఖ ఆర్థిక రాజధానిగా ఉంటుంది. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం. ఓర్వకల్లు, ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తాం. రైతులకు డ్రిప్ లు అందిస్తున్నాం. పాడి రైతులకు 90 శాతం సబ్సిడీతో షెడ్లు నిర్మిస్తున్నాం. విశాఖ రైల్వే జోన్ క్లియర్ అయ్యింది రాజధాని రైతులకు రూ.400 కోట్లు బకాయిలు చెల్లించాం. శాంతిభద్రతల విషయంలోనూ రాజీ పడకుండా నేరగాళ్లపై ఉక్కుపాదం మోపుతున్నాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీలకు జనాభా దామాషా ప్రకారం పదవులు ఇస్తున్నాం. ఇంటి నిర్మాణానికి రూ.4.30 లక్షలు ఇవ్వడంతో పాటు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల స్థలం అందిస్తాం. దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తాం.

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)19- అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు మండలంలోని నండూరు, ములుకుదురు, వల్లభరావు పాలెం, ఉప్పరపాలెం గ్రామాలలో శనివారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం నాలుగు నెలల్లోనే రాష్ట్రవ్యాప్తంగా వేలకోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించడం హర్షణీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులతో పాటు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## బినామి ఆస్తుల లావాదేవిల విషయంలో విరుద్ధమంటూ తిరగతోడిన అత్యున్నత ధర్మస్థానం



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 19: బినామీ ఆస్తుల లావాదేవీల నిషేధ చట్టంలోని రెండు నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమంటూ గతంలో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ప్రత్యేక ధర్మాసనం తిరగదోడింది. కేంద్రం విజ్ఞప్తి మేరకు ఆ తీర్పుపై జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలో త్రిసభ్య ధర్మాసనం సమీక్షకు అనుమతించింది. బినామీ ఆస్తుల లావాదేవీల నిషేధ చట్టం-1988 సవరించని నిబంధనల్లోని సెక్షన్లు 3 (2), 5 రాజ్యాంగ విరుద్ధమని మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం 2022 ఆగస్టులో తీర్పునిచ్చింది. అయితే ఆ నిబంధనల చెల్లుబాటును కోర్టులో ఎవరూ సవాల్ చేయలేదని.. తీర్పును సమీక్షించాల్సిన అవసరముందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తాజాగా కోర్టు దృష్టికి తెచ్చారు.

## కాకినాడ రూరల్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అక్రమ దందాలు



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 19:కాకినాడ రూరల్ లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ల వ్యవహారం బట్టబయలు అయ్యింది. ఏలూరు నుంచి వచ్చిన సబ్ రిజిస్టర్... తాళ్ళరేవు నుంచి వచ్చిన గుమస్తా రిజిస్ట్రేషన్ లో నూతన పంథా పైసలకై మొదలు పెట్టారు....పదుల్లో విలేకరుల పేరు చెప్పి దండుకుంటున్న దండుపాళ్యం బ్యాచ్ గా కొంతమంది తయారయ్యారు.... తప్పు చేయనప్పుడు విలేకరులకు డబ్బులు ఇవ్వాల్సిన పరిస్థితి ఎందుకో.. ఆ భ్రహ్మ కె ఎరుక...?... కాకినాడలో రూరల్ లో జరుగుతున్న అక్రమ రిజిస్ట్రేషన్ లపై పలు విమర్శలు ప్రజలనుండి వినిపిస్తున్నాయి.. ఇప్పటివరకు కాకినాడ రూరల్ లో ఎన్ని ఇల్లీగల్ రిజిస్ట్రేషన్లు జరిగాయో.. ఆ దేవునికే ఎరుక...! గవర్నమెంట్ ఫీజులు ఓకే అయితే అనేక రకమైన అడ్డంకులు పెట్టి అక్రమ దందాలు జరిగి నట్టు విశ్వసనీయ సమాచారం. ప్రజల అవసరమే వాళ్ళ అవకాశంగా తీసుకుని భారీ మొత్తంలో మధ్య వర్తుల ద్వారా భారీ వసూళ్లు చేస్తున్నట్లు తెలియ వచ్చింది.. ఆ వసూళ్లు ద్వారా వచ్చిన సొమ్ములను కొంతమంది తమ స్వాప్రయోజనాలకు వాడుకొంటూ ప్రభుత్వానికి చెందవలసిన సొమ్ములకు గండి కొడుతున్నారు. ఈ విషయమై సమగ్ర దర్యాప్తు జిల్లా కలెక్టర్ వారు జరిపి, తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కాకినాడ రూరల్ ప్రజలు కోరుతున్నారు.

## పెన్షనర్స్ అసోసియేషన్ అనపర్తి ఆధ్వర్యంలో వైద్య శిబిరం...



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి ) అక్టోబర్ 19.. నిజం చెప్పుతాం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్స్ అసోసియేషన్ అనపర్తి యూనిట్ ఆధ్వర్యంలో శనివారం అసోసియేషన్ భవనంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.రాజమండ్రికి చెందిన రమాడెంటల్ వైద్యులు డా.అమర్ దంతపరీక్షలు చేసారు.డా.మోహన్స్ డయాబెటిస్ ఆసుపత్రి వైద్యులు డా.దుర్గాప్రసాద్ షుగర్ వ్యాధి కోసం రక్త పరీక్షలు చేసారు.డా.అగర్వాల్ కంటి ఆసుపత్రి వైద్యులు డా.ఎస్.విజయ, హరిబాబు లు కంటి పరీక్షలు నిర్వహించారు.పి.వి.ఎన్.సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డా.అమర్, దుర్గా ప్రసాద్,డా.విజయ హరిబాబు లు దంత, కంటి, షుగర్ వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు.డా.ఎమ్.కృష్ణారెడ్డి,ఎమ్ వి సుబ్రహ్మణ్యం,, తో పాటు సుమారు ఏభై మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం . బ్లూ చిప్స్ ఇన్వెస్ట్మెంట్ మార్కెటింగ్ మేనేజర్ సుబ్బారావు పెట్టుబడులు, ఇన్కమ్ టాక్స్ మినహాయింపులు పై అవగాహన కల్పించారు.

## తూ.గో జిల్లాలో చేతి వాటం చూపించిన పోలీస్ సిబ్బందిపై సస్పెన్షన్ వేటు...



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 19: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సీఐ, ఎస్సై సహా నలుగురు పోలీస్ సిబ్బందిపై సస్పెన్షన్ వేటును జిల్లా ఎస్పీ విధించారు. వివరాలలోకి వెళితే తూర్పుగోదావరి జిల్లా, నిడదవోలు సర్కిల్ పరిధిలో పేకాట కేసులో చేతివాటం చూపిన పోలీసు సిబ్బంది, నిడదవోలు సీఐ, పెరవలి ఎస్సై, పెరవలి రైటర్, పెరవలి కానిస్టేబుల్ ను సస్పెండ్ చేసినట్టు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలలో పెరవలి మండలం అన్నవరప్పడు వద్ద పేకాట శిబిరం పై పోలీసులు దాడి చేసిన సంఘటనలో ఏడుగురు పేకాట రాయల నుంచి 6 లక్షల 45 వేలు స్వాధీనం చేసుకొని చేతివాటం ప్రదర్శించి 55 వేలు దొరికినట్లు కేసు నమోదు చేశారని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ కి విషయం తెలిసి రహస్య విచారణ జరిపి, ఉన్నత అధికారుల సూచన మేరకు వారిపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వారు చేసిన తప్పుకు రుజువు కావడంతో వారిపై సస్పెన్షన్ ఆదేశాలు జారి చేయడం జరిగిందని ఎస్పి పేర్కొన్నారు.

## దారకొండ కేంద్రంగా అక్రమ మద్యం



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్ 19 )సీలేరు : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మద్యం టెండర్లను నిర్వహించిన సంగతి తెలిసిందే.

అందులో సీలేరు మద్యం దుకాణాన్ని లాటరీ పద్ధతిలో కైవసం చేసుకున్న వ్యాపారి ముందుగా దారకొండ గ్రామంలో వినాయకుని దేవాలయానికి ఆనుకొని ఉన్న బడ్డీ షాపులో ఒక లోడ్ మద్యం సీసాలను దించినట్టు తెలిసింది .అక్కడ నుంచి దారకొండ,గుమ్మిరేవుల పంచాయితీలలో గల గ్రామాలకు అలాగే తూర్పుగోదావరి జిల్లా గుర్తేడు పరిసర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకోవడానికి బెల్ట్ షాపుల ద్వారా ఎక్కువ మొత్తం లో మద్యం సీసాలను దించి వాటిని గిరిజనులకు అధిక రేట్లకు విక్రయించడానికి సన్నాహాలు చేస్తున్నట్టు విశ్వాసనీయ సమాచారం .దారకొండలో ఒక యువకుడి ద్వారా ఇదంతా జరిపించేందుకు వ్యాపారి ప్రయత్నం చేస్తున్నాడు.దేవాలయాలకు,ప్రభుత్వ కార్యాలయాలకు దూరంగా ఉండాల్సిన మద్యం దుకాణాలు పాఠశాలకు 20 మీటర్ల దూరం,దేవాలయం గోడకు ఆనుకోని మద్యం విక్రయాలు చేపడితే చూస్తూ ఊరుకోమని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## మార్కెట్‌కు అనుగుణంగా వ్యూహాలను రచించాలి




నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)19- అక్టోబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు మార్కెట్‌లో మార్పులకు అనుగుణంగా వ్యూహాలను రచించి అభివృద్ధి చేస్తేనే నిలదొక్కుకుంటామని పూణెలోని బజాజ్ చేతక్ ఎలక్ట్రిక్ వైస్ ప్రెసిడెంట్ ఎం.మహారాణా అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రీ రిలేషన్స్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ లా విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో “ బిజినెస్ డెవలప్‌మెంట్ %-% సేల్స్ %-% డిస్ట్రిబ్యూషన్ %-% కెరీర్ పాత్ గ్రోత్ %-% ఇంటర్వ్యూ టెక్నిక్స్ %-% క్యాంపస్ టు కార్పొరేట్ స్పెషలిస్ట్” అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పూణెలోని బజాజ్ చేతక్ ఎలక్ట్రిక్ వైస్ ప్రెసిడెంట్ ఎం. మహారాణా మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్వ్యూలలో విజయం సాధించాలంటే ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వడానికి ముందుగా పరిశోధనలు చేయడం, స్పష్టమైన, విశ్లేషణాత్మక సమాధానాలు ఇవ్వడం ముఖ్యమన్నారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను అర్థం చేసుకోవడం, ప్రశ్నించే వ్యక్తుల అంచనాలను గుర్తించడం, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగి ఉన్న వారికి ఇంటర్వ్యూలో మీరు ఎంపికవడానికి అవకాశాలను పెంచుతుందన్నారు. క్యాంపస్ టు కార్పొరేట్ అనేది విద్యార్థులను విద్యా జీవితంలో నుంచి కార్పొరేట్ ప్రపంచంలోకి మారుస్తూ, వారికి కావాల్సిన సామర్థ్యాలు, సాంకేతికతలు నేర్పిస్తుందన్నారు. అనంతరం ముఖ్య అతిథిని ఘనంగా సన్మానించారు. ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు నిర్వహించాలి



ఏజేసీ ఎస్.ఎస్.శోభిక వెల్లడి

పార్వతీపురం, అక్టోబర్ 19 (నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం డివిజన్ పరిధిలో ముందుగా నిర్ణయించిన తేదీల ప్రకారం గ్రామసభలను నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక రెవిన్యూ అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలోని ఎనిమిది మండలాల అధికారులతో పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఆమె సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ పార్వతీపురం డివిజనులో ముందుగా ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం పక్కాగా గ్రామసభలను నిర్వహించాలని అన్నారు. ఇప్పటికే జరుగుతున్న గ్రామసభల నిర్వహణపై ఆమె వివరాలు అడిగి తెలుసు కున్నారు. గ్రామాల్లో రీసర్వేపై చేపట్టనున్న గ్రామసభల గురించి ముందుగా రైతులకు సమాచారం అందించాలని అన్నారు. తద్వారా రైతులందరూ అందుబాటులో ఉంటారని చెప్పారు. గ్రామసభకు ముందు రెవిన్యూ రికార్డులన్ని సిద్ధం చేసుకోవాలని తెలిపారు. గ్రామాల వారీగా భూముల సర్వేపై ఆరా తీసిన ఆమె గ్రామసభల్లో రైతుల నుంచి ఫిర్యాదులను స్వీకరించాలని అన్నారు. ఈ క్రమంలో రైతుల నుంచి వచ్చిన అభ్యంతరాలను కూడా నమోదుచేసి, వాటిని సరిచేయాలని సూచించారు. అభ్యంతరాలు చేసిన రైతుల భూములను స్వయంగా పరిశీలించి, రీసర్వే పక్కాగా చేపట్టాలని అన్నారు. రెవిన్యూ రికార్డులు, రైతుల భూవివరాలు సరిపోయిన తదుపరి వాటిని ధ్రువీకరించాలని సూచించారు. రీసర్వేలో అలసత్వం, జాప్యం పనికిరాదని, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని జేసీ హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోశ్ శ్రీవాస్తవ, డివిజన్ లోని తహాశీల్దార్లు,ఉప తహాశీల్దార్లు, మండల, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరు రోటరీ క్లబ్ సేవలు అమోఘం..




రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చౌదరి.

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)19- అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు అమోఘం అని 3150 డిస్ట్రిక్ట్ రోటరీ గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి కొని ఆడారు. పొన్నూరు రోటరీ క్లబ్ గవర్నర్ విజిట్ లో భాగంగా శనివారం పొన్నూరు రోటరీ క్లబ్ కు విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక టిట్కో గృహ సముదాయాల వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పల్సెస్ మర్చంట్ అసోసియేషన్ హాలు నందు పొన్నూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రవి రాకేష్ దేవ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా విద్య వైద్యం మౌలిక సదుపాయాలు కల్పనలో పలు సేవలు అందిస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా మసూచి పోలియో పారద్రోలటంలో రోటరీ క్లబ్ కృషి చేసిందన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన ద్వారా విద్యా అభివృద్ధికి అనేక సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. పొన్నూరు రోటరీ క్లబ్ డిస్టిక్ లోనే సీనియర్ క్లబ్ అని ఆ క్లబ్ చేస్తున్న సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ చేస్తున్న సేవలను ఆకర్షితులై క్లబ్ లో చేరిన సభ్యులకు ఆయన ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవి రాకేష్ దేవ్, ఎన్. బాలకృష్ణ, సీనియర్ రోటరీ క్లబ్ సభ్యులు పాములపాటి రవీంద్రనాథ్, ఎన్ మేఘనాథ్, కే రామకృష్ణ, రాధాకృష్ణ శివరామకృష్ణ, జి ఎం ఎస్ గుప్తా, రాజేందర్ చౌదరి, ఏం ఏం కుదుస్, శ్రీనివాస్, ప్రవీణ్ అమరేందర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన, శుద్ధి చేసిన మంచినీటిని అందించటమే లక్ష్యం-రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు )



తూర్పుగోదావరి జిల్లా (రాజమండ్రి)అక్టోబర్ 19..నిజం చెపుతాం న్యూస్..

గోదావరి నది పరివాహ ప్రాంతంలో ఉన్న నీటిని శుద్ధిచేసి నగర ప్రజలకు సకాలంలో అందించడమే తమ లక్ష్య మని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు.శనివారం పుష్కరాల రేవు వద్ద హెడ్ వాటర్ వర్క్స్ లో మంచినీటి సరఫరాను మెరుగుపరిచేందుకు ఏర్పాటుచేసిన టర్బన్ మోటార్ ను శాసనసభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఏ ఒక్కరు కూడా మంచినీటికి అవస్థలు పడకుండా వారి దాహార్తిని తీర్చే దిశగా తమ కూటమీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. వరదలు వచ్చి గోదావరికి నీటిమట్టం పెరిగినప్పుడు, వేసవి లో నీటిమట్టం తగ్గుముఖం పట్టిన సమయంలో పంపులు ఏ విధంగా పనిచేస్తున్నది లేనిది పరిశించుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నదని, గతంలో ఇటువంటి పరిశీలన లేకపోవడం కారణంగానే నీటి సరఫరా లో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వాటి నుండి అధికారులతో రెండు సార్లు చర్చించి నాలుగు మోటార్లు అయిన 100 హెచ్ పి, 60హెచ్ పి, 40 హెచ్ పి పంపు సెట్లు ద్వారా నీటిని వివిధ స్టేజీలలో శుద్ధిచేసి నీటిని ప్రజలకు అందజేయడం జరుగుతున్నదన్నారు. మున్సిపల్ అధికారులతో చర్చించి సబ్మెర్సిబుల్ మోటారు స్థానంలో 150 హెచ్ పి సామర్థ్యం కలిగిన వర్టికల్ టర్బన్ మోటార్లను అమరిస్తే ఎటువంటి వరదలు, వ్యర్థాలు అడ్డు పడినప్పటికీ నీటి శుద్ధి కి ఎటువంటి ముప్పు వాటిల్లదని ఆయన అన్నారు. 150 హెచ్ పి సామర్థ్యం కలిగిన వర్టికల్ టర్బన్ మోటారు అమర్చినందున 15 లక్షల రా నీటిని శుద్ధిచేసి ప్రజలకు నిరంతరం నీటి సరఫరాకు దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక కూటమి నాయకులు, ఎలక్ట్రికల్ ఏఈ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిజం చెపుతాం
Nijam Cheputham తెలుగు దినపత్రిక



# తెలుగింటి ఆడపడుచులకు ముఖ్యమైన పండగ అట్లతద్ది




నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 19: అట్లబితదియ తెలుగువారి ముఖ్యమైన పండుగలలో ఒకటి. ఇది ఆశ్వయుజ బహుళ తదియ నాడు జరుపుకొంటారు. "అట్లతద్దె ఆరట్లు ముద్దపప్పు మూడట్లు" అంటూ ఆడ పడుచులకు బంధువులకు ఇరుగు పొరుగులకు వాయినాలివ్వటం పరిపాటి. సాయం సమయ మందు వాయినలు, నైవేద్యాలు పూర్తి చేసుకొని గోపూజకు వెళ్ళి, అటునుండి చెరువులలో కాలువలలో దీపాలను వదలి, చెట్లకు ఊయలలు కట్టి ఊగటం చేస్తుంటారు. త్రిలోక సంచారి అయిన నారదుని ప్రోద్బలముతో గౌరీదేవి శివుని పతిగా పొందగోరి తొలుతగ చేసిన విశిష్టమైన వ్రతమే ఈ అట్లతద్ది. స్రీలు సౌభాగ్యము కోసం చేసుకొనే వ్రతమిది. చంద్రారాధన ప్రధానమైన పూజ, చంద్రకళల్లో కొలువైవున్నశక్తి అనుగ్రహం చేత స్రీసౌభాగ్యము పెరుగుతుంది. కుటుంబములో సుఖశాంతులు వర్ధిల్లుతాయని శాస్త్రవచనం. ఈ పండగలో అమ్మవారికి అట్లు నైవేద్యముగా పెట్టడములో ఒక అంతర్ధానముంది. నవగ్రహాలలోని కుజుడుకీ అట్లంటే మహాప్రీతి, అట్లను ఆయనకు నైవేద్యముగాపెడితే కుజదోషపరిహారమై సంసారసుఖములో ఎటువంటి అడ్డంకులు రావని నమ్మకము. రజోదయమునకు కారకుడు కనుక ఋతుచక్రం సరిగావుంచి ఋతుసమస్యలు రానివ్వకుండా కాపాడుతాడు. అందువలన గర్భదారణలోఎటువంటిసమస్యలుండవు. మినుములు పిండి, బియ్యము పిండి కలిపి అట్లను తయారుచేస్తారు. మినుములు రాహువునకు, బియ్యము చంద్రునకు సంభందంచిన దాన్యాలు. గర్భదోషాలు తొలగిపోవాలంటే ఈ అట్లనే వాయనముగా ఇవ్వాలి. గర్భస్రావమురాకుండా, సుఖప్రసవం అయ్యేందుకు దోహదపడుతుందికూడా. అందుకే ముత్తయిదువులకు అట్లను వాయనముగా ఇస్తారు. అట్లతద్దిలోని 'అట్ల'కు ఇంతటి వైద్యవిజ్ఞానము నిక్షిప్తం చేయబడివుంది. అట్లతద్ది పండుగను ఉత్తభారత దేశంలో 'కర్వా ఛౌత్' అనే పేరుతో జరుపుకుంటారు.

## భారత్‌లో 23.4 కోట్ల నిరు పేదలు

| దేశం | పేదల సంఖ్య |
|---|---|
| భారత్ | 23.4 కోట్లు |
| పాకిస్థాన్ | 9.3 కోట్లు |
| ఇథియోపియా | 8.6 కోట్లు |
| నైజీరియా | 7.4 కోట్లు |
| కాంగో | 6.6 కోట్లు |

ప్రపంచంలోనే అత్యధికం భారత దేశంలోనే .. అన్ని దేశాల్లో కలిపి పేదలు 110 కోట్లు ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక వెల్లడి

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 19: ప్రపంచవ్యాప్తంగా 110 కోట్ల మందికిపైగా ప్రజలు ఇంకా తీవ్రమైన పేదరికంలోనే జీవిస్తున్నారని ఐక్యరాజ్యసమితి తాజాగా విడుదల చేసిన 'గ్లోబల్ మల్టీడైమెన్షనల్ పోవర్టీ ఇండెక్స్-2024' నివేదికలో వెల్లడించింది. 23.4 కోట్ల మందితో భారతదేశం మొదటి స్థానంలో ఉంది. ఆ తర్వాత పాకిస్థాన్, ఇథియోపియా, నైజీరియా దేశాలు ఉన్నాయి. మొత్తం పేదల్లో సగానికి పైగా(58.4 కోట్లు) 18 ఏళ్ల లోపు చిన్నారులు ఉండటం ఆందోళన కలిగించే అంశం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పేదల్లో 83.2% మంది ఆఫ్రికా, దక్షిణాసియా దేశాల్లోనే ఉన్నారని నివేదిక గుర్తించింది. మొత్తం పేదల్లో 83.7%మంది గ్రామాల్లోనే ఉన్నారని నివేదిక చెప్పింది. ఇళ్లు, పారిశుధ్యం, విద్యుత్తు, వంట గ్యాస్, పోషకాహారం లేమి తదితర అంశాలపై 2012-23 మధ్య అందుబాటులో ఉన్న డేటా ఆధారంగా ఐరాసకు చెందిన యూఎన్‌డీపీ మరో సంస్థ ఓపీహెచ్ఐతో కలిసి ఈ నివేదికను రూపొందించింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత 2023లో అధికంగా దేశాల్లో అంతర్గత ఘర్షణలు, పలు దేశాల మధ్య యుద్ధాలు నెలకొన్నాయని, దీని వలన 11.7 కోట్ల మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోవాల్సి వచ్చిందని నివేదిక తెలిపింది. మొత్తం 110 కోట్ల మంది పేదల్లో ఘర్షణలు, యుద్ధాలు, అశాంతియుత పరిస్థితులు నెలకొన్న రీజియన్లలో 40 శాతం(45.5 కోట్లు) ఉన్నారని వెల్లడించింది.

## ఆలస్యం అయినా.... ప్రారంభమైన జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం




నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర అక్టోబర్ 19 : అనంతపురంలోని ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం జడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశానికి ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్పిటిసి సర్వసభ్య సమావేశం ఉదయం 10:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే 11:30 కావస్తున్న ఇంకా మొదలు కాలేదు. జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ తన చాంబర్లో, జడ్పిటిసి సభ్యులు, అధికారులు సమావేశం మందిరంలో ఎదురుచూస్తున్నారు. రెండు జిల్లాల కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఏ ఒక్కరూ హాజరు కాలేదు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమయ్యింది. జడ్పీ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, శ్రీ సత్య సాయి జిల్లా డిఆర్ఓ కొండయ్య, ఇన్చార్జర్ సీఈవో తదితరులు పాల్గొన్నారు.పలు అంశాలపై చర్చించారు

## కందికట్ల చిన్నారావుని పరామర్శించిన బర్రే ఆనంద్ కుమార్



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 19:స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)" తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి కందికట్ల చిన్నారావుకి శుక్రవారం రాత్రి ఆకస్మికంగా గుండె పోటు రావడంతో రాజు న్యూరో ఆస్పత్రికి చేర్చడం జరిగింది. వైద్యులు సకాలంలో స్పందించి స్టంట్ వేయడం జరిగింది. విషయం తెలుసుకున్న పార్టీ అధ్యక్షులు బర్రే ఆనంద్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి చిన్నారావుని పరామర్శించి, కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది. నిబద్ధత కలిగిన పార్టీ కార్యకర్త చిన్నారావుకి, వారి కుటుంబానికి పార్టీ అన్నివిధాల అండగా నిలబడుతుందని ఈ సందర్భంగా బర్రే ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ తూర్పుగోదావరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కొత్తపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పనులు త్వరిత గతిన పూర్తి చెయ్యండి



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 19: కాకినాడ-శ్రీకాకుళం మధ్య సహజవాయువు పైప్‌లైన్ ప్రాజెక్టు పనుల బాధ్యత తీసుకుని, త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టండి అంటూ గెయిల్ (%+ూ×ూ%) మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీ సంజయ్ కుమార్ కి ఏలూరు ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్ శనివారం విజ్ఞప్తి చేశారు. కాకినాడ-శ్రీకాకుళం మధ్య ఏర్పాటు చేస్తున్న సహజవాయువు పైపులైన్ ప్రాజెక్టు పనుల బాధ్యత తీసుకుని, త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని గెయిల్ (%+ూ×ూ%) మార్కెటింగ్ డైరెక్టర్ సంజయ్ కుమార్ ను ఏలూరు ఎంపీ, ఇందనం మరియు సహజవాయువు పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులు శ్రీ పుట్టా మహేష్ కుమార్ శనివారం దిల్లీలో కలిసి విజ్ఞప్తి చేశారు. పైపులైన్ ఏర్పాటు పనుల్లో జరుగుతున్న జాప్యాన్ని ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కాకినాడ - శ్రీకాకుళం పైపులైన్ ప్రాజెక్టు పనుల్లో గెయిల్ కు పూర్వ అనుభవం ఉన్న నేపథ్యంలో ప్రాజెక్టు పనుల బాధ్యత గెయిల్ స్వీకరించాలని ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన గెయిల్ (%+ూ×ూ%) మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీ సంజయ్ కుమార్, ఇందనం మరియు సహజవాయువు రెగ్యులేటరీ బోర్డుతో సంప్రదింపులు జరిపి త్వరలోనే తగు నిర్ణయం వెల్లడిస్తామని హామీ ఇచ్చినట్లు ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

## సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం



ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయ్యాలి

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 19: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రత్యేక శిబిరం కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రజలందరికీ సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఆ దిశగా ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే బత్తుల పేర్కొన్నారు.. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి గ్రీవెన్స్ ను నిర్వహిస్తున్నామన్నారు.. ప్రజలు తమ సమస్యలను ఇటువంటి పరిష్కార వేదికల ద్వారా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని సకాలంలో పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. శనివారం లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ చంద్రబాబు నాయిడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని బత్తుల తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చుట్టు పక్కల గ్రామాల నుండి వచ్చిన ప్రజల వద్ద నుండి వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. వారందరి సమస్యలను సావధానంగా విని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణతో పాటు జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ ఎస్. వెంకటరమణ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సిహెచ్. సత్యనారాయణ రాజు, ఈ ఈ శ్రీమతి ఎం.వి.కె. మాధవి, రెవెన్యూ ఆఫీసర్ సిహెచ్. శ్రీనివాసరావు, డిఈఈ వాటర్ సప్లై కె.విరుపాక, సి ఎంఎం శ్రీమతి వి.రామలక్ష్మి, సివిల్ ఏ ఈ శ్రీమతి జి. షర్మిల ఇతర అధికారులు, జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు..

## బ్రహ్మజ్ఞానంతో సహస్రారం.. భక్తిప్రపత్తితో ఏడుకొండల దివ్యధామం



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 19:

మహర్షులు బ్రహ్మజ్ఞానంతో మూలాధారచక్రం నుండి స్వాధిష్ఠానం, మణిపూరకం అనాహతం, విశుద్ధచక్రం, ఆజ్ఞాచక్రం, సహస్రారం చేరినట్టుగా భక్తి ప్రపత్తులతో వృషభాద్రి, వృషాద్రి, గరుడాద్రి, అంజనాద్రి, శేషాద్రి, వేంకటాద్రి, నారాయణాద్రి కొండలు ఎక్కడం ద్వారా ఆనంద నిలయంలో కలియుగ ఆదిస్వయంభు శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్యదర్శనం పొంద గలుగుతామని గణపతి పీఠం ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. స్థానిక సూర్యారావు పేట దూసర్లపూడి వారి వీధిలో స్వయంభువుగా వేంచేసియున్న భోగి గణపతి పీఠంలో శనివారం ఉదయం సుప్రభాత వేళలో శ్రీవారి 55వ జపయజ్ఞ పారాయణ జరిగింది. శ్రీదేవి భూదేవి సమేత వెంకన్నతో బాటుగా ఏడు కొండల కలశాలు ప్రతిష్ఠించి సహస్రనామాలతో తోమాలసేవ నిర్వహించారు. శ్రీవారి పాదాల వద్ద ఆవు నెయ్యితో తిరునామాకారం లో జ్యోతులు వెలిగించారు. సామూహికంగా గోవింద నామ సంకీర్తన చేసారు. ఈనెల 20 ఆదివారం నాడు వక్ర తుండ సంకష్టహర చతుర్థి మాసోత్సవం వచ్చే నెల కార్తీకమాసం మొదటి సోమవారం నాడు వాకలపూడి సముద్ర తీరంలో పీఠం సంప్రదాయంగా నిర్వ హించే సముద్రహారతి రెండవ సోమవారంలో కార్తీక దామోదరునికి వనహారతి కార్యక్రమాలు జరుగుతాయని పీఠం ఈ సందర్భంగా తెలియజేసింది.

## ఎం ఆర్ సి గ్రాంట్స్ మంజూరు పట్ల ఎంఈఓ -1 అసోసియేషన్ హర్షం



**విద్యాశాఖ మంత్రికి కృతజ్ఞతలు**

పార్వతీపురం అక్టోబరు 19(నిజం చెపుతాం ప్రతినిధి) : రాష్ట్రవ్యాప్తంగా ఎంఈఓ కార్యాలయాల నిర్వహణ కొరకు మండల రిసోర్స్ కేంద్రాలకు రూ. 8.82 కోట్లు నిధులు విడుదల చేస్తున్నట్లు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించడం పట్ల ఎంఈవో 1-అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడుసామల సింహాచలం శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.గత మూడేళ్లుగా ఎంఈఓ కార్యాలయాల నిర్వహణ నిధులు మంజూరు కాకపోవడంతో ఎంఈఓ లు ఇబ్బందులు పడుతున్నారని ఎంఈవో -1 అసోసియేషన్ పక్షాన ఇటీవల విద్యా శాఖ మంత్రి కి ప్రాతినిధ్యం చేయడంతో మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని ఎం ఆర్ సీ నిర్వహణా నిధులు 50 శాతం విడుదల చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. అదేవిధంగా పాఠశాల నిర్వహణ గ్రాంట్లు కూడా విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఇదే సందర్భంగా ఎంఈవో లు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపైన, విద్యా వ్యవస్థలో తీసుకు రావల్సిన సంస్కరణల పైన త్వరలోనే విద్యాశాఖ మంత్రిని కలిసి వివరిస్తామని రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం పేర్కొన్నారు.

## "చెరువు కట్ట రహదారికి మరమ్మత్తులు చేపట్టండి "



నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర అక్టోబర్ 19:

అనంతపురం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయానికి బుక్కరాయసముద్రం, తాడపత్రి,నార్పల నుంచి చెరువు కట్ట మీద వెళ్లే రహదారి గుంతల మయంగా మారి దర్శనమిస్తోందని వాహన దారులు వాపోతున్నారు. అనంతపురం నగరానికి ఈ రోడ్డు మార్గాన వాహనదారులు చేరుకుంటారు. ఎక్కువమంది ప్రయాణాలు సాగిస్తుంటారు. దీంతో అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని వాహనదారులు కోరుకుంటున్నారు.

## రెండు కార్లు ఢీ.. తప్పిన పెను ప్రమాదం





నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)19- అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం మునిపల్లె గ్రామం జిబిసి రోడ్డు ప్రధాన రహదారిపై శనివారం ఎదురెదురుగా రెండు కార్లు ఢీకొన్నాయి. స్థానికుల కథనం ప్రకారం పొన్నూరు వైపు నుంచి ఒక కారు గుంటూరు వైపు నుంచి ఒక కారు వెళుతూ ఎదురెదురుగా ఢీకొన్నాయని తెలిపారు. ఈ ఘటనలో రెండు కార్లు ముందు భాగాలు ధ్వంసం అయ్యి కార్లలో ఉన్న వారికి ఎటువంటి ప్రమాదం జరగలేదని తెలిపారు. ఇరువురు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## రాజధాని నిర్మాణానికి పెన్షన్ నగదు రూ. 11వేలు వితరణ



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)19- అక్టోబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం వల్లభరావు పాలెం గ్రామానికి చెందిన బండారుపల్లి సావిత్రి (సాయిమ్మ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అమరావతి రాజధాని నిర్మాణానికి తన వంతు సహాయంగా తన రెండు నెలల పెన్షన్ డబ్బులు రూ. 11 వేలు చెక్కు రూపేణా శనివారం గ్రామంలో పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ కు అందజేశారు. వితరణ అందించిన సావిత్రమ్మను ఎమ్మెల్యే ధూళిపాళ్ల అభినందించారు.

## మొక్కుబడి చెల్లించుకున్న పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల







నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)19- అక్టోబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ 6వ సారి శా న న న ఖ ్ యు ల ం గా గెలుపొందిన సందర్భంగా శనివారం మండల బీసీ సెల్ అధ్యక్షులు తాడిశెట్టి ఏడు కొండలు ఆధ్వర్యంలో ఉప్పరపాలెం గ్రామం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో 101 టెంకాయలతో తమ మొక్కుబడిన చెల్లించుకున్నారు. దేవస్థానం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ధూళిపాళ్లకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితోనే కుల గణన

**- బీసీ లో ప్రయోజనాలను కాపాడుతున్న మంత్రి పున్నం**

**- మంత్రి పొన్నం ను సన్మానించిన తాడూరి శ్రీమన్నారాయణ**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (నిజం చెపు తాం ):- పెద్దపల్లి జిల్లాలోని బీసీ కుల గణనకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ బీసీ కుల గణన బీసీల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేస్తున్న కృషిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ అభినందించారు సోమవారం హైదరాబాద్ లో మంత్రి నివాసంలో పొన్నం ప్రభాకర్ గౌడ్ ను శాలువాతో సత్కరించి పూల బోకే తాడూరు శ్రీమన్నారాయణ అందించారు. ఈ సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ మరియు స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లపై చర్చించారు. రాష్ట్రంలోని రెండున్నర కోట్ల బీసీ వర్గాల ప్రజలు అస్తిత్వ సంక్షోభ పరిష్కారము లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాత్ర కీలకమైందని అన్నారు. బీసీ సమాజానికి ఆర్థిక పరిపుష్టి కలిగించే బిసి కులగనన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం రాజకీయ ఆర్థిక సామాజిక అసమానతలను తుడిచిపెట్టేయడానికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ గౌడ్ ఈ సమయంలో ఉండడం బీసీల ప్రయోజనాల కు అడ్డుపడే వారి ఆటలు సాగనివ్వడం లేదని అన్నారు. స్థానిక సంస్థలు బీసీల రిజర్వేషన్లు పెంపుదల వల్ల రాజ్యాధికారంలో భాగస్వామ్యం అవడం తో బీసీలలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని తెలిపారు. బీసీల ప్రయోజనాలు సమస్యల పరిష్కారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ద్వారానే పరిష్కరింపబడుతాయని సంపూర్ణ విశ్వాసంతోషాలు బీసీలు ఉన్నట్లు పొన్నం ప్రభాకర్ దృష్టికి తాడూరి శ్రీమన్నారాయణ తీసుకెళ్లారు

# పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది

**- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (నిజంచెపుతాం ):రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన 06 మంది అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్ లు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ అక్టోబర్ 19 కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలో బంజపల్లి గ్రామం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏ లె మల్లికార్జున అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేస్తుంది అన్నారు అన్ని పార్టీలకు అతీతంగా తోట లక్ష్మీకాంతరావు ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తు నట్లు తెలిపారు కార్యక్రమంలో సత్య గౌడ్ హనీష్ రాము గాండ్ల రాజ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 20,72,500/-రూపాయల సిఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19 నిజం చెబుతాం) డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన 55 మంది లబ్ధిదారులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా 20 లక్షల 72 వేల 500 రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం ఆర్ ఫ్ నీ అందరూ సద్వినియోగ పరుచుకోవాలని ఆయన అన్నారు. సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.చెక్కులను తొందరగా వచ్చేలా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, సాయి జెన్ శేఖర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19( నిజం చెబుతాం)చిల్కానగర్ డివిజన్ మల్లికార్జున్ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామచందర్ నాయక్ భార్య తులసి పక్షపాతంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కంటెస్టెంట్ మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి స్వయంగా వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డిలి రామచంద్రనాయక్ తో మాట్లాడుతూ తన భార్యకు చికిత్సకు కావలసిన ఎటువంటి సహాయాన్నైనా చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందిఅదేవిధంగా పార్టీకి అంకితభావంతోపని చేసే ప్రతి కార్యకర్తకి ఎటువంటి ఆపద వచ్చిన తాను ముందుంటూ ఎల్లప్పుడూ వారి బాగోగులు చూసుకుంటానని పార్టీకి అంకిత భావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానాన్ని కల్పించే విషయంలో తాను ఎప్పుడూ ముందు ఉంటానని కొనియాడారు కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మల్లికార్జున్ నగర్ నాయకులు అశోక్ చారి, ఉపేందర్, సుందర్, సంతోష్, ఓర్సు పెంటయ్య, మరియు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, ఉద్యమ, యువత, మహిళ నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# నాగోల్ ఎస్ టి పి ప్లాంట్ పరిశీలన కార్యక్రమంలో కేటీఆర్ సహచర ఎమ్మెల్యే లతో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19,( నిజం చెబుతాం )నాగోల్ ఎస్ టి పి ప్లాంట్ పరిశీలన కార్యక్రమంలో మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మాట్లాడుతూ,వానాకాలం రైతు భరోసా ను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే.వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్లే అని తుమ్మల చేసిన ప్రకటనపై కేటీఆర్ ఆగ్రహం.వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా వేయాల్సిందేనని కేటీఆర్ డిమాండ్, కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసింది. వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసింది. లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది. రేపు, మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగింది. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు. మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు. సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు వీపు చింతపండు చేస్తారు. ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదు. రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారు. కేసీఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు...మేము రూ. 15 వేలు ఇస్తామన్న సిఫాయి ఎక్కడ?పేదల కడుపు కొట్టి రూ. లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణకు డబ్బులుంటాయా?మీరుచెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ. 7500 ఇచ్చేందుకు పైసలు లేవా?పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేశావ్. నీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నావ్. రైతులతో చెలగాటమాడితే మాడి మసి అవక తప్పదు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు...ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే.లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ముట్టడిస్తాం. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది. రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ వదిలేది లేదు.

# మణుగూరు లో 22వ తేదిన కొమరం భీం 84 వ వర్ధంతి వారోత్సవ సభ



పినపాక అక్టోబర్ 19(నిజం చెపుతాం ) పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ భద్రాద్రికొత్తగూడెంజిల్లాపినపక నియోజకవర్గం,మణుగూరు మండలకేంద్రంలోని(అంబేద్కర్ సెంటర్ నందు) ఈనెల 22 వ తారీఖున ఆదివాసి బెబ్బులి కొమురం భీమ్ 84 వ వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) ఆధ్వర్యంలో మధ్యాహ్నం 11 గంటలకు వర్ధంతి సభ , అనంతరం 12 గంటలకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నము.ఈ యొక్క కార్యక్రమానికి అన్నిఆదివాసి సంఘాల జాతీయ, రాష్ట్ర, జిల్లా ,నియోజకవర్గ, మండల నాయకులుహాజరవుతున్నారులి కావున యొక్క సభను మరియుఅన్నదానంకార్యక్రమం విజయవంతం చేయ వలసిందిగా ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నాం సామాజిక ఉద్యమ వందనాలతో తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లెం.కోటి

# పినపాక మండలం బీసి వారి గుండె లో కోడిపందెల స్టావారాలపై పోలీస్ ల దాడి



పినపాక అక్టోబర్ 19(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు పినపాక: మండలంలోని సింగిరెడ్డిపల్లి పంచాయతీలోని బిసి వారి గూడెంలో కోడిపందాల స్థావరాలపై ఏడూళ్ళ బయ్యారం పోలీసులు దాడి. ఈ దాడిలో దాదాపు పది బైకులతో పాటు పందెం కోళ్లను కొంతమేరకు నగదును స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి గారి ఆదేశాలతో ఏడుల్ల బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఎస్సై రాజ్ కుమార్ సిబ్బందితో కలిసి ఈరోజు బీసువారి గూడెం, పినపాక మండలం ఊరి అవతల కోడిపందాలు ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు రైడ్ చేయగా కొంతమంది వ్యక్తులు పారిపోగా నలుగురు వ్యక్తుల ను అదుపులోకి తీసుకొని,, రెండు కోళ్ళు %=ం%: 3000 /-8 బైకులను సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కేసు నమోదు చేయడం అయినది

# జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- వినతిపత్రం అందించిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) నాయకులు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: అక్టోబర్ 19 (నిజం చెబుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలంలో జర్నలిస్టుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జర్నలిస్ట్ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా నాయకత్వం పిలుపులో భాగంగా శనివారం మణుగూరు డివిజన్ అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మణుగూరు సబ్ డివిజనల్ కార్యాలయంలో డిఎస్పీ రవీందర్ రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇల్లందు మండలం ఆదాబ్ హైదరాబాద్ దినపత్రికలో రిపోర్టర్ గా పనిచేస్తున్న నిట్టా సుదర్శన్ పై శుక్రవారం రాత్రి జరిగిన దాడిని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్) మణుగూరు డివిజన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఈ మధ్యకాలంలో జర్నలిస్టులు ఎటువంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న కావాలని కేసులు పెట్టె ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. వార్తలు సేకరించేందుకు ఏ ప్రాంతానికి వెళ్లిన, అడ్డగోలుగా కేసులు పెట్టి కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రశ్నించే గొంతుకును నొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి వారిపై పోలీసు వారు దృష్టి సారించి తొందరపడి కేసులు పెట్టకుండా విచారణ జరిపించి కేసులు నమోదు చేయాలని మాచర్ల శ్రీనివాస్ కోరారు. వర్కింగ్ జర్నలిస్టులపై ఎవరు దాడి చేయకుండా బెదిరింపులకు పాల్పడకుండా కఠిన శిక్షలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా నాయకులు కృష్ణ మోహన్, శ్రీహరి, కనుకు రమేష్, రామిరెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు దాసరి వెంకట్, నాయకులు మిట్టపల్లి శ్యామ్, రాజేంద్రప్రసాద్, ఉల్లి రామారావు, పులిపాటి పాపారావు, సత్యనారాయణ, ప్రసాద్ స్టాలిన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ నూతన ఏఈగా బాధ్యతలు స్వీకరించిన మనోహర్



బోనకల్, అక్టోబర్ 19. నిజం చెపుతాం:బోనకల్ నూతన ఏఈగా మనోహర్ శనివారం విద్యుత్ శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. తన పరిధిలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంతో పాటు ఎటువంటి సమస్య లేకుండా చూస్తానన్నారు. గ్రామాల్లోని తలెత్తుతున్న సమస్యలకు త్వరలోనే పరిష్కారం చూపుతానని ఆయన అన్నారు, నూతన ఏఈ ని పలువురు మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు

# రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

**- హర్షం వ్యక్తం చేసిన మండల నాయకులు**



బోనకల్, అక్టోబర్ 19. నిజం చెపుతాం:మదిర నియోజకవర్గ బోనకల్ మండలం లో గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క బోనకల్ మండలంలో బీటీ రోడ్ల నిర్మాణానికి 19. 70కోట్ల రూపాయిల నిధులను కేటాయిస్తూ జీఓ జారీ చేయడంతో మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేయడం పట్ల పీసీసీ సభ్యుడు పైడిపల్లి కిషోర్, జిల్లా కార్యదర్శి బందం నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, సొసైటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్



తల్లాడ అక్టోబర్ 19 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా చింతకాని మండలం వెలుగు ఆఫీస్ నందు ఏపీఎంని సీసీలను గ్రామ దీపికలను మర్యాదపూర్వకంగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం అదేవిధంగా చట్టాలపై అవగాహన తెలియజేస్తూ ఈ యొక్క చట్టాలు మానవ హక్కులు వినియోగదారుల హక్కులు సమాచార హక్కు చట్టం పోక్సో చట్టం ఆన్లైన్లో మోసాలు సైబర్ నేరాలు బాల్యవివాహము బాల కార్మికుల చట్టం తదితర చట్టాలపై అవగాహన కలిగిస్తూ స్టేట్ జిల్లాలు మండలాల గ్రామస్థాయిలో కూడా అవేర్నెస్ మీటింగులు పెట్టుచు ప్రజలకు చట్టాలపై అవగాహన కలిగిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అండ్ ఇంచార్జ్ తెల్లూరి చిన్న యేసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచు కిరణ్ కుమార్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి ఆదూరి కృష్ణవేణి తదితరులు పాల్గొని ఈ యొక్క అవేర్నెస్ మీటింగు విజయవంతం చేయడం జరిగినది

# గౌరవ హైకోర్టు తీర్పును అమలు చేయాలి

**- కోయగూడెం ఓసి 2 భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి.**

**కేవోసి లో భారీ ర్యాలీ, ప్రాజెక్ట్ ఆఫీస్ ముందు ధర్నా.**




టేకులపల్లి . అక్టోబర్ 19 (నిజం చెపుతాం న్యూస్) గౌరవ హైకోర్టు తీర్పు అమలు చేసి కోయగూడెం ఓసి 2 భూ నిర్వాసితులకు భూమికి బదులు భూమి, నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు, శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో నిర్వాసితులు కోయగూడెం ఓసి లో భారీ ర్యాలీ నిర్వహించారు, కేవోసీ ప్రాజెక్టు అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి పీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పాయం కు ప్రత్యేక ధన్యవాదములు

**- హై లెవల్ బ్రిడ్జ్ కు కోటి యాభై లక్షలు మంజూరు చేపిచ్చిన దమ్మున్న నాయకుడు పాయం**

**- మండల అధ్యక్షులు పీరినాకి నవీన్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: అక్టోబర్ 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని రామానుజవరం వయా గొల్లకొత్తూరు, పగిడేరు గ్రామాలను కలిపే వాగులపై హై లెవల్ బ్రిడ్జ్ నిర్మాణం కొరకు కోటి యాభై లక్షలు ముంజూరు చేపించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ మరియు మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపిన మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం, వారి అవసరాల కోసం తపన ఆయన నైజం గత పాలకుల నిర్లక్ష్యనికి నియోజకవర్గం మరియు మణుగూరు మండలం ఎన్నో సంవత్సరాలు పరిపాలనకు దూరం అయ్యి బలై పోయ్యింది ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా పాలనలో లో పాయం గారి నాయకత్వం లో 10 నెలలు గా ప్రజలు నేరుగా వారి కష్ట సుఖలను చెప్పుకొని ప్రశాంతం గా భరోసాగా జీవిస్తున్నారు అంటే ఇది ఎమ్మెల్యే పాయం గొప్పతనం అని కొనియాడారు

# ఇల్లందు జర్నలిస్ట్ సుదర్శన్ పై దాడి

## - పరిస్థితి విషమించటంతో ఖమ్మం కు తరలింపు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 19 (నిజం చెపుతాం)'భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం ఇల్లందులోజర్నలిస్ట్ నిట్టా సుదర్శన్ పై హత్యాయత్నం రాత్రి సమయంలో కాపుకాసి మారణాయుధాలతో దాడికి దిగిన దుండగులు రక్తపు మడుగులో జర్నలిస్ట్ సుదర్శన్ గడిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తరపున విస్తృత ప్రచారం నిర్వహించిన సుదర్శన్ గతంలోనూ ఇల్లందుకు చెందిన కొందరు రౌడీషీటర్లు, రాజకీయనేతలతో తనకు ప్రాణహాని ఉందంటూ పలుమార్లు పోలీసులకు ఫిర్యాధు చేసిన సుదర్శన్ విషమంగా జర్నలిస్ట్ సుదర్శన్ ఆరోగ్య పరిస్థితి ఖమ్మంలోని ఓప్రైవేటు ఆసుపత్రికి సుదర్శన్ తరలించారు.

# మణుగూరు మున్సిపాలిటీ మెప్మాలో బాధితురాలు పి శ్రీదేవికి న్యాయం చేయాలి

## - మహిళా సమైక్య డిమాండ్.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మెప్మాలో పనిచేసిన పి శ్రీదేవికి న్యాయం చేయాలని మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత కొన్ని రోజులుగా మున్సిపాలిటీ మెప్మాలో తనకు అన్యాయం జరిగిందని తనకు రావాల్సిన డబ్బులు తనకి ఇప్పించాలని డిమాండ్ చేస్తూ గత 28 రోజులుగా మణుగూరు మున్సిపాలిటీ ఎదురుగా రిలే దీక్ష చేస్తున్నటువంటి శిబిరాన్ని మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి ,మండల అధ్యక్ష కార్యదర్శులు బొలగాని సమ్మక్క ,దుబ్బాక నిర్మల, ప్రమీల లు శనివారం నాడు సందర్శించి ఆమెతో మాట్లాడారు సమస్యలను అడిగి తెలుసుకున్నారు మున్సిపాలిటీలో గాంధీనగర్లో మెప్మ లోపని ఆర్ పి గా చేసే వ్యక్తి ఎవరో చనిపోయారని, ఆమెను ఆమె ప్లేస్ లో పని చేయాలని చెప్పి చేయించారని, నాకు తెలియకుండానే కొంతమంది డబ్బుల విషయంలో తనను ఇరికించారని, నా దగ్గర నుంచి లక్ష పది వేల రూపాయలు కట్టించుకున్నారని, ఈ విషయమై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయగా, వారు విచారణ చేసి ఆమె డబ్బులు ఆమెకి ఇవ్వాలని, సూచించారని ,అయినా ఇంతవరకు నాకు రావాల్సిన డబ్బులు నాకు ఇవ్వలేదని ,అందుకే నాకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారని ఆమె తెలియజేశారని వారు అన్నారు వెంటనే సంబంధిత మున్సిపల్ మెప్మా అధికారులు పి శ్రీదేవికి న్యాయం చేయాలని ,దళిత మహిళ గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్న ఏ ఒక్కరు స్పందించకపోవడం సరైనది కాదని ,వెంటనే సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆమెకు న్యాయం చేయాలని ,లేకుంటే ఆందోళన చేస్తామని తెలియజేశారు

# విద్యార్థులకు బుక్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఐటీడీఏ పిఓ రాహుల్

## - ఎమ్మెల్యే పాయం కి ,ఐటీడీఏ పిఓ రాహుల్ కి వందనం తో ఆహ్వానం పలికిన పాలిటెక్నిక్ కాలేజ్ విద్యార్థులు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ అక్టోబర్ 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు , భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్ అనంతరం ఉపాధ్యాయులు పాయం ని, ఐటీడీఏ పిఓని శాలువాతో సత్కరించారు పాయం గారు మాట్లాడుతూ లితెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి విద్యార్థుల కొరకు అనేక రంగాలలో ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నారని విద్యార్థులు మెరుగైన విద్యను పొంది ఉద్యోగాలు సాధించి దేశానికి రాష్ట్రానికి కుటుంబానికి ఆదర్శంగా నిలవాలన్నారు విద్యార్థులు క్రమశిక్షణగా ఉన్నారు అని ఈ ప్రాంతంలో నే చదువుకుని ఎమ్మెల్యే అయ్యాను అని చదువుకునే సమయంలో ఎన్నో కష్టాలు,భాధలు చూశాను అని ఈ కాలేజీలు నా హయాంలో నేను తెచ్చాను అని ఈ ప్రాంతంలో ఏజెన్సీ ప్రాంత ప్రజలను అభివృద్ధి చేసేందుకు జిల్లాకు మంచి కలక్టర్,మంచి పిఓ వొచ్చారు అని విద్యార్థులు లక్ష్యాలు పెట్టుకోని ముందుకెళ్లాలి అని విద్యార్థులు చెడు అలవాట్లకి దూరంగా ఉండాలి అని కాలేజీలో లోఏటువంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే వాటిని నెరవేర్చేందుకు తాను కృషి చేస్తానని తెలియజేశారు పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ పలు సమస్యలు పాలిటెక్నిక్ కాలేజీ హాల్ కి సైడు గోడ హల్ కి ఫ్యాన్ లు , పాలిటెక్నిక్ కాలేజీకి సిసి రోడ్డు కోరగా తక్షణమే సాంక్షన్ చేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి ఏ పిఒ డేవిడ్ రాజు, తాసిల్దార్ రాఘవరెడ్డి, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్. నాగముణి నాయక్. నాగేశ్వరరావు చారి, ఎండిఓ శ్రీనివాస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, భద్రయ్య గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మత్స్యకార సభ్యులకు అండగా ఉంటాం




## - వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

## - వైరా రిజర్వాయర్ లో చేప పిల్లలు విడుదల చేసిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి

అక్టోబర్ 19 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధిఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల జీవనోపాధి మెరుగు పడటం కోసం చెరువులలో చేప పిల్లలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది అట్టి కార్యక్రమానికి మత్స్యకారుల జీవన వృత్తి కోసం శ్రద్ధ తీసుకొని వైరా రిజర్వాయర్లో ప్రభుత్వం తరఫున ఉచిత చేప పిల్లలు వదలడం జరిగింది మత్స్యకారులు చేపలు పట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్న మత్స్యకారులకు అండగా నిలవాలని వారికి ప్రభుత్వం తరఫున మత్స్యశాఖ నుంచి ఉచితంగా చేప పిల్లలను అందించడం జరుగుతుంది మత్స్యకారులకు తెలంగాణ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యేగా ఎప్పుడూ మీకు మీ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు మత్స్యశాఖ కమిటీ సభ్యులు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేఏ పాల్ ను చంపేస్తామంటూ బెదిరిస్తున్నా ఎమ్మెల్యే లు



జూబ్లీహిల్స్ అక్టోబర్ 19 నిజం చెపుతాం ప్రతినిధి: ఇప్పటి వరకు తనను బెదిరించినవాళ్లు పోయారే తప్ప తనకేమీ కాలేదన్న కేఏ పాల్ ప్రజలకు మంచి చేయాలని తపనపడే తనపై కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం చంద్రబాబు పవన్ కల్యాణ్ పైనా విమర్శలు తాను తెలంగాణలోని పదిమంది ఎమ్మెల్యేలపై కేసు పెట్టానని దీంతో కేసులు ఉపసంహరించుకోవాలంటూ తనకు బెదిరింపులు వస్తున్నాయని చంపేస్తామని హెచ్చరిస్తున్నారని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా ఓ నేత తనను చంపేస్తానని బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటి వరకు తనను బెదిరించిన వాళ్లు పోయారే తప్ప తనకు ఏమీ కాలేదన్నారు ప్రజలకు ఏదో మంచి చేయాలని తపనపడే తనపై కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు తనకు ఉన్న సెక్యూరిటీని కూడా తొలగించుకున్నానని ఇక తనకు దేవుడే రక్షణ అని అన్నారు తనపై కుట్రలు పన్నినవారు బాగుపడరని చంపాలని కుట్ర చేస్తున్నవారు కచ్చితంగా చస్తారని పాల్ శపించారు గ్రూప్-1 విద్యార్థుల డిమాండ్ను కేఏ పాల్ సమర్థించారు విద్యార్థులకు రెండు నెలల సమయం ఇస్తే నష్టమేమిటని ప్రశ్నించారు హర్యానాలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మలేదని అందుకే ఓడిపోయిందన్నారు తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంట ఉంటే తెలంగాణకు మంచి జరుగుతుందని జోస్యం చెప్పారు చంద్రబాబు పైనా విమర్శలు బాబు రావాలి జాబు రావాలని ఎన్నికలకు ముందు నినాదం ఇచ్చినప్పుడే చంద్రబాబు వస్తే ఏదీ జరగదని చెప్పానని తెలిపారు తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరగలేదనే విషయం తెలిశాక ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు ఏపీలో మంత్రులు మాజీ మంత్రులు మద్యం వ్యాపారంలో వాటాలు అడుగుతున్నారని ఆరోపించారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఎన్నికల్లో పరిమితికి మించి ఖర్చు చేసే వారిని జీవితకాలం సస్పెండ్ చేయాలని వ్యాఖ్యానించారు ఈవీఎంల బదులు బ్యాలెట్ పేపర్లే ఉపయోగించాలని సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేయనున్నట్లు చెప్పారు.

# ఖో ఖో క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ..

## - సొంత నిధులతో విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ .



షాద్ నగర్ నిజం చెపుతాం 19-10-2024 స్కూల్స్ గేమ్ ఫెడరేషన్ షాద్ నగర్ జోన్ లోని విద్యార్థిని విద్యార్థులకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. అదేవిధంగా ఈ నెల 20న జిల్లాస్థాయిలో %ఓజూష్టం% తుక్కుగూడలో నిర్వహించే అండర్ 14, 17 విభాగాల్లో ఖో ఖో ఆడనున్న క్రీడాకారులకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో ట్రాన్స్పోర్ట్ సౌకర్యాన్ని సహితం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ... క్రీడల్లో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి షాద్ నగర్ కు, చదువుతున్న పాఠశాలలకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, ఉన్నతంగా రాణిస్తే భవిష్యత్తు బాగుంటుందని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే సొంత నిధులతో ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించడం పట్ల ఉపాధ్యాయ బృందం

# కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్ మెంట్ అధికారులు శరత్ చంద్ర, క్రాంతి



మహేశ్వరం, అక్టోబర్ 19 ,నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి:కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ శిబిరాన్ని దుబ్బచర్ల గ్రామంలో నాబార్డ్ సంస్థ సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరాన్ని సొసైటీ పర్ ఎకనామికల్ అధికారులు శరత్ చంద్ర , క్రాంతి శనివారం దుబ్బచెర్ల గ్రామ పంచాయితీ కార్యాలయం (డ్వాక్రా గ్రూప్ )స్వయం సహక సంఘాల మహిళలకు నాబార్డ్ సంస్థ వారి సహకారంతో నిర్వహిస్తున్న శిబిరాన్ని శరత్ చంద్ర , ప్లేస్మెంట్ ఆఫీసర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు క్రాంతి సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఉచిత శిక్షణ శిబిరాలను(డోక్రాగ్రూప్ )స్వయం సహాక సంఘాల మహిళలు 20 రోజులపాటు ఈ శిక్షణ శిబిరంలో ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం కృషితో బాగా నేర్చుకున్న వారందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని వారు అన్నారు. తమ కృషితో మంచి వ్యాపారం నిర్మించుకొని అభివృద్ధి చెందాలని తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని వారు అన్నారు. ఈ శిబిరాన్ని సహకరించిన నాబార్డ్ సంస్థ వారికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ట్రెజరర్ ఆఫీసర్ రమేష్, రంగారెడ్డి జిల్లా కో-ఆర్డినేటర్ షేక్ హాజీ బాబా , కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ట్రెనింగ్ మాస్టర్ ప్రేమలత, దుబ్బచర్ల గ్రామ సంఘం అధ్యక్షురాలు రమాదేవి, సుభాన్ పూర్ గ్రామం అధ్యక్షురాలు ఖుషి, గ్రామాస్వయం సహాక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ



మాడ్గుల అక్టోబర్ 19 (నిజం చెపుతాం)బీమండల పరిధిలోని గిరి కొత్తపల్లి గ్రామానికి మంజూరైన సిసి రోడ్ల నిర్మాణానికి రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాది ఇట్టే సాయి కుమార్ రెడ్డి శనివారం భూమి పూజ చేశారు.గ్రామంలోని వేణుగోపాల స్వామి గుడి నుండి పెద్దవూర వెంకటయ్య, సురిగి యాదయ్య,పోలే కాశయ్య ఇండ్ల ముందు సిసి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా సాయికుమార్ రెడ్డి మాట్లాడుతు గ్రామ అభివృద్ధికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సిసి రోడ్లు నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు.సిసి రోడ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు సాయి కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ ఆదిమల్ల కృష్ణయ్య,కొండల్ రెడ్డి, వెంకటయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ను దశలవారిగా అభివృద్ధి పరుస్తా

## - మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



మహేశ్వరం, అక్టోబర్ 19 నిజం, చెబుతాం న్యూస్ ప్రతినిధి:బడంగ్పేట్ కార్పొరేషన్ ను దశలవారీగా అభివృద్ధి పరుస్తున్నట్లు మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి అన్నారు. శనివారం 15వ డివిజన్ లో సీతా ఎవెన్యూ కాలనీలో సిసి రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బడంగ్ పేట్ కార్పొరేషన్ లో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేయనున్నట్లు ఆమె అన్నారు. కార్పొరేషన్ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆమె కోరారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్, కార్పొరేటర్లు ప్రభాకర్ రెడ్డి, మనోహర్ నాయకులు జైహింద్, అఫ్జల్ ,మహమ్మద్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## - బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్..

మాడ్గుల/తలకొండపల్లి అక్టోబర్ 19(నిజం చెపుతాం):తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన ఎండి షకీల్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు శనివారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఎండి షకీల్ మృతదేహాని చూసి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుడు ఎండి షకీల్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తు వారికుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతుని కుటుంబానికి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ 3,000రూపాయలు, ఉప్పల వెంకటేష్ 3000 రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు సిఎల్ శ్రీనివాస యాదవ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు మూజీబూర్ రహేమాన్,గోవర్ధన్ గౌడ్,దస్తగిరి,అభిలాష్ గౌడ్,పరంధాములు,యాదయ్య,రవి సాయి,జగన్ తదితరులు పాల్గొన్నారు.

# రెజీనా స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

## - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు

## - పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లోని రెజీనా స్కూల్ లో హిందూ మతానికి చెందిన విద్యార్థులపై స్కూల్ ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్న తీరు పై పాల్వంచ ఎంఈఓ కి వినతి పత్రం ఇచ్చిన బీజేపీ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం లోని రెజీనా స్కూల్ లో చదువుకుంటున్న విద్యార్థులు ముఖ్యంగా హిందూ మతానికి చెందిన విద్యార్థులు వారి సాంప్రదాయం ప్రకారం వారు నమ్ముకున్న దైవానికి ప్రతి రోజు ఉదయం స్నానం చెయ్యగానే నుదుటిన కుంకుమ లేక విభూది పెట్టుకునే సాంప్రదాయం ఉంది. కానీ పాల్వంచ రెజీనా స్కూల్ లో చదువుకుంటున్న హిందూ సాంప్రదాయం పాటించే విద్యార్థులు బొట్టు లేక విభూది పెట్టుకొని వెళ్ళితే స్కూల్ ప్రిన్సిపాల్ నుదుట ఉన్న బొట్టు %ఆ% విభూది ని బలవంతంగా తుడిచి వేస్తూ హిందూ దేవుళ్ళ గురించి చులకన గా మాట్లాడుతున్నారు మరియు హిందూ మతానికి చెందిన విద్యార్థులతో బలవంతగా రోజు ఉదయం సాయంత్రం క్రైస్తవ మతానికి చెందిన ప్రార్థన చేయిస్తుంది. వేలల్లో స్కూల్ ఫీజ్ లు తీసుకొని విద్య చెప్పే రెజీనా స్కూల్ యాజమాన్యం ఒక వర్గం కు చెందిన విద్యార్థులను మతమార్పిడి చెయ్యడానికి చూస్తున్నారు కనుక ఈ విషయం పై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు,పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్,మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ నరేష్ ,గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్,కిషన్ మోర్చ మండల అధ్యక్షులు దాసరి రమేష్,నవీన్ రెడ్డి,శ్రీధర్,శ్రీను,సత్యం,రవి లు పాల్గొన్నారు

# సింగరేణి ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం

## - డీజీఎం పర్సనల్ ఎస్ రమేష్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: అక్టోబర్ 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం హైదరాబాద్ కు చెందిన ప్రముఖ మాత రిసర్చ్ ఆఫ్ ఆయుర్వేద వైద్యాలయానికి చెందిన సీనియర్ వైద్యులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఈ నెల 22వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పివి కాలనీ, సిఈఆర్ క్లబ్ నందు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనన్నారు. సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఈ వైద్య శిబిరం నందు అనేక రకాల వ్యాధుల నివారణకు ఆయుర్వేద మందులు ఇవ్వనున్నారు.కావున, మణుగూరు ఏరియా సింగరేణియులు, వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చు కోవలసినదిగా అధికార ప్రతినిధి %ఆ% డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ చీరలు ఇవ్వకపోవడం వల్ల ఆవేదన వ్యక్తం చేసిన మహిళలు

## - సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ చీరలు మహిళలకు ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ చీరలు ఇవ్వకపోవడం వల్ల మహిళలు ఆవేదన వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు అని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు బతుకమ్మ చీరలు ఎలా ఉన్నాయి అని చీరల్ని సందర్శిస్తూ చేయటం జరిగింది వాస్తవానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏదేదో ఇచ్చిందో మహిళలకు కట్టుకునే పరిస్థితి లేకుండా ఉన్నాయని అన్నారు .అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇచ్చే చీరలు డ్వాక్రా గ్రూపుల్లో ఉన్న ఈవోలు ద్వారా వస్తున్న ప్రభుత్వం ఇది సరైనది కాదని గత ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డు ఉన్నవారికి రేషన్ షాప్ వద్ద అందరికీ ఇచ్చారని గ్రూపులో లేనివారికి ఉన్నవారికి అందరికీ అందే విధంగా చీరలు ఇచ్చారు.. కానీ ఈ ప్రభుత్వం కొంతమందికే డ్వాక్రా గ్రూపులకే పరిమితం చేయటం అనేది సరైనది కాదని మిగతా గ్రూపుల్లో లేనివారి అందరికీ కూడా చీరలు అందించాల్సిన అవసరం బాధ్యత ప్రభుత్వం పైనే ఉందని నాణ్యతలేని చీరలు ఇవ్వటం వల్ల మహిళలు మూతి ముక్కు ఇరుస్తూ తీసుకోవటం జరుగుతుందని కట్టుకోవటానికి ఉపయోగ లేని చీరలని మహిళలు అంటున్నారు అందుకు ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా చేస్తే ప్రజలు ఎవరిని మర్చిపోరని అయితే మళ్లీ ఇబ్బందులు పాలు అయ్యే పరిస్థితి వస్తుందని ఇచ్చేది ఏదైతే ఉందో అది నాణ్యత మైనవి చీరలు ఇస్తే బాగుంటుందని అన్నారు ..ఈ కార్యక్రమంలో ఎస్.కె ఆబిదా బురం పుల్లమ్మ బత్తుల వెంకట నరసింమ్మ సరోజన వరలక్ష్మి సీతమ్మ రమణ తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి



జూబ్లీహిల్స్ అక్టోబర్ నిజం చెపుతాం ప్రతినిధి:నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఈ సందర్భంగా సీఎన్ రెడ్డి మాట్లాడుతూ రహమత్ నగర్ డివిజన్ కార్మికనగర్ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సిసిరోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్కు వారు సూచించారు డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల,పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## - తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 19 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో గల ఇందిరా కాలనీలో సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పి సీతారాం నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు ఈగలు దోమల వల్ల వచ్చే రోగాల పట్ల అవగాహన బాల్యవివాహాల రద్దు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన డ్రగ్స్ నిషేధం ఈవ్ టీజింగ్ పట్ల విద్యార్థులకు అవగాహన మరియు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తల వంటి అంశాలు తమ యొక్క ఆటపాటల ద్వారా కళాకారులు కళాజాత ప్రదర్శనలు ఇవ్వడం అయినది ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు సీనియర్ కవి జనజ్వాల ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు,జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి దప్పు స్వామి,కళాజాత టీం లీడర్ గుడిసె శివలింగం, సువర్ణ, రాధా, దప్పు నరసింహ, డి కృష్ణయ్య, బోనాసిరాజు, ప్రజలు పాల్గొన్నారు

# పోలీసు వాహనాల నిర్వహణ పోలీస్ శాఖ గౌరవం పెంచేలా ఉండాలి

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 19 (నిజం చెపుతాం)ప్రతి వాహనాన్ని స్వంత వాహనం మాదిరిగా చూసుకోవాలి.వేగ నియంత్రణ పాటిస్తూ వాహనం నడపాలి.వాహన నిర్వహణ సరిగా చూసుకునే డ్రైవర్లకు రివార్డులుపోలీస్ శాఖ గౌరవం,ప్రతిష్ట పెంచే విధంగా పోలీసుల వాహనాల నిర్వహణ ఉండేలా డ్రైవర్లు మరింత క్రమశిక్షణతో విధి నిర్వహణ చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎం.టి.విభాగం. శ్రీనివాస్ నేతృత్వంలో పోలీసు వాహనాల తనిఖీ మరియు వాహనాల డ్రైవర్లకు శిక్షణ, అవగాహన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.. డ్రైవర్లలంతా లైసెన్స్ కలిగి ఉండాలని, పోలీస్ శాఖ గౌరవం మీ చేతుల్లో ఉందనే విషయం గుర్తుంచుకుని, క్రమశిక్షణతో విధి నిర్వహణ చేస్తూ వాహనాల నిర్వహణ సక్రమంగా చేయాలని సూచించారు. అతి వేగంతో వెళ్లకూడదని, ప్రతి ఒక్కరూ వాహనాన్ని తమ స్వంత వాహనం లాగా చూసుకుంటూ శుభ్రంగా పోలీస్ శాఖ క్రమశిక్షణ ప్రతిబింబించేలా చూడాలన్నారు. ఘటనా స్థలానికి వెళ్లే సమయంలో, ఎస్కార్ట్, నేర పరిశోధన ప్రాంతాలకు వెళ్లే సమయంలోనూ వాహన సామర్థ్యానికి అనుగుణంగా వాహనాలను నడపాలని, నిర్దేశించిన వేగం మించకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. వాహనాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, వాహనం లోపల, బయట పరిశుభ్రమైన వాతావరణం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు, వేగ పరిమితి, ఇతర నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. హైవేల మీద ప్రయాణం చేసే సమయంలో 80 కిలోమీటర్ల వేగం విధిగా పాటించాలని, వాహనాల ఇంజన్ ఆయిల్,బ్రేక్,క్లచ్ అయిల్స్, కూలెంట్ అయిల్స్ ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, సమయానికి అనుగుణంగా ఆయిల్ మార్పు చేసుకుంటూ టైర్లలో గాలి సక్రమంగా ఉండేలా చూడాలని, స్పీడ్ బ్రేకర్ల వద్ద వాహనాల వేగాన్ని తగ్గించి వాహనాల జీవితకాలాన్ని పెంచేలా చూసుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ల వారీగా వాహనాలను ఎం.టి. ఆర్.ఐ. పరిశీలించి నివేదిక సమర్పించాలని ఎస్పీ గారు ఆదేశించారు. వాహనాల నిర్వహణ సక్రమంగా ఉండే వారిని గుర్తించి వారికి రివార్డులు ఇచ్చి ప్రోత్సహించడంతో పాటు, నిర్వహణ సరిగా లేని వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.వాహనాల పార్కింగ్ సమయంలోనూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా చేసుకోవాలన్నారు.వాహనాల నిర్వహణ సరిగా చూసుకున్న పోలీసు వాహన చోదకులకు ఎస్పీ ప్రశంసా పత్రాలు, రివార్డు అందజేశారు.ఎస్, శివకుమార్ గౌడ్, %ూ= ాజ%-7 డి.ఎస్.పి ఆఫీస్, రామాంజనేయులు,%ూ+%-383 కొత్తకోట పోలీస్ స్టేషన్,శ్రావణ్ కుమార్,%ూ+%-834 ఖిలా ఘనపూర్ పోలీస్ స్టేషన్,ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ,రాందాస్ తేజవాత్,ఏ.ఆర్.అదనపు డిఎస్పీ, వీరారెడ్డి,వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు,డిసిఆర్బి డిఎస్పి, కృష్ణ కిషోర్,వనపర్తి సిఐ, నాగభూషణ్ రావు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు ఎం.టి. విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## · నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన బీఆర్ఎస్



గోపాల్ పేట్ మండలం రిపోర్టర్ అక్టోబర్ 19 (నిజం చెపుతాం) రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతుభరోసా ఎగగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా రేపు గోపాల్పేట మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని మండల బారాస అధ్యక్షులు బుల్లెద్దుల బాలరాజ్ తెలిపారు.. ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ తీరుని ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ సూచించారు

# మేఘన్న అభయస్తం భరోసా మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



గోపాల్ పేట్ మండలం రిపోర్టర్ అక్టోబర్ 19 నిజం చెపుతాం గోపాల్ పేట మండలం తాడిపర్తి గ్రామంలో ముచ్చుమారి ఆనందం గారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘా రెడ్డి,తాడిపర్తి గ్రామంలో ముచ్చు మారి ఆనందం గారు ఈ రోజు ఉదయం మరణించడం జరిగింది. స్థానిక కాంగ్రెస్ నాయకులు పేరి లోకారెడ్డి,గంధం వంశీకృష్ణ గారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జి సత్యశీలారెడ్డి ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. పాల్గొన్న నాయకులు గంధం వంశీకృష్ణ, రాజేందర్ చారీ,నరసింహ,ఉప్పరి, శంకరయ్య, కడమంచి సాయికుమార్, వెంకటటేశ్,మహేష్ అందరూ కలిసి మరణించిన ముచ్చుమారి ఆనందం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

# మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తా

## - మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
## - మార్కెట్ కమిటీ రైతులకు అండగా నిలవాలి
## - ఎమ్మెల్యే కాలే యాదయ్య





చేవెళ్ల, అక్టోబర్ 19 (నిజం న్యూస్) : చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం తమవంతు కృషి చేస్తామని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా వ్యవసాయ మార్కెట్ నుంచి కేజీఆర్ గార్డెన్ వరకు ఎడ్ల బండ్ల మీద ఎమ్మెల్యే కాలే యాదయ్య, మార్కెట్ నూతన పాలక మండలి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు డప్పు చప్పుళ్ల మధ్య ర్యాలీగా సభావేదిక వద్దకు చేరుకున్నారు. ర్యాలీ మధ్యలో బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేజీఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో స్పీకర్ ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో చైర్మన్ గా గడ్డమీది పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ గా బ్యాగరి రాములు, డైరెక్టర్లు గా పడాల లలిత, తీగ యాదిరెడ్డి, బాలయ్య, నరేందర్, ఎండీ హనీఫ్, మల్లేష్, సత్యనారాయణ, సుదర్శన్, యాదయ్య, జనార్దన్, వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి లతో జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీకి కావాల్సిన సదూపాయాల కోసం ప్రాపోజల్స్ తయారు చేసి స్థానిక ఎమ్మెల్యే యాదయ్యకు ఇవ్వండన్నారు. ఎమ్మెల్యే, స్పీకర్ కలిసి విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడి సదూపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చాలా అప్పులు చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలు ఇచ్చే పరిస్థితి దాపురించిందన్నారు. వాటన్నింటినీ అధిగమించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను గాడిలో పెట్టారు. జాతీయ రహదారిపై రావాలంటే ఆయనకు కూడా నరకంగానే ఉన్నట్లు తెలిపారు. తొందరలోనే రహదారి నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ రోడ్లకు 25 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. అదేవిధంగా ఆర్ అండ్ బీ రోడ్లకు కూడా మరొక 50 కోట్ల తొందరలోనే మంజూరు కానున్నాయని తెలిపారు. కొంగరకలాన్ కలెక్టర్ ఆఫీస్ ఉండడంతో ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం రాజేంద్రనగర్ కు మార్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. నీళ్ల పాపం కేసీఆర్, కేసీఆర్ కుటుంబానికి తాకి వారు ఎక్కడ లేకుండా పోయారని ఎద్దేవా చేశారు. ప్రాణహిత చేవెళ్ల నీళ్లు ఇకా రావని, దాని మర్చిపోదామని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పాలమూరు రంగారెడ్డి ని మాత్రం తొందరలోనే తీసుకువస్తామన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గానికి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ.. పార్టీ కోసం పని చేసే నాయకులకు గుర్తింపు ఉంటుందని, 2010 లోనే చైర్మన్ గా కావాల్సిన పెంటయ్య గౌడ్ ఇప్పుడు మార్కెట్ కమిటీ చైర్మన్ కావడం సంతోషకరమన్నారు. నూతన పాలక వర్గ కమిటీ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మార్కెట్ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ చింపుల్ల సత్య నారాయణరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, చేవెళ్ల, షాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వీరెందర్ రెడ్డి, చంద్రశేఖర్, చేవెళ్ల మాజీ జడ్పీటీసీ మాలతి కృష్ణారెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతా రెడ్డి, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి, నాయకులు పడాల రాములు, పడాల ప్రభాకర్, రావులపల్లి మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 21 నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు ప్రారంభం

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 19 (నిజం చెపుతాం)పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలుగు,ఇంగ్లీష్,ఉర్దూ భాషలలో విద్యార్థులకు ఆన్లైన్ లో వ్యాసరచన పోటీల నిర్వహణ.వనపర్తి జిల్లా పరిధిలో పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం "పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21వ తేది నుండి అక్టోబర్ 31వ తేది వరకు,వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని, ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయ వంతం చెయ్యాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్,తెలియజేశారు.పోలీస్ సంస్మరణ కార్యక్రమాలలో బాగంగా అక్టోబరు 21 నుండి 24వ తేది వరకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసు విధులు, పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక వినియోగం, షి టీం, భరోసా, సైబర్ సెక్యూరిటీ, ఆంటీ నార్కోటిక్ డ్రగ్, డాగ్ స్క్వాడ్ విభాగాల విధులు, ప్రజల రక్షణ లో పోలీసుల సేవలు, పోలీసులు చేసిన ప్రతిభ, త్యాగాలు మొదలగునవి విషయాలను ప్రజలకు, విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుంది.ద్వారా వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుంది. వ్యాసరచన పోటీలు మూడు భాషల్లో అనగా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో అభ్యర్థులు పాల్గొనవచ్చును.వ్యాసరచన పోటీలు కేటగిరీల వారిగా,కేటగిరి-1స్టూడెంట్స్ కు ఇంటర్మీడియట్ వరకు విచక్షణతో కూడిన మొబైల్ వాడకం)కేటగిరి-2 డిగ్రీ అండ్ స్టూడెంట్స్ కు తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర అనే అంశాల మీద విద్యార్థులకు "ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు నిర్వర్తించడం జరుగుతుంది ఆన్లైన్లో 24 అక్టోబర్ 2024 వరకు సమర్పించవచ్చును. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు అభ్యర్థులను జిల్లా పోలీస్ కార్యాలయంలో బహుమతుల ప్రధానం చేసి, తదుపరి ఈ ముగ్గురు అభ్యర్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సంపాదించాలని అన్నారు.పోలీసులకు వ్యాసరచన పోటీలు:కేటగిరి-1కానిస్టేబుల్ అధికారి నుండి ఏ ఎస్.ఐ స్థాయి అధికారి వరకు,సమాజంలో పోలీసు ప్రతిష్టను మెరుగుపరచడంలో నా పాత్ర కేటగిరి-2ఎస్.ఐ స్థాయి అధికారి మరియు పై స్థాయి అధికారులకు,దృఢమైన శరీరంలో దృఢమైన మనసు,వ్యాసరచన పోటీలు నిర్వహించబడతాయని తెలియజేశారు. ఈ వ్యాసరచన పోటీలను తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ భాషలలో నిర్వహించాలని,500 పదాలకు మించకుండా వ్యాసరచనలో పాల్గొని, ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి అవార్డుల ప్రధానం మరియు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత లభిస్తుందని తెలియజేశారు.రక్తదాన శిబిర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. పోలీస్ అమరవీరుల స్మరిస్తూ పోలీస్ వారి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించబడుతుంది అని తెలిపారు.షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు, పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవ, ఇతర పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై మూడు నిమిషాలకు తగ్గించకుండా షార్ట్ వీడియోలను రూపొందించాలని, ప్రతిభ కనబరిచిన మొదటి మూడు ఫోటోలను, వీడియోలను జిల్లా స్థాయిలో లో బహుమతి ప్రధానం చేస్తూ,రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్ర పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియజేశారు. ఫోటోలు,వీడియోలు ఈనెల తేది: 22-10-24 లోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో పి ఆర్ ఓ కు అందించాలి.ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పబ్లిక్ స్థలాల్లో,పోలీస్ అమరవీరుల గురించి తెలుపుతూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిదిలోని ప్రధాన కూడళ్ళ వద్ద పోలీస్ అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందనీ జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ నెల అక్టోబర్ 21న పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అమరవీరులను స్మరిస్తూ ప్రముఖులు ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుందని తెలియజేశారు



# ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆదేశాలు జారీ

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 19 (నిజం చెపుతాం)కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం బ్యాంకర్లతో కేంద్ర ప్రభుత్వ బీమా పథకాల నమోదు, ఎస్టీ,ఎస్సి కార్పొరేషన్ రుణాల పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. ఇవి చాలా ముఖ్యమైన పథకాలని, బ్యాంకర్లు అందరూ సీరియస్ గా దృష్టి సారించాలని సూచించారు. బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా ఈ బీమా పథకాలకు అర్హులేనని, వారందరికీ ఈ బీమా పథకాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఖాతాదారు ఇంటికి వెళ్లి వారికి ఈ బీమా పథకాలను వివరించి, నమోదు చేసుకునేలా చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతిలో పంచాయతి కార్యదర్శితో సమన్వయం చేసుకుని ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం సంవత్సరానికి రూ.430 కడితే రూ.2 లక్షల జీవిత భీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం రూ.20 చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే రూ.లక్ష,శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే రూ.2 లక్షల భీమా వస్తుందని అవగాహన కల్పించాలన్నారు. అయితే, బ్యాంకర్లు స్పందిస్తూ ఇప్పటికే ఈ ప్రక్రియ ప్రారంభించామని బదులిచ్చారు.ఎస్సీ కార్పొరేషన్ రుణాల గురించి మాట్లాడుతూ 2018-19 లో స్వయం ఉపాధి కొరకు ఎస్సీ శాఖ ద్వారా మంజూరు అయిన 58 సబ్సిడీ రుణాలు గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు ఏంటని బ్యాంకర్లను,ఎస్సీ కార్పొరేషన్ ఈడీని ప్రశ్నించారు. ఆయా రుణాలు వేగంగా గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్దిదారుని వారీగా రుణం గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు తెలుసుకుని బ్యాంకర్లతో కలిసి పరిష్కారం దిశగా పని చేయాలన్నారు. డ్యూయల్ అకౌంట్ తెరవని లబ్దిదారునికి వెంట ఉండి అకౌంట్ ఓపెన్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.గిరిజనుల ఆర్థికాభ్యున్నతికి 80 శాతం రాయితీపై ప్రభుత్వం ఏటా ట్రైకార్ ట్రైబల్ కార్పొరేషన్) రుణాలు కేటాయిస్తుందని, అందులోభాగంగా జిల్లాలో ఇంకా పెండింగ్ లో ఉన్న రుణాలను గ్రౌండింగ్ చేయించే విధంగా దగ్గరుండి చర్యలు తీసుకోవాలని గిరిజన శాఖ అధికారిని ఆదేశించారు.పీఎంఈజీపీ రుణాలను యువత వినియోగించుకోవాలి ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) కింద నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి,స్థిర ఆదాయం వచ్చే నూతన యూనిట్లను స్థాపించి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రాధాన్య రంగాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. యువత ఎవరైనా సేవా,పరిశ్రమిక రంగంలో రాణించేందుకు ఆసక్తి ఉంటే పీఎంఈజీపీ పథకాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పీఎంఈజీపీ కార్యక్రమం కింద అర్హులైన వారు వివిధ రకాల వ్యాపార యూనిట్లు పెట్టేవారికి గ్రామీణ 35శాతం వరకు సబ్సిడీ అందుతుందని చెప్పారు. లిఎవరైనా యూనిట్లు పెట్టడానికి సిద్ధంగా ఉంటే జిల్లా కలెక్టరేట్ లోని ఇండస్ట్రీస్ శాఖ అధికారి నగేష్ (8332904444) ను లేదా లీడ్ బ్యాంకు మేనేజర్ సంప్రదించాలని సూచించారు సమావేశంలో డీఆర్డీవో పీడీ ఉమాదేవి, గిరిజన శాఖ అధికారి నుషిత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లిఖార్జున్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, ఇండస్ట్రీస్ ప్రమోషన్ ఆఫీసర్ నగేష్, బ్యాంకర్లు,తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారించాలి

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 19 (నిజం చెపుతాం)నేరం చేసిన వారికి న్యాయస్థానంలో కఠినంగా శిక్ష పడినప్పుడే నేరాలు తగ్గుముఖం.విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందిని సన్మానించి, ప్రశంసా పత్రాలు,రివార్డులు.జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం.నేర విచారణ మరింత సమర్ధవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీసు అధికారులంతా సమర్థవంతంగా పని చేయాలని ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.ఈ నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులందరూ న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం జిల్లాలోని ఆయా పోలీస్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను క్లుప్తంగా పరిశీలన చేశారు. శాస్త్రసాంకేతిక ఆధారాలతో పకడ్బందీగా నేరాల్లో దర్యాప్తు చేసినప్పుడు అలాంటి దర్యాప్తును న్యాయస్థానాలు నమ్ముతాయని, నిందితులు చట్టం నుండి తప్పించుకోకుండా కఠిన శిక్షలు పడతాయని తెలిపారు, అలాంటప్పుడు నేరస్తుల్లో భయం పుడుతుందని,నేరం చేస్తే శిక్ష పడుతుందనే భయం నేరస్తులకు ఏర్పడుతుందని తెలిపారు. జిల్లాలో అన్ని పోలీస్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి,గుట్కా,మట్కా లాంటి నిషేధిత వస్తువుల రవాణాకు పాల్పడే వ్యక్తులపై నిరంతర నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం వారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. దొంగతనం కేసులలో నేరస్తులను పట్టుకొని చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.జిల్లా ప్రజలు సైబర్ క్రైమ్స్ బారినపడకుండా ఎప్పటికప్పుడు వారికి అవగాహన కల్పించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.అదేవిధంగా శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో కూడా ప్రజలలో పోలీసుశాఖపై మరింత నమ్మకం పెరిగేలా బాధ్యతగా విధులను నిర్వర్తించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు.వర్టికల్స్ విధానంతో పోలీసులకు ఆయా విభాగాల్లో అప్పగించిన బాధ్యతను కచ్చితంగా అమలు చేయడానికి కృషి చేయాలని తెలిపారు.కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలలో వి పి ఓ పర్యటించి ప్రజలకు సీసీ కెమెరాల గురించి అవగాహన, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన, బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ గారు సూచించారు.జిల్లాల,నేరాలు తగ్గుముఖం పట్టడానికి పరోక్షంగా సహకరించిన,పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతిభను గుర్తించిన ఎస్పీ ప్రతిభ కనబరిచిన విజేతలకు, ప్రతి ఒక్కరికి పేరు పేరునా,వారు చేసిన సేవలను కొనియాడుతూ,అభినందిస్తూ ప్రశంసా పత్రాలు,రివార్డులను, అందజేశారు,ప్రశంసా పత్రం,రివార్డులు అందుకున్న పోలీసు అధికారులు సిబ్బంది.డి సి ఆర్ బి,ఎస్సై,రవిప్రకాష్,శ్రీరంగాపూర్ ఎస్సై, రామకృష్ణ, సంజీవయ్య- హెడ్ కానిస్టేబుల్ వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్,జి 'మురళికృష్ణ పిసి-2333 ఐటి కోర్ కానిస్టేబుల్,రాంగోపాల్ వర్మ పిసి- కానిస్టేబుల్ పానగల్ పోలీస్ స్టేషన్, స్వామి పిసి-3199 సిసిఎస్, కానిస్టేబుల్.ఈ నేర సమీక్ష సమావేశంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ, రాందాస్ తేజవాత్, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు ,డిసిఆర్బి డిఎస్పి, కృష్ణ కిషోర్,సైబర్ క్రైమ్ డిఎస్పి, రత్నం, వనపర్తి సిఐ,నాగభూషణ్ రావు, ఆత్మకూర్ సిఐ శివకుమార్,మరియు జిల్లాలోని ఎస్సైలు పోలీసు సిబ్బంది ఉన్నారు.

# బదిలీల రెగ్యులర్, యాక్టింగ్ ప్రమోషన్లపై చిన్నచూపెందుకు




రామగుండం అక్టోబర్ 19 (నిజం చెపుతాం):
ఎస్ సి ఈ యు-సిఐటియు ఆర్ జీ-1,బ్రాంచి అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్.గత రెండు నెలల కిందట సింగరేణి యాజమాన్యం 190/240 మస్టర్లు నిండిన బదిలీ వర్కర్లని జనరల్ మస్దూర్లుగా రెగ్యులరైజ్ చేస్తామని,ప్రకటించిన ఇప్పటివరకు ఆచరణకు నోచుకోలేదని,దీనితో యాజమాన్యం ప్రకటించినప్పుడు ఆనందపడిన బదిలీ వర్కర్స్ ఇప్పుడు తీవ్ర మానో వేదనకు గురవుతున్నారని, అదేవిధంగా సెప్టెంబర్ నెలలో ఇవ్వాల్సిన ఆక్టింగ్ ప్రమోషన్లను ఇప్పటివరకు ఇవ్వకుండా ఆలస్యం చేస్తూ ఆర్థిక నష్టం చేస్తున్న సింగరేణి యజమాన్య విధానం సరైనది కాదని,ఈ విషయంపై రేపు ఆర్డర్లు పట్టుకొని వేదికల మీద ఫోటోలు దిగే గెలిచిన సంఘం నాయకులు ఎందుకు స్పందించడం లేదని,యాజమాన్యం ఎవరికైనా పేరు రావాలని ఆలస్యం చేస్తున్నదా,లేదా రాజకీయ నాయకులు చెబితేనే ఆర్డర్లు ఇస్తారా అన్న అనుమానం కలుగుతుందని, భవిష్యత్తులో సైతం కొత్తగా విధుల్లో చేరుతున్న బదిలీ వర్కర్లందరికి మస్టర్లు నిండిన వెంటనే ప్రతి సంవత్సరం జనవరిలో రెగ్యులర్ చేసేలా చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా డిమాండ్ చూస్తున్నామన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం బదిలీ వర్కర్లు అందరికని రెగ్యులేషన్ చేయాలని, యాక్టింగ్ ప్రమోషన్లు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. లేదంటే ఆందోళన పోరాటాలకు కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

# నగరపాలక సంస్థలో.. ఫుట్ పాత్ మీద కట్టిన అక్రమాలను తొలగింపు




రామగుండం అక్టోబర్ 19 (నిజం చెపుతాం):
రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణశ్రీ ఆదేశాల ప్రకారం.. మునిసిపల్ కార్యాలయం నుండి గోదావరి ఖని చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ పై ఉన్న,ఆక్రమణలను రామగుండం నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు తొలగిస్తున్నారు. గురువారం ప్రారంభమైన ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం శుక్రవారం కూడా కొనసాగింది. శనివారం కూడా ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించే కార్యక్రమం కొనసాగుతుందని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తెలిపారు.ప్రజలు సహకరించాలని కోరారు.

# సీతారాంపురం ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసుల పంపిణీ

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ అక్టోబర్ 19 నిజం న్యూస్ :



మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం నందు ఒకటి, రెండు,మూడవ తరగతి విద్యార్థులకు సీతారాంపురం కాంగ్రెస్ నాయకుల సౌజన్యంతో ఉచితంగా ప్లేట్లు, గ్లాసులు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి మనస్సుతో విద్యార్థులకు అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం వాస్తవ్యులు షేక్ అఫ్జల్,షేక్ తాజుద్దీన్,గంగయ్య,డాక్టర్ ముత్యం.రాకేష్,లింగయ్య, బల్లెం రవి, యాకూబ్ పాషా,సర్వర్,శ్రీను,మల్సూర్, వెంకటేష్ పాఠశాల ఉపాధ్యాయులు గుగులోతు మంగీలాల్, లింగాల మహేష్ గౌడ్,వెంకటేశ్వరరావు,సందీప్,కవిత, ఆదిలక్ష్మి,సారిక విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది:పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్

రామగుండం అక్టోబర్ 19 (నిజం చెపుతాం):



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన 06 మంది అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్(ఐజి),వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ....పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని,పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని,గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం,మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని,మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ,తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు,ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్,ఆర్ఐ లు దామోదర్,శ్రీనివాస్ లు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు,బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

# నర్సంపేట మున్సిపాలిటీలో మాదన్నపేట విలీనం మాకొద్దు

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి వినతిపత్రం అందజేసిన మాదన్నపేట అఖిలపక్ష కమిటీ , నాయకులు మరియు గ్రామస్తులు



నర్సంపేట టౌన్ రిపోర్టర్ అక్టోబర్ 19(నిజం న్యూస్ ):
నర్సంపేట మున్సిపాలిటీలో మాదన్నపేట గ్రామాన్ని విలీనం చేయొద్దని కోరుతూ మాదన్నపేట అఖిలపక్ష కమిటీ నాయకులు , మరియు గ్రామస్తులు అందరితో కలిసి శనివారం రోజున నర్సంపేట ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవ రెడ్డి కి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో వినతిపత్రం అందజేయడం జరిగింది.గ్రామీణ వాతావరణన్ని దెబ్బతీసి , వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసే కూలీల ఉపాధిని దెబ్బతీసే విలీన ప్రక్రియను వెంటనే విరమించేల చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష కమిటీ నాయకులు విజ్ఞప్తి చేశారు .గ్రామాలలో ప్రజలు ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతున్నారని , ఇది చాలదన్నట్లు మరింత పన్నుల భారం మోపేందుకు తీసుకున్న ఈ విలీన ప్రక్రియ వెంటనే రద్దు చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు .లేనిపక్షంలో అఖిలపక్ష కమిటీ ,ఆధ్వర్యంలో గ్రామస్తులు అందరితో దశల వారి ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు .మాదన్నపేట గ్రామంలో అన్ని పార్టీల నాయకులు కూర్చొని అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది . ఈ విలీన ప్రక్రియ రద్దయేంతవరకు ఆందోళనలు ,ఉద్యమాలు ఉదృతం చేయాలని కమిటీ తీర్మానించింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కర్నే సాంబయ్య దేశిని సుదర్శన్ , మెలుగూరి చంద్రమౌళి ,అఖిలపక్ష కమిటీ నాయకులు ,దండు రవి ,కేశెట్టి సదానందం కొత్తకొండ రాజమౌళి ,పెసరు సామ్రాజ్యం ,పోలబోయిన నూతన్ కుమార్ ,గంధం రాజు గౌడ్ ,తడి గొప్పుల మల్లేష్ ,అంబటి సత్యనారాయణ రాజు దండు రమేష్ ,గిరబోయిన రాజేందర్ ,ఎండి అజీమ్ పాషా ,పుట్ట విక్రం , దుడెల శ్రీనివాస్ ,సొంచు అఖిల్ ,తడిగుప్పుల ప్రవీణ్ , ఆకుతోట నవీన్ సురేష్ ,దండు సతీష్ ఆకుల ప్రశాంత్ , ఆకుల వెంకటస్వామి ,పోలబోయిన శ్రీను ,ఆగారపు , రాజీవ్ గాంధీ ,మెలుగూరి సురేందర్ , గుర్రం రవి దొంతర బోయిన రమేష్ ,కొత్తకొండ శ్రీకాంత్ ,హనుమాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం అనునిత్యం కృషి చేస్తా...



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) అక్టోబర్ 19: భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పాలిటీ పరిధిలో 9, 10 వార్డులల్లో టీయుఎఫ్ ఐడిసి నిధులతో ఫేజ్ 5 కింద సుమారు రూ.260 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జెడ్పి సీఈఓ, జిల్లా ఇంచార్జీ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేశారు. ముందుగా మహబూబ్ పల్లిలో రూ.80 లక్షలతో సీసీ రోడ్డు, బీటీ రోడ్డు వైడనింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. గండ్రపల్లిలో రూ.40 లక్షలతో సైడ్ డ్రైనేజీ పనులకు, పుల్లూరు రామయ్యపల్లిలో రూ.35 లక్షలతో ఇంటర్నల్ డ్రైనేజీ పనులకు, రూ.80 లక్షలతో బీటీ రోడ్డు నుండి తుమ్మలకుంట చెరువు కట్ట వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.25 లక్షలతో లారీ అసోసియేషన్ రోడ్డుకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణ రావు మాట్లాడుతూ%ౌ% భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం అనునిత్యం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నాని తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీతో పాటు, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. గుత్తేదారులు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ సెగ్గం వెంకటరాణి, కౌన్సిలర్లు, సంబంధిత శాఖ అధికారులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారికి చేయూత అందించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



రామగుండం అక్టోబర్ 19 (నిజం చెపుతాం):
గోదావరిఖని ప్రధాన చౌరస్తా సమీపంలో మండుటెండలో చిరు వ్యాపారం నిర్వహిస్తున్న,వృద్ధ మహిళకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు,ఈరోజు మధ్యాహ్నం కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధూళికట్ట సతీష్ ఆధ్వర్యంలో..కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ కలిసి,వృద్ధ మహిళకు గొడుగును బహుకరించడమే కాక, ఖర్చులకు గాను యువజన నాయకులు ఎండీ.నాజీమ్ ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంలో వృద్ధ మహిళ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్,కార్పొరేటర్ ఎండి ముస్తఫా,మైనారిటీ కార్పోరేషన్ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా,లీగల్ సెల్ నాయకులు కొప్పుల శంకర్,సీనియర్ నాయకులు నాయిని ఓదెలు,అల్లి శంకర్, అబ్బాస్,హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై ని సన్మానించిన మండల బిజెపి కార్యకర్తలు

ఏటూరునాగారం అక్టోబరు19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:



ఏటూరునాగారం మండల స్థానిక ఎస్సై తాజుద్దీన్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పెయ్యాల రాకేష్ సమక్షంలో శాలువ కప్పి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.గురువారం రాత్రి వాహన తనిఖీల్లో పట్టుబడ్డ మూగ జీవాలను గోసంరక్షణ కేంద్రానికి తరలించి ,మూగ జీవాల పట్ల ముక్కత్వం వహిస్తూన్న వారి పై కేసు నమోదు చేసి గోమాత రక్షణలో ఉక్కుపాదం మోపుతున్న ఎస్సై ని సన్మానించారు. మూగ జీవాల అక్రమ రవాణాను అరికట్టాలని మండల అధ్యక్షుడు పెయ్యాల రాకేష్ కోరారు.ఎస్సై ని సన్మానించినవారిలో సుంకరి ప్రవీణ్,లక్కీ సాగర్,గంప కిరణ్,పెయ్యాల అభిషేక్,భాస్కర్,అజిత్,మహేష్,నవీన్,జగదీష్,సురేష్,శ్రవణ్ ఉన్నారు.

# మామిడి సాగులో సస్య రక్షణ చర్యలు, మేలైన యాజమాన్య పద్దతులు పాటించాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19,( నిజం న్యూస్):



మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ, మహబూబాబాద్, నర్సింహులపేట తదితర మండలాలో సాగులో ఉన్న మామిడి తోటలను శనివారం పరిశీలించిన జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి జినుగు మరియన్న. రైతులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో మామిడి సాగును 13,006 ఎకరాలలో సాగు చేస్తున్నారని, మామిడి తోటలు ప్రస్తుతం ఇగురు, కొమ్మ దశలో వున్నాయని, మామిడి తోటలు ప్రతి సంవత్సరం కాపు కాయడానికి జులై-ఆగస్టు మాసాలలో కొమ్మ కత్తిరింపులు చేయాలని, ముదురు తోటలైతే పునరుద్ధరణ చేయాలని రైతులకు సూచించారు.జూలై-ఆగస్టు మాసంలో దుక్కి దున్ని సిఫారసు చేసిన మోతాదులో సేంద్రియ, రసాయన ఎరువులు వేయాలని, పచ్చి రొట్ట ఎరువులు కూడా వేసి పూత సమయంలోకలియదున్నాలని మామిడి తోటలు త్వరలో మొగ్గ దశకు చేరుకొని పూతకు వచ్చే అవకాశం ఉంది కనుక లీటర్ నీటికి 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ కలిపి పిచికారి చేయాలని,మామిడి తోటలను ఆకుగూడు పురుగులు ఆశించి తోటను నష్టం చేస్తున్నాయని, నివారణకు లీటర్ నీటికీ రెండు మిల్లీ లీటర్ల క్లోరోపైరిఫాస్ ం ఒక మిల్లీ లీటర్ కరాటే కలిపి కాండం తో సహా చెట్టు మొత్తం తడిచే విధంగా పిచికారి చేయాలన్నారు.చెట్టు చుట్టూ నేల మీద కూడా పిచికారి చేయాలని, పిచికారి చేసే ముందు కర్ర సహాయంతో గూళ్ళు అన్ని తీసివేసి పిచికారి చేయాలన్నారు.లేనిచో ఈ పురుగు వచ్చే మొగ్గలను, పూతను తినేస్తుందని అన్నారు.క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం కొమ్మ కత్తిరింపులు, పునరుద్ధరణ, మల్చింగ్, సేంద్రియ పద్దతులు, బిందు సేద్యంతో నీటి సరఫరా, ఫర్టిగేషన్ ద్వారా ఎరువులు ఇవ్వడం, పచ్చి రొట్ట వాడకం, అధిక సాంద్రతలో మొక్కలు వేయటం, ఎత్తు మడుల పద్ధతి పాటించడం, మార్కెట్ డిమాండ్ ఉన్న రకాలైన హిమాయత్, కేసరి, అల్ఫాన్సో వంటి పండు రకాలు, పచ్చడి రకాలు, నూతన రకాలు సాగు చేయాలని రైతులను కోరారు.

# టెండర్లు పిలవకుండా జీవో నిలుపుదల చేసినారు



గార్ల, అక్టోబర్ 19, నిజం న్యూస్:-
ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అక్టోబర్ 19న, హైదరాబాదులో పంచాయతీరాజ్ శాఖామాత్యులు శ్రీమతి అనసూయ (సీతక్క) మరియు ఈఎన్సి పంచాయతీరాజ్ కార్యదర్శి కనకారావులను, కలిసి గార్ల మండలం రాంపురం బ్రిడ్జి 15 కోట్లు జీవో ఉన్నప్పటికీ వాటికి సంబంధించి నిధులు ప్రభుత్వం ఈనాటికి మంజూరీ చేయని కారణంగా, టెండర్లు పిలవకుండా జీవో నిలుపుదల చేసినారు, ఈ విషయమై ఎమ్మెల్యే కోరం కనకయ్య అట్టి విషయం పై సంబంధించిన రాంపురం హై లెవెల్ బ్రిడ్జి కి సంబంధించిన నిధులు వెంటనే మంజూరీ చేస్తూ టెండర్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని మంత్రి సీతక్క మరియు ఈ ఎన్ సి, పంచాయతీరాజ్ వారిని, లెక్కల ద్వారా విజ్ఞప్తి చేయగా, వెంటనే స్పందించి నిధులు మంజూరు చేస్తూ టెండర్ ప్రక్రియ ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే మరియు గార్ల బయ్యారం కు సంబంధించిన కాంగ్రెస్ అధినేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య వెంట గార్ల బయ్యారం కాంగ్రెస్ నేతలు, గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించాలని బీ ఆర్ఎస్ శ్రేణుల వంటావార్పుతో.. నిరసన



రామగుండం అక్టోబర్ 19 (నిజం చెపుతాం):
గోదావరిఖని పట్టణ శివారు గ్రామ రైతుల సమస్యలు పరిష్కరించాలని, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో.. గోదావరి నది వద్ద వంటావార్పు నిర్వహించారు.గడిచిన తొమ్మిది నెలలలో..గద్దెకెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం,రైతు సమస్యలను పక్కకు పెట్టి, తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణం, జనగామ గ్రామ శివారులోని గోదావరి నది ఇసుకలో... టిఆర్ఎస్ పార్టీ నేతల ఆధ్వర్యంలో,వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు.జనగామ గ్రామంలోని రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ...వినూత్నంగా నిరసన చేశారు.గోదావరి నది ఇసుకలో వంట చేసి, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ... ఇటీవల కాలంలో గోదావరి పూర్తిస్థాయిలో ఎడారిగా మారడంతో... పరిసర ప్రాంతాలలో ఉన్న గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో గోదావరి నదిలో పంపు మోటార్ల ద్వారా.. నీటిని తీసుకునే వారని, ప్రస్తుతం పంటలు కొరకు వచ్చే సమయంలో గోదావరి నది పూర్తిస్థాయిలో ఎండిపోయిందని,ఆయన అన్నారు.పైన ఉన్న ఎల్లంపల్లి పూర్తిస్థాయిలో ఎండిపోయిందని అన్నారు. పైన ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఉన్న నీటిని వదలాలని డిమాండ్ చేశారు.నీటిని వదలడం వల్ల గోదావరి నది తీరంలో ఉన్న రైతులు,ఆ నీటితో పంటలు పండించి ఆ భూములు సస్యశ్యామలం అవుతాయని ఆయన అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి రైతులను గోస పెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, గ్రామ రైతులు,పార్టీ శ్రేణులు నాయకులు

# శ్రీ రామానుజ భవన్ భవన నిర్మాణానికి నిధుల మంజూరు చేస్తాను



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19,( నిజం న్యూస్).
మహబూబాబాద్ జిల్లాలోని చాత్తాద శ్రీవైష్ణవ సంఘానికి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మాజీ మండల పరిషత్ అధ్యక్షులు పేరంబుదూరు వెంకటస్వామి ఆధ్వర్యంలో సంఘ నాయకులు మహబూబాబాద్ లోని ఎంపీ బలరాం నాయక్ క్యాంప్ ఆఫీసులో కలిసి విజ్ఞాపన పత్రం ఇచ్చారు. దీనికి స్పందించి ఎంపీ బలరాం నాయక్ తన సిడిఎఫ్ నుండి 15 లక్షలు మంజూరి చేస్తానని అలాగే ఇందిరమ్మ గృహాల ను కూడా మంజూరు చేయిస్తానని చెప్పారు. అలాగే తమ సామాజిక వర్గ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రిని మీ ద్వారా కలవడానికి మాకు సహకరించాలని కోరారు. ఎంపీ ని కలిసిన సంఘ నాయకులలో బీసీ జాతీయ ఉపాధ్యక్షులు మురళీధర స్వామి పరాన్ కుషన్ అనంతస్వామి సంఘ సలహాదారులు జిల్లా సాంప్రదాయ కార్యదర్శి రామానుజం సుదర్శన స్వామి వెంకటరమణ శ్రీనివాసు స్వామి తదితరులు కలిశారు.

# మైక్రో ఫైనాన్స్ లోన్ రికవరీ లో వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



సిరిసిల్ల, అక్టోబర్ 19(నిజం చెపుతాం)రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలకు విరుద్ధంగా జిల్లాలో మైక్రో ఫైనాన్స్ లోన్ రికవరీ లో వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మైక్రో ఫైనాన్స్ కంపెనీలను హెచ్చరిస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో మైక్రో ఫైనాన్స్ కంపెనీ వారు, వడ్డీ వ్యాపారులు , లోన్ యాప్ సంబంధిత వర్గాలు కిస్తీల చెల్లింపులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాల్సి ఉంటుందని, లోన్ రికవరీ కోసం వేధింపులకు గురి చేయడం, ఇంటి దగ్గరికి వెళ్లి అవమానించడం, ఇష్ట రాజ్యాంగ వ్యవహరించడం లాంటివి మానివేయాలని లేనిపక్షంలో చట్ట ప్రకారం పోలీస్ కేసులు, కఠిన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.మైక్రో ఫైనాన్స్ వాళ్ళు డబ్బులు చెల్లించాలని వేధిస్తే బాధితులు నేరుగా తనను కలవాలని, వేధింపు దారుల నుంచి రక్షణ కల్పిస్తామని, అప్పుల బాధతో ఆత్మహత్యలకు పాల్పడటం సరైన నిర్ణయం కాదని, మీపై ఆధారపడి ఉన్న కుటుంబం ఏమైపోతుందో ఆలోచించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎంబిబిఎస్ లో సీట్ సాధించిన విద్యార్థినిని అభినంధించిన బిటిఎఫ్ నాయకులు



ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 19(నిజం చెపుతాం ) ఎల్లారెడ్డిపేట మండల బిటిఎఫ్ అధ్యక్షులు బావికాడి రామచంద్రం గారి కూతురు బావికాడి హర్షిత నీట్ ఎగ్జామ్స్ లో మంచి మార్కులు సాధించి ఎంబిబిఎస్ సీట్ సాధించడం జరిగింది. బావికాడి హర్షిత ను బిటిఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్ గారు సన్మానించి ప్రోత్సహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుమ్మరి మల్లేశం, కర్రోల్ల రాజలింగం జిల్లా నాయకులు బడుగు మదు సుధన్,వడ్లూరి అంజనేయులు, మండల నాయకులు ఎలగందుల దేవరాజు, ఎలగందుల అంజనేయులు పాల్గోనడం జరిగింది.

# హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనుల భూ సేకరణకు 6.96 కోట్లు మంజూరు

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, అక్టోబర్ 19(నిజం చెపుతాం)వేములవాడ పట్టణం తిప్పాపూర్ వద్ద హై లెవెల్ బ్రిడ్జి భూసేకరణ నిమిత్తం ప్రభుత్వం 6 కోట్ల 96 లక్షల నిధులను మంజూరు చేసి కలెక్టర్ ఖాతాలో జమ చేసిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2015 లో ప్రారంభమైన వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు భూసేకరణ నిధులు కేటాయించకపోవడంతో గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయాయని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లగా భూసేకరణ నిమిత్తం 6 కోట్ల 96 లక్షల నిధులు మంజూరు జిల్లా కలెక్టర్ పిడి ఖాతాలో జమ అయ్యాయని తెలిపారు.ఈ హై లెవెల్ బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



తంగళ్లపల్లి, అక్టోబర్ 19, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండలం, గోపాల్ రావ్ పల్లి, అంకిరెడ్డిపల్లి గ్రామాలాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి, మండల అద్యక్షుడు ప్రవీణ్ టోనీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లతో, కాంగ్రెస్ నాయకులతొ కలిసి ప్రారంభించారు.

# బదిలీ పై వెళుతున్న ఉపాధ్యాయులకు సన్మానం





## - విద్యార్తులకు ఐ.డి కార్డు అందజేసిన గుగ్గిళ్ల భరత్ గౌడ్:

తంగళ్లపల్లి, అక్టోబర్ 19, (నిజం చెపుతాం)తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులకు ఐడి కార్డులను కాంగ్రేస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ళ భరత్ గౌడ్ తన స్వంత ఖర్చులతో ఇవ్వడం జరిగింది. తదనంతరం పాఠశాల ఉపాధ్యాయులు బదిలీ పై వెళుతున్న ఎల్లయ్య, శ్రీనివాస్ గార్లను శాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎఎంసి డైరెక్టర్ గుగ్గిళ్ళ రాములు, ఎండి హనీఫ్, జింక ఆనందం, వంగపెల్లి శ్రీనివాస్, కోలా శ్రీనివాస్, సుంకటి మహేష్, గుండి పరశురామ్, గుగ్గిళ్ళ శరత్, గుగ్గిళ్ళ అభిషేక్, గుగ్గిళ్ళ హరికృష్ణ, కోలా సాయి, రాధ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారించాలి

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 19 (నిజం చెపుతాం)నేరం చేసిన వారికి న్యాయస్థానంలో కఠినంగా శిక్ష పడినప్పుడే నేరాలు తగ్గుముఖం.విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందిని సన్మానించి, ప్రశంసా పత్రాలు,రివార్డులు.జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం.నేర విచారణ మరింత సమర్ధవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీసు అధికారులంతా సమర్ధవంతంగా పని చేయాలని ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.ఈ నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులందరూ న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం జిల్లాలోని ఆయా పోలీస్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను క్షుప్తంగా పరిశీలన చేశారు. శాస్త్రసాంకేతిక ఆధారాలతో పకడ్బందీగా నేరాల్లో దర్యాప్తు చేసినప్పుడు అలాంటి దర్యాప్తును న్యాయస్థానాలు నమ్ముతాయని, నిందితులు చట్టం నుండి తప్పించుకోకుండా కఠిన శిక్షలు పడతాయని తెలిపారు, అలాంటప్పుడు నేరస్తుల్లో భయం పుడుతుందని,నేరం చేస్తే శిక్ష పడుతుందనే భయం నేరస్తులకు ఏర్పడుతుందని తెలిపారు. జిల్లాలో అన్ని పోలీస్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి,గుట్కా,మట్కా లాంటి నిషేధిత వస్తువుల రవాణాకు పాల్పడే వ్యక్తులపై నిరంతర నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం వారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. దొంగతనం కేసులలో నేరస్తులను పట్టుకొని చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.జిల్లా ప్రజలు సైబర్ క్రైమ్స్ బారినపడకుండా ఎప్పటికప్పుడు వారికి అవగాహన కల్పించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.అదేవిధంగా శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో కూడా ప్రజలలో పోలీసుశాఖపై మరింత నమ్మకం పెరిగేలా బాధ్యతగా విధులను నిర్వర్తించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు.వర్టికల్స్ విధానంతో పోలీసులకు ఆయా విభాగాల్లో అప్పగించిన బాధ్యతను కచ్చితంగా అమలు చేయడానికి కృషి చేయాలని తెలిపారు.కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలలో వి పి ఓ పర్యటించి ప్రజలకు సీసీ కెమెరాల గురించి అవగాహన, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన, బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ గారు సూచించారు.జిల్లాల,నేరాలు తగ్గుముఖం పట్టడానికి పరోక్షంగా సహకరించిన,పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతిభను గుర్తించిన ఎస్పీ ప్రతిభ కనబరిచిన విజేతలకు, ప్రతి ఒక్కరికి పేరు పేరునా,వారు చేసిన సేవలను కొనియాడుతూ,అభినందిస్తూ ప్రశంసా పత్రాలు,రివార్డులను, అందజేశారు,ప్రశంసా పత్రం,రివార్డులు అందుకున్న పోలీసు అధికారులు సిబ్బంది.డి సి ఆర్ బి,ఎస్సై,రవిప్రకాష్,శ్రీరంగాపూర్ ఎస్సై, రామకృష్ణ, సంజీవయ్య- హెడ్ కానిస్టేబుల్ వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్,జి 'మురళికృష్ణ పిసి-2333 ఐటి కోర్ కానిస్టేబుల్,రాంగోపాల్ వర్మ పిసి- కానిస్టేబుల్ పానగల్ పోలీస్ స్టేషన్, స్వామి పిసి-3199 సిసిఎస్, కానిస్టేబుల్.ఈ నేర సమీక్ష సమావేశంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ, రాందాస్ తేజవాత్, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు ,డిసిఆర్బి డిఎస్పి, కృష్ణ కిషోర్,సైబర్ క్రైమ్ డిఎస్పి, రత్నం, వనపర్తి సిఐ,నాగభూషణ్ రావు, ఆత్మకూర్ సిఐ శివకుమార్,మరియు జిల్లాలోని ఎస్సైలు పోలీసు సిబ్బంది ఉన్నారు.

# మూడపల్లి గ్రామ చిరకాల వాంఛ నెరవేరిన వేళ హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు



చందుర్తి అక్టోబర్ 19(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రం మూడపల్లి గ్రామ ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయితి రాజ్ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు పాలాభిషేకం చేయడం జరిగింది. వర్షం పడితే చాలు గ్రామానికి వెళ్ళాలంటే చాల ఇబ్బందికరంగా ఉండేదని ఎన్నో ఏళ్లుగా గత ప్రభుత్వాన్ని వేడుకున్నా పట్టించుకోలేదని అన్నారు.ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గౌరవ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరి చేయాలని కోరగానే స్పందించిన ప్రభుత్వ విప్ బ్రిడ్జి నిర్మాణానికి 80 లక్షల రూపాయలు మంజూరి చేయడం జరిగింది అని అన్నారు. దీనికి కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పంచాయితి శాఖ మంత్రి సీతక్క కు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో సింగల్ విండో ఉపాధ్యక్షులు పుల్కా మోహన్, సింగల్ విండో డైరెక్టర్ పుల్కం లచ్చయ్య, మండల రైతు సంఘ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యేసు దాసు, మండల కార్యదర్శి నీరటీ ప్రసాద్, మండల కార్యవర్గ సభ్యులు వట్టిమర్ల రవి, ఆర్ఎంపి జిల్లా అధ్యక్షులు సిరిగిరి కాంతారావు, గ్రామ కమిటీ సభ్యులు గుజ్జుల నరేష్, యూత్ మండల ఉపాధ్యక్షులు పెంట శ్రీకాంత్, బద్దం భాస్కర్ రెడ్డి, మున్నూరు కాపు అధ్యక్షులు మరిపెల్లి నారాయణ, మరియు గ్రామ మహిళా సంఘ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్ ను పరామర్శించిన - ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 19 ( నిజం చెపుతాం ): కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలం పరిధిలోని తర్నికల్ గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ల సురేష్ గౌడ్ ప్రమాదవశాత్తు బైక్ పై నుండి ప్రమాదానికి గురి అయిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హైదరాబాద్ లోని బృంగి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తాళ్ళ సురేష్ గౌడ్ ను పరామర్శించి అధైర్య పడవద్దని, అన్ని రకాలుగా అండగా ఉంటానని చెప్పి హాస్పటల్ యాజమాన్యంలో మాట్లాడి మనో ధైర్యంనీ ఇవ్వడం జరిగింది. ఉప్పల వెంకటేష్ వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కనుక సత్యనారాయణ, తాళ్ల వెంకటయ్య, దారమోని గణేష్, ఖాజా ,బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

# అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఏఐడిడబ్ల్యూఏ ) రాష్ట్ర మహాసభలు

**- కొత్తగూడెంలో భారీ బహిరంగ సభ.**
**- సభను విజయవంతం చేయాలి.**
**- రాష్ట్రంలో భారీ ఎత్తున జరగనున్న మహిళా సంఘం మహాసభలు.**



కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 19 ( నిజం చెపుతాం ):కల్వకుర్తి పట్టణంలోని కన్యకా పరమేశ్వరి సమీపంలోని అంగన్వాడి కేంద్రం నెంబర్ 1 లో కల్వకుర్తి టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఆ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం పోస్టర్ ను గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ ఆవరణలో మహిళా సంఘం సభ్యులు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అక్టోబర్ 21, 22, 23 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెంలో జరుగుచున్నందున సభలను విజయవంతం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మహాసభలు సందర్భంగా 21వ తేదీన కొత్తగూడెంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారని ఆ సభకు ఏఐడిడబ్ల్యూఏ జాతీయ నాయకురాలు మాజీ పార్లమెంటు సభ్యురాలు బృందాకరత్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని మహిళా సంఘం నాయకురాలు పద్మ, జయమ్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్మల, కృష్ణవేణి, అరుణ, సునీత, మయూరి తదితరులు పాల్గొన్నారు.

# అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి 50 అవార్డుల సందర్భంగా సన్మాన కార్యక్రమం



పాలేరు: నేలకొండపల్లి న్యూస్ అక్టోబర్ 19 (నిజం చెపుతాం)నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపర మేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి 50 అవార్డులు పూర్తయిన సందర్భంగా, రెండు గౌరవ డాక్టరేట్లు వచ్చిన సందర్భంగా సందర్భంగా తెలంగాణ అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం నేలకొండపల్లి బౌద్ధ స్తూపం లోని జరిగింది. హ్యూమానిటీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బూర సైదారావు గౌడ్ చేతుల మీదుగా బహుముఖ ప్రజ్ఞాశాలి అవార్డు డాక్టర్ దివ్య మూర్తి తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ బైరి నరేష్ హాజరు కావడం జరిగింది. ఇప్పటివరకు తనకు 50 అవార్డులు వచ్చాయని, 82 చోట్ల సన్మానం జరిగిందని డాక్టర్ దివ్యమూర్తి మరియు మల్లికార్జున్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బైరి అచ్యుత్ , అభిమానులు , తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిఎస్పి అబ్దుల్ రెహమాన్

## - సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలి





అక్టోబర్ 19 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వార్షిక తనిఖీ లో భాగంగా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహ్మాన్ జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు ఆఫీస్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వెలిబుచ్చారు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు విధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో సత్ప్రవర్తనతో మెలగాలని, అంకితభావంతో విధులు నిర్వహించుకోవాలని పలు సూచనలు సలహాలు చేశారు సిబ్బందికి ఏదైనా ఆరోగ్య సమస్యలు గాని,ఇతర సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేసినారు.

# అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం కావడం ఖాయం

## - మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ చంద్ర గౌడ్




అల్లాదుర్గం అక్టోబర్ 19 (నిజం చెపుతాం )అల్లాదుర్గం. అల్లాదుర్గం సబ్ డివిజన్ అసెంబ్లీ నియోజకవర్గం కావడం ఖాయమని మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ చంద్ర గౌడ్ అన్నారు. అల్లాదుర్గం జూనియర్ సివిల్ కోర్ట్ శనివారం హైకోర్టు న్యాయమూర్తి విజయ్ సేనా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అల్లాదుర్గం లో కోర్టు ఏర్పాటు కావడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు సత్వర న్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం తప్పక అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న అల్లాదుర్గం తో పాటు టేక్మాల్, రేగోడు, పెద్ద శంకరంపేట్ ప్రజల ఆకాంక్ష నెరవేరిందని దీంతో ఈ ప్రాంత ప్రజలకు న్యాయపరంగా మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి లక్ష్మీ శారద, కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం, నాయకులు నక్క సూర్య కుమార్, మాజీ ఎంపిటిసి దశరథ్, సంగమేశ్వర్, లతీఫ్, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



అల్లాదుర్గం అక్టోబర్ 19 (నిజం చెపుతాం )అల్లాదుర్గం. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. అల్లాదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం ఆకస్మిక దానికి నిర్వహించారు. సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ ఆస్పత్రిలో రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వ్యాక్సినేషన్ను పరిశీలించారు. ప్రతిరోజు హాస్పిటల్ కు ఇంతమంది రోగులు వస్తున్నారని డాక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ఎన్ని డెలివరీ ల లక్ష్యం ఉందని ప్రశ్నించారు. ఇప్పటిదాకా ఎన్ని చేశారని ఆరా తీశారు. నిద్ర మాట్లాడితే హాస్పిటల్ కి వచ్చి రోగులకు సిటిజన్ వ్యాధులపై అవగాహన కల్పించాలని వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్ట్ పై పండిపడ భూక్య జంపన్న..



ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:
డా, ఆర్ ఎస్. ప్రవీణ్ కుమార్ విద్యార్థులు పక్షాన కొట్లాడితే,విద్యను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఇంత గొప్ప నాయకుడు ఇప్పుడు మల్లి అదే విద్యార్థుల గోసకు తోడైతే.న్యాయమైన డిమాండ్ కోసం పోరాడుతున్న ఆర్ఎస్పీ ని అరెస్ట్ చేయడం మీ చేతగాని ప్రజా పాలనకు నిదర్శనం రేవంత్ అని భూక్య జంపన్న అన్నారు.గ్రూప్ వన్ పై మొదటి నుంచేప్రభుత్వ నిర్లక్ష్యం.
మొదటి నుండి ఆర్ఎస్పీ జీవో 29 పై విమరిస్తూనే ఉన్నారు,-కానీ మొద్దు నిద్ర నుండి లెవకుండా గ్రూప్ 1 అభ్యర్థులతో ఆటలు అడుకుంటున్న ప్రభుత్వం. అని భూక్య జంపన్న అన్నారు-కోర్టులో కేసులు ఉన్నప్పటికీ ప్రభుత్వం గ్రూప్ 1 నిరుద్యోగ అభ్యర్థులగోడునుపట్టించుకోకుండా,పట్టుదలతో ముందుకు వెళు ్తంది..అయిన మొదటి నుండి ప్రభుత్వఅలసత్వాన్ని,ప్రభుత్వ మొండి వైఖరిని విమర్శిస్తూనే,గ్రూప్ 1 నిరుద్యోగ అభ్యర్థులకు అండగా,అప్పుడు,ఇప్పుడు,ఎప్పటికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిరుద్యోగ యువకులకు అన్యాయం జరిగితే తప్పని సరిగా మద్దతుగా ఉంటున్నాడు..జీవో పై సంపూర్ణ పరిజ్ఞానం ఉన్న మాజీ ఐపీస్ అధికారి అయిన ఆర్ఎస్పీ తో చర్చలు జరపండి,జీవో 29 వల్ల జరిగే అన్యాయం ను మీకు వివరంగా వివరిస్తారు..తక్షణమే ఎప్పటికైనా సుప్రీంకోర్టు నుండి వచ్చే వరకు వాయిదా వెయ్యండిలేకుంటే మా నిరుద్యోగులం మర్చిపోమని అని భూక్య జంపన్న అన్నారు.

# అదనపు షెడ్ల నిర్మాణ పనులల్లో వేగం పెంచాలి



ఏటూరునాగారం(మల్లంపల్లి) అక్టోబర్19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:
మల్లంపల్లి, జంగాలపల్లి మార్కెట్ లలో అదనంగా నిర్మిస్తున్న షెడ్ల నిర్మాణ పనులల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం మల్లంపల్లి గ్రామపంచాయితీ ఆవరణంలో ఉన్నమార్కెట్లో, జంగాలపల్లిలోని మార్కెట్ లో అదనంగా నిర్మిస్తున్న షెడ్ల నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు మీద పేదవారు చిన్న చిన్న టెంట్లు వేసుకొని వ్యాపారం చెయడం వలన ట్రాఫిక్ అంతరాయం జరుగుతుందని, అమ్ముకొని వారికి ఇబ్బందులు కలగకుండా అదనంగా షెడ్స్ అవసరం ఉన్నందున నిర్మించుట జరుగుతుందని అన్నారు.వర్షపు నీరు నిలువ ఉండకుండా ఇంకుడు గుంతలు నిర్మించాలని, చుట్టూ స్టెన్చ్ కొట్టించాలని అధికారులను సూచించారు. ఎంబి రికార్డ్ ప్రకారమే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, నాణ్యతతో లోపం ఉంటే బిల్లులలో కోతలు విధిస్తామని అన్నారు. పనులు నిర్దిష్ట గడువులోగా
జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఏ పి ఓ రాజు, జే ఈ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ సతీష్, పంచాయితి సెక్రటరీ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గురిమెల్ల పాఠశాలలో ఏకరూప దుస్తుల పంపిణీ....



బయ్యారం:అక్టోబర్. 19.(నిజం చెపుతాం ):
బయ్యారం మండలం గురిమెల్లా మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో,తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి వారి ఆధ్వర్యంలో,ఏకరూప టీ షర్ట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు ఎన్.ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు బుధవారము,శనివారము దుస్తులు వేసుకునే విధంగా ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ఈ ఏకరూప టి షర్ట్స్ అందివ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, ఉపాధ్యాయులు బి.సక్రు.బి.రాంజీ.ఎండి.గౌస్ పాషా, పంచాయతీ సెక్రెటరీ బి.రవి,తల్లిదండ్రులు బొజ్జా భద్రయ్య, గుండు నాగరాజు, నూకల గోపి,తోలెం రామన్న, జీవన్,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో విజ్ఞాన సదస్సు



మంగపేట అక్టోబర్ 19 (నిజం న్యూస్):
ములుగు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా ప్రజా పరషత్ ఉన్నత పాఠశాల మంగపేట లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కమ్ చైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎస్. వి. పి. సూర్య చంద్రకళ పాల్గొని మాట్లాడుతు. గౌరవ జాతీయ మరియు రాష్ట్ర సూచనల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నామని చట్టాల గురించి ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలని, ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు.,చట్టం ముందు అందరు సమానులే అని, బాల్య వివాహాలు అనేది నేరం, దేశ భవిష్యత్తు అంత స్కూల్ నుంచి ప్రారంభం అవుతుందని, జీవితం అనేది ఓటమి నుంచి విజయం అనేది వస్తుంది అని, నేటి బాలలే రేపటి పౌరులని, ప్రతి విద్యార్థి ఎదో ఒక్క లక్ష్యం పెట్టుకొని చదవాలి అని తెలియ జేయడం జరిగింది. ఈ సందర్బంగా మోటర్ వెహికల్ యాక్ట్, ఉచిత న్యాయ చట్టం, పోక్సో యాక్ట్,మొదులుగున్నవి వివరించారు.ఈ కార్యక్రమం టి. కన్నయ్య లాల్, సీనియర్ సివిల్ జడ్జి కమ్ కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ములుగు, డి..రామ మోహన్ రెడ్డి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, జే. సౌక్య అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, ఏటూరునాగారం. సి. ఐ. ఎ.శ్రీనివాస్, మంగపేట ఎస్. ఐ . టి. వి. ఆర్. సూరి , పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బి. మేనక, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గురిమెళ్ళ ఎంపీపీ ఎస్,పాఠశాలకు ఏకరూప టీ షర్ట్స్ పంపిణీ.

తెలుగు సమితి ఆఫ్ నేబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ వారి సౌజన్యంతో.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19,( నిజం న్యూస్):
తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి వారి ఆధ్వర్యంలో శనివారం బయ్యారం మండలం , మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ఏకరూప టీ షర్ట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించినప్రధానోపాధ్యాయులు ఎన్, ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అదేవిధంగా స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు బుధవారము, శనివారము వేసుకునే విధంగా ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ఈ ఏకరూప టి షర్ట్స్ అందివ్వడం జరగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, ఉపాధ్యాయులు బి. సక్రు బి. రాంజీ ఎండి .గౌస్ పాషా, పంచాయతీ సెక్రెటరీ బి. రవి,తల్లిదండ్రులు బొజ్జా భద్రయ్య, గుండు నాగరాజు, నూకల గోపి ,తోలెం రామన్న, జీవన్ , కుంజా నరసింహారావు విద్యార్థిని,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ దఫా దోమల మందు పిచికారీ చేపించిన హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్.



ఏటూరునాగారం(గుర్రెవుల)కన్నాయిగూడెం అక్టోబరు19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యురో:
కన్నాయిగూడెం ఏజెన్సీ మండల కేంద్రంలోని గుర్రెవుల గ్రామంలో ప్రాథమిక వైద్యశాల హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో రెండవ విడత దోమల మందు పిచికారీ చేపించారు. డిమల పెరుగుదల ఎక్కివగా ఉన్న ఏజెన్సీ గ్రామాల్లో ప్రజల్లో అనారోగ్య సమస్యలు తెచ్చుకోవద్దని ముందస్తు జాగ్రత్తలో భాగంగా దోమల మందు పిచికారీ చెపిస్తున్నట్లు హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ అన్నారు.ప్రజలంతా ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని,వేడి చేసిన నీటినే తాగాలని దోమ తెరలు వాడాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి దోమల మందు పిచికారీ చేపించిన హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్,ఆశ వర్కర్ సబితను గ్రామస్తులు కొనియాడారు.

# టీచర్ మేడి సరోజన ఆధ్వర్యంలో అన్న ప్రసన్న



చెన్నారావుపేటరిపోర్టర్ అక్టోబర్ 19(నిజం చెపుతాము ):
చెన్నారావుపేట మండల కేంద్రంలోని శివారు ఈర్య తండా అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్ మేడి సరోజన ఆధ్వర్యంలో అన్నప్రసన కార్యక్రమము ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ధరమ్ సోతు స్వాతి రవి దంపతుల ద్వితీయ కుమారుడు మోహన్ పాల్ కు అన్నప్రసన కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా సెకండ్ ఎన్హెచ్ డే కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పవనకుమారి ఏఎన్ఎం పుష్పలత ఆశా వర్కర్ సుశీల తల్లులు మౌనిక ,సువర్ణ ,పావని, అంజలి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో జర్నలిస్టు సుదర్శన్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
డిజెఎఫ్ జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి,రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్.

ఏటూరునాగారం(ములుగు) అక్టోబరు19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:
ఇల్లందులో ఆదాబ్ హైదరాబాద్ జర్నలిస్టు సుదర్శన్ పై జరిగిన దాడి హేయమైన చర్య దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి,రాష్ట్ర అధ్యక్షుడు మోటపలుకుల వెంకట్ తెలిపారు.ప్రజలకు,ప్రభుత్వానికి మద్య వారధిగా ఉంటూ నిస్వార్ధ సేవ చేస్తున్న జర్నలిస్టులపైదాడులు,హత్యాహత్నాలు,అక్రమ కేసులు పెట్టడం లాంటి చర్యలను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుని జర్నలిస్టుల భద్రత కోసం పటిష్ఠ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
నోట్:ఇల్లందులో జర్నలిస్టుపై దాడిని నిరసిస్తూ డిజెఎఫ్ పక్షాణ జిల్లా, మండల కేంద్రాలలో నిరసిన కార్యక్రమం నిర్వహించండి.

# మీడియా రంగంలో విశేష కృషికి ఉత్తమ అవార్డులు

ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:
జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ధర్మపీఠం విశ్వ మానవ వికాస కేంద్రం ఆధ్యర్యంలో డిజిటల్ పత్రిక ప్రింటి మీడియా సోషల్ మీడియా యుట్యూబ్ రంగాల్లో విశేష కృషిచేస్తున్న విలేకరు-జర్ణలిష్టు, ఎడిటర్ కు ఆయారంగాల్లో ఒకరికి అవార్డు జిల్లాల వారిగా ఒకరికి ప్రశంస పత్రం ఇవ్వడం జరుగుతుం ది.మానవీయ కోణంలో ఆలో చించి సమాజ ప్రయోజనాలే పరమావధిగా వార్త కథనాలు రాసి ప్రచురించిన,సోషల్ మీడియా యూ ట్యూబ్ లొ ప్రసారం చేసిన వారి కృషికి రాష్ట్రస్థాయిలో "ధర్మపీఠం" అవార్డులు, తెలంగాణలోని ముప్పై మూడుజిల్లాల నుంచి ఒక్కొక్కరికి ఉత్తమ ప్రశంస పత్రం ఇవ్వడం జరుగుతుంద ని దర్మపీఠం విశ్వమానవ వికాస కేంద్రం సేవాతత్పరుడు కూచన మల్లయ్యమహర్షి ఒక ప్రకటనలో తెలిపారు.ఇక్కడ ఏలాంటి ఫీజు లేదు మీరు చేయాల్సిందల్లా జర్ణలిష్టు ఐతే చేస్తున్న పత్రిక లేక సోషల్ మీడియా యూట్యూబ్ సంస్థ పేరు, జర్ణలిష్టు పేరు,వార్తా కథనం సంస్థఎడిటర్ తో దృవీకరణ పత్రం అలాగే ఎడిటర్ ఐతే ఆ సంస్థ యజ మాని పేరుతో దృవీకరణ పత్రం తేది నవంబర్ 3 రోజు సాయంత్రం 5 గంటల్లోపు ఈ 7095026350 వాట్ఫ నంబర్ కు పంపించాలి.యుట్యూబ్ కథనాలు 5 నిమిషాలలోపు ఉండాలి గడువుదాటి పంపిన ఎంట్రీలు పరిశీంచబడవు.

# అనాధ పిల్లలకు నిత్యవసర సరుకులు పంపిణీ



యూట్యూబర్ రఘు అభినందనీయుడు.
సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి.

కురవి,నిజంచెపుతాం,అక్టోబర్,19:
ఇబ్బందులలో ఉన్నఅనాధ పిల్లలకు నేనున్నా అని నిత్యవసర సరుకులు అందించి చేయూతనందించిన,యూటూబర్ రఘు అభినందనీయుడని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు.కురవి శివారులోని సిపిఐ కాలనీలో యూట్యూబర్ రఘు దాత శ్రీకాంత్ రెడ్డి కుమారుడైన సిద్ధాంత రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి,వారి సహకారంతో తండ్రి తల్లి లేని ఇద్దరుచిన్నారులను తన దగ్గర సాకుతుండగా వారిని పోషించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న వృద్ధురాలైన వాగుల పుల్లమ్మకు రెండు నెలల నిత్యవసర వస్తువులను అందించడం జరిగినది.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..యూట్యూబర్ రఘు ఎక్కడ ఎవరికి ఇబ్బందులు వచ్చినా వారి సమస్యలను దాతలకు చేరవేసి వారి సహాయ సహకారాలతో పేద అనాధలను ఆదుకోవడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సహాయకారిగా ఉంటుందని,వీరికి నిత్యవసర వస్తువులే కాక ఇతర దాతలచే పిల్లలకు కొత్త దుస్తులు గ్యాస్ సిలిండర్ అందిస్తానని మాట ఇవ్వడం అభినందనీయమని అన్నారు.సిపిఐ కురవి గ్రామ కార్యదర్శి తురక రమేష్,కురియాల రన్న,వెంకటమ్మ,సరస్వతి,గట్ల విజయ, నందిగామ జానకి,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి



ఎస్సి, ఎస్టీ అవాసాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి.
అణగారిన ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు.
రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్: బక్కి వెంకటయ్య.
జిల్లా కలెక్టర్, సీ.పీల పనితీరు భేష్.చైర్మన్ కితాబు.

ఏటూరునాగారం(ములుగు)అక్టోబర్19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యురో:
ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.
శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అధ్యక్షతన ఎస్ పి షబరిష్, కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, రేణిగుంట్ల ప్రవీణ్ లతో కలిసి ల్యాండ్, సర్వీస్, అట్రాసిటీ కేసులు వివిధ అంశాలపై సమీక్షించారు. ములుగు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ , ఎస్పీ శభరిష్ పుష్ప గుచ్చలు ఇచ్చి ఘన స్వాగతం పలికినారు.అనంతరం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కలెక్టర్ కార్యాలయం లో పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లాలో వివిధ శాఖల ద్వారా ఎస్సీ ఎస్టీలకు అందుతున్న అభివృద్ధి ఫలాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి మంజూరైన నిధులు, వినియోగించి నిధులకు సంబంధించిన వివరాలను శాఖల వారీగా అధికారులు వివరించారు.ఈ సందర్భంగా ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతినపరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను 15 రోజుల్లో పరిష్కరించాలని సూచించారు. ఎవరు కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని చైర్మన్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ వెంకటయ్య కలెక్టర్, ఎస్.పీలకు సూచించారు. పోలీస్ స్టేషన్లలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని హితవు పలికారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురి చేసే అధికారులపై కమిషన్ కఠిన చర్యలు తీసుకుంటోందని అన్నారు. క్కడైనా ఎస్సీ, ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తోందని తెలిపారు. ప్రతీ నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే, ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి శబరిష్ చక్కగా పని చేస్తున్నారని జిల్లా ప్రజలలో మంచి పేరు వినిపిస్తోందని ఈ సందర్భంగా చైర్మన్ వారిని అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వివిధ శాఖల ద్వారా సంక్షేమ పథకాలు అందేలా జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకుగాను సివిల్ రైట్స్ డే నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సమావేశంలో డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి . హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు, ఆర్డిఓ కె. సత్య పాల్ రెడ్డి, జిల్లా ఎస్సీ , బిసి సంక్షేమ అధికారులు లక్ష్మణ్ నాయక్, రవిందర్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, జిల్లా అధికారులు, తాహసిల్దార్లు, ఎం పి డి ఓ లు, మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.